ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha


Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-2-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 2 పేజీలు: 14 వెల: 6.50

అమెరికా సుంకాలపై చైనా ఆగ్రహం 5లో

కాలువలోకి దూసుకు వెళ్లిన జీపు: 9 మంది మృతి

# రాష్ట్రంలో 7 కొత్త ఎయిర్ పోర్టులు



డొమెస్టిక్ విమాన సర్వీసులు విస్తృతం చేస్తాం

కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని, అన్నవరం, ఒంగోలులో ఏర్పాటు

ఆరు నెలల్లో నూతన డిజైనింగ్‌తో టెర్మినల్ పనులు పూర్తి: సీఎం చంద్రబాబు

**విజయవాడ. ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు ప్రయాణీకులకు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలో డోమెస్టిక్ విమానయాన సర్వీసులను విస్తృతంగా అందుబాటులోకి తీసుకుని రావాలని సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.ఇప్పటికే ఈ ఎయిర్‌పోర్టులను గ్రౌండింగ్ చేసే దిశలో కార్యచరణ ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు.ఎయిర్‌పోర్టుల నిర్మాణం త్వరితగతిన జరిగిపోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.సీఎంవో కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన ఎయిర్‌పోర్టుల గురించి స్పష్టత నిచ్చారు.వీటి ఏర్పాటు చర్యలపై సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసారు.ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టు లు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది..పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ గా ఉంది. పోర్టును ప్రభుత్వ పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఉన్న ఎయిర్‌పోర్టులకు తోడుగా భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టు లను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా...తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని,అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టు లు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీరిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567ఎకరాలు కలిపి >>2

# దేశంలోనే అత్యంత 'ఫ్రెండ్లీ' బడ్జెట్



## మధ్యతరగతి ఆదాయ వర్గాలకు గొప్ప ఊరట కల్పించాం

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** దేశచరిత్రలో అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్‌కొత్త బడ్జెట్ అని ప్రధానిమోడీ అన్నారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రూ.12 లక్షల ఆదాయం ఉన్నవాళ్లకు ఇంత భారీ ఉపశమనం ఎప్పుడూ లేదని చెపుతూ ఢిల్లీకి అతిపెద్ద ఆపద 'ఆప్‌ద' అని ప్రభుత్వం 11 ఏళ్ల వృథా చేసిందని అన్నారు. నెహ్రూకాలంలో ఎవరికైనా రూ.12 లక్షల జీతం ఉంటే అందులో పావు వంతు పన్నుకే పోతున్నదని, ఒకవేళ నేడు ఇందిరాగాంధీ పాలన ఉంటే అదే జీతానికి రూ.10 లక్షలు పన్ను చెల్లించాల్సి వచ్చేదని ఎద్దేవాచేసారు. 12 ఏళ్లక్రితం కాంగ్రెస్ హయాంలో కూడా ఆ >>2

## గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు
# సరికొత్త కార్యాచరణ

**సిబ్బందిని సమర్థంగా వినియోగించుకొనే చర్యలు**

**ఏజెన్సీ ప్రాంతాల్లో అదనపు సచివాలయాలు**

**సెక్రటరీ ద్వారా టెక్నాలజీపరంగా సేవలు: సిఎం చంద్రబాబు**


**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థను కార్యచరణను తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. "ఎక్స్" వేదికగా గ్రామ/వార్డు సచివాలయాల క్రమబద్ధీకరణ గురించి వివరించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పనిచేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన వచ్చింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004గ్రామ,వార్డు సచివాలయాలు ఉంటాయి. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు >>2



ఆదివారం ముంబయిలో పార్సీ జింఖానా గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతున్న రిషి సునాక్

## ముంబయిలో క్రికెట్ ఆడిన రిషి సునాక్

**ముంబయి, ఫిబ్రవరి 2:** బ్రిటన్ మాజీ ప్రధాని రిషిసునాక్ ముంబయిలో పర్యటించారు. దక్షిణ ముంబయిలోని పార్సీ జింఖానాగ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతూ ఎంజాయ్ చేసారు. ఈ విషయం ఆయన ఎక్స్‌వేదికగా వెల్లడిస్తూ టెన్నిస్‌బాల్ క్రికెట్ ఆడకుండా నాముంబయి పర్యటన ఎప్పుడూ ముగియదని వ్యాఖ్యలు పోస్టు చేసారు. జైపూర్‌లో ఐదు రోజులపాటు జరుగుతున్న సాహిత్య ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు రిషిసునక్ భారత్‌కు వచ్చారు. శనివారం అక్కడజరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం ముంబయికి చేరారు. స్థానిక పార్సీ జింఖానాకు ఆదివారం ఉదయం >>2






# 600 మందితో కమాండోస్ విభాగం

## ప్రతి జిల్లాకు సైబర్ సెక్యూరిటీ పోలీసుస్టేషన్: డిజిపి గుప్తా

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 600 మందితో సైబర్ కమాండోస్ విభాగాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం ఈ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో విధులు నిర్వహించేందుకు ఎంపిక చేసిన సిబ్బందికి ఐఐటిలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి జిల్లాకూ ఒక సైబర్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సోషల్ మీడియా కేసులు, సైబర్ క్రైమ్ నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను పూర్తిగా అదుపులో ఉంచే దిశలో పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతా మన్నారు. క్రైమ్ ఎగినెస్ట్ విమెన్‌పైన దృష్టి పెడతామన్నారు, గంజాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం పెడతామన్నారు ఆ దిశలో కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. విజన్2047 కోసం పోలీస్ శాఖ సహకరిస్తుందన్నారు. సిసిటివి కెమెరాలను పెంచడంతోపాటు నేరపూరిత ప్రదేశాల్లో నేరస్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని, నార్కోటిక్స్ విభాగాన్ని బలోపేతం చేస్తామని వెల్లడించారు. పోలీస్ వెల్ఫేర్‌తోపాటు పోలీస శాఖలో ప్రమోషన్స్ త్వరితగతిన వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కన్విక్షన్ బెస్ట్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు.

# లారీ, ప్రైవేటు బస్సు ఢీ

## నలుగురు మృతి, 14మందికి తీవ్రగాయాలు

## చిత్తూరు జిల్లాలో ఘోర ప్రమాదం

**తిరుపతి/పుత్తూరు,ఫిబ్రవరి 2ప్రభాతవార్త:** చిత్తూరుజిల్లా నగరి మండలం రామాపురం వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణంపాలయ్యారు. మరో 14మంది వరకు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి వైపు వస్తున్న ప్రైవేట్ బస్సును లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. నగరి సిఐ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు తమిళనాడు అరక్కోణం నుండి తిరుపతికి వస్తున్న ప్రైవేటు బస్సు నగరి మండలం రామాపురం వద్ద ఓ వాహనాన్ని అధిగమించే క్రమంలో ఎదురుగా వచ్చిన లారీని గమనించిన బస్సు డ్రైవర్ ఎడమవైపుకు తిప్పేలోపు దారుణం జరిగిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న వడమాల పేటమండలం సీతారామపురానికి చెందిన డి.పార్థసారధినాయుడు(70); వి.రాజేంద్ర నాయుడు (55),తిరుపతికి చెందిన ఎం. ధనుష్(10),తిరుత్తణికిచెందిన ఎస్. కుమార్ (55) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో పార్థసారధినాయుడు, రాజుంద్రనాయుడు అరక్కోణంలో పెళ్ళికి వెళ్ళి వస్తుండగా ఈ ఘోరం జరిగింది. మరో 14మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందు >>2



# 33 కోట్లు దాటిన మహాకుంభ్ పర్యాటకులు

**మహాకుంభ్‌నగర్,(యుపి), ఫిబ్రవరి 2:** మహాకుంభ్‌మేళా క్రమంలో వసంత పంచమి నాడు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు పోటెత్తారు. మౌని అమావాస్య రోజున >>2

3-2pg2exHMNWJQE.qxdO/P:3-2pg2exHMNWJQE.qxd 1/1/02 9:00 AM Page 1





# షర్మిలతో విజయసాయి భేటీ

## హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో చర్చలు జరిగినట్లు సమాచారం

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను. వైకాంగ్రెస్ పార్టీ మాజీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు ఇటీవల కలిసారనే కథనం సంచలనంగా మారింది. వారిద్దరు ఎందుకు బేటీ అయ్యారనే అంశంపై ఇరువురి వైపు నుంచి స్పష్టత లేదు. విజయసాయి రెడ్డి ఈ మధ్యనే పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసి రాజకీయాలకు గుడ్‌బై చెప్పినట్లు విజయసాయి రెడ్డి ప్రకటించారు. తాను ఉద్యాన పంటలు సాగు చేసుకుంటున్నట్లు "ఎక్స్"వేదికగా పోస్టింగ్‌లు పెట్టారు. తాజాగా ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో భేటీ కావడంతో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో షర్మిలతో విజయసాయి సమావేశమై.. దాదాపు మూడు గంటలపాటు చర్చలు జరిపినట్లు సమాచారం ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఏపీకి సంబంధించిన పలు రాజకీయ అంశాలను చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. వీరిద్దరి భేటీ రాజకీయా వర్గాల్లో తీవ్రంగా చర్చగా మారింది. రాజకీయాలను తప్పుకుని వ్యవసాయం చేసుకుంటా అంటూ ఇటీవల ప్రకటించిన విజయసాయి రెడ్డి.. సడెన్‌గా ఇలా షర్మిలతో భేటీ కావడం వెనుక మతలబు ఏంటి అని చర్చించుకుంటున్నారు.

అన్న వైఎస్ జగన్‌తో విభేదాల కారణంగా వైఎస్సార్సీపీ నుంచి బయటకు వచ్చిన వైఎస్ షర్మిల తెలంగాణలో సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో విలీనం చేసి.. మళ్లీ ఏపీకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పగ్గాలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్ ఓటమికి తీవ్రంగా ప్రచారం చేశారు. కడప నుంచి ఎంపీగా పోటీ చేసి.. వైఎస్ అవినాష్ రెడ్డి చేతిలో ఆమె ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు నిలదీస్తూ.. ప్రభుత్వ తప్పులను వైఎస్ ఎత్తి చూపుతున్నారు. ఇటీవల లండన్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన మాజీ సీఎం జగన్‌కు రాజీనామా లేఖను విజయసాయి రెడ్డి పంపించిన విషయం తెలిసిందే. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి. పార్టీ పదవులకు తన రాజీనామాను పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి పంపించానని తెలిపారు. 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్ గారు భారీ మెజారిటీతో మరోసారి ముఖ్యమంత్రి కావాలని నిండు మనసుతో కోరుకుంటున్నానని ట్వీట్ చేశారు. తన రాజకీయ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని చెప్పారు. శత్రుత్వాలకు, అపార్థాలకు అవకాశం ఇవ్వని విధంగా జీవిం చాలని వ్యవసాయ ప్రపంచంలో తన మరో ప్రస్థానాన్ని ప్రారంభించాని వెల్లడించారు. ఇక విజయసాయిరెడ్డి విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు షరతులతో కూడిన అనుమతినిచ్చినట్లు సమాచారం.

# సరికొత్త కార్యాచరణ

>> ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమలు పరిస్తే 15 వేల మంది సెక్రటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు. అదే విధంగా ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే పక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు గ్రామ, వార్డు సచివాలయాలు రియల్‌టైమ్ గవర్నెన్స్ కార్యాలయాలుగా పనిచేయాలని సిఎం సూచించారు. సచివాలయాల పనితీరు అంచనా వేసి వారికి తగిన విధంగా బహుమతి ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి/వార్డు పరిపాలనా కార్యదర్శి సచివాలయ విభాగానికి అధిపతిగా ఉంటారు. సచివాలయాలు నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ అభివృద్ధి, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి, విలువ జోడింపు వంటి వాటికి కేంద్రంగా ఉండాలన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల ద్వారా కార్యనిర్వాహకులకు సాంకేతిక శిక్షణ అందించాలన్నారు. సచివాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించవద్దని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సర్టిఫికెట్లపై ప్రభుత్వ లోగో మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు. పిల్లలందరికీ ఆధార్ జారీ ప్రక్రియ ఫిబ్రవరి 15, 2025 నాటికి పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వ్యక్తుల గురించి సర్వే చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివా లయ ఉద్యోగుల రేషనలైజేషన్ ద్వారా వారి నుంచి మంచి సేవలు పొందేలా ప్రభుత్వం ప్రణా ళికలు సిద్ధం చేస్తోంది. కొన్ని చోట్ల ఎక్కువగా, కొన్ని చోట్ల తక్కువగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు. రేషనలైజేషన్ ద్వారా వీటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ అంశాలను సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు. ఒ. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు.

## ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉండి ఉంటే

# వాషింగ్టన్, న్యూయార్క్‌లను తలదన్నేది

### ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి తరపున ఎపి సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉండి ఉంటే వాషింగ్టన్, న్యూయార్క్‌ను తలదన్నేదని ఏపీ సీఎం చబద్రబాబు నాయుడు అన్నారు. 1995లో హైదారాబాద్ ఎలా ఉండెదో. ఇప్పుడు డిల్లి అలా ఉందన్నారు. వాతావరణ కాలుష్యంతో పాటు ఢిల్లీలో పోలిటికల్ కాలుష్యం పెరిగిపోయిందన్నారు. షాద్రా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌కు మద్దతుగా బీజేపీ బహిరంగ సభలో చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఏపీ బీజేపీ నేతలు మాధవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు. చంద్రబాబు ఎన్నికల ర్యాలీకి భారీగా ఢిల్లీలోని తెలుగు ప్రజలు తరలివచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు కాళ్లు మొక్కి షాద్రా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ గోయల్ ఆశీర్వాదం తీసుకున్నారు. తెలుగులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. తెలుగు ప్రజల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయారని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిల్లీ పర్యటనకు వెళ్లారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్‌లో తన నివాసం నుంచి బయలుదేరారు. మధ్యాహ్నం 2.55 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 5.10 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం 5.50 గంటలకు 1 జన్ పథ్ నివాసానికి చేరుకుంటారు. రాత్రి 7 గంటలకు ఢిల్లీలోని సహద్ర ప్రాంతంలో ఎన్నికల ప్రచా రంలో పాల్గొంటారు. ఎన్డీయే భాగస్వామిగా ఆయన బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో పర్యటించి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. 2025 దావోస్ ప్రపంచం మొత్తం చర్చించిన ప్రధాన అంశాలు ఏఐ. గ్రీన్ ఎనర్జీ గురించి మాట్లాడితే, ఇప్పుడు ఏఐపై దృష్టి సారించానన్నారు. ప్రధాని మోడీ ఏఐని ప్రోత్సహిస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఆర్టిఫిషియల్ నిపుణుడు తయారు కావాలన్నారు. ఇది ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విజన్. డిల్లీలో ఉండే తెలుగు వాళ్ళు ఇంటింటికి వెళ్ళి ఢిలిలో భారత జనతా పార్టీ గెలుపు దేశ ప్రగతకి మలుపు అని చెప్పాలి.

ఆ తరువాత ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 7 కొత్త ఎయిర్ పోర్టులు

>> మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఎఫ్, హెచ్ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉంది. ఆ పనులు చకచక జరుగుతున్నాయి. శ్రీకాకుళం ఎయిర్ పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని అప్పుడు నిర్ణయించగా, అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసిందని సీఎం చంద్రబాబు వివరించారు. మరో 745 ఎకరాలు సేకరణ చేయా ల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రా మికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయో గపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది.

పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం చంద్రబాబు తెలిపారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందన్నారు. దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం విజయవాడ(గన్నవరం)ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు తనకు అందించారన్నారు.. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్ధం చేశారన్నారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారికుల నివేదికను పరిశీలిస్తున్నటు తెలిపారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని. వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

# 33 కోట్లు దాటిన మహాకుంభ్ పర్యాటకులు

>> చోటు చేసుకున్న తొక్కిసలాటతో అప్రమత్తం అయిన యుపి సర్కారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పకడ్బందీ ఏర్పాట్లుచేస్తోంది. ఎలాంటి తప్పిదం లేకుండాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి ప్రభుత్వం సీనియర్ ఐఎఎస్‌లను రంగంలోకి దింపింది. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా ఫిబ్రవరి ఒకటవ తేదీవరకూ ప్రయాగరాజ్‌లో సుమారు 33కోట్లమంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యుపి ప్రభుత్వం అంచనావేసింది. శనివారం ఒక్కరోజే 2.15 కోట్లమంది రాగా ఆదివారం సాయంత్రానికే 90 లక్షలమందికిపైగా పుణ్యస్నానాలుచేసారు. వసంతపంచమి సందర్భంగా సోమవారంనుంచి ఆరుకోట్లమంది వస్తారని అంచనావేస్తున్నారు. మరోవైపు కుంభమేళాకు ప్రముఖుల తాకిడి కూడాపెరుగుతుంది. వివిధ రంగాలప్రముఖులు ఇప్పటికే ప్రయాగరాజ్‌కు వచ్చి వెళ్లగా ఈనెల ఐదోతేదీ ప్రధానిమోడీ రాకకోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. మౌని అమావాస్యరోజున కోట్లాదిమంది ప్రయా గరాజ్ రావడం సెక్టార్2లోజరిగిన తొక్కిస లాటలో 30 మందిచనిపోయిన క్రమంలో క్రౌడ్ మేనేజ్ మెంట్‌పై అధికారులు మరింత ఫోకస్ పెంచారు. 2019లో అర్థకుంభమేళా సమయంలో పనిచేసిన ఐఎఎస్ అదికారులు ఆశీష్‌గోయల్, భానుచంద్రగోస్వామిలను రంగంలోకి దించారు. ఇద్దరూ మేళా అధికారి విజయ్‌కిరణ్ ఆనంద్‌తో కలిసి పనిచేస్తారు. అదనపు డిజిపి భాను భాస్కర్‌కూడా రద్దీనియంత్రణ చర్యలుపర్యవేక్షిస్తున్నారు. ఆదివారం ఆయన ఘాట్లన్నీ కూడా పరిశీలించారు. స్నానాలుచేసాక ఘాట్‌లవద్ద కాలక్షేపం చేయవద్దనిసూచించారు. ఘాట్‌లవద్ద భోజనాలు వద్దని చెపుతున్నారు. విశ్రాంతికో సంభక్తులునిర్దేశించిన ప్రాంతాల కువెళ్లాలని మైకెలలో ప్రకటనలుచేసారు. కుంభమేళా సమయంలో సంక్రాంతి, మౌని అమావాస్య, వసంతపంచిమలను పవిత్రదినాలుగా భావిస్తారు. 12వ తేదీ మాఘపూర్ణిమ, 26వ తేదీ మహాశివరాత్రిరోజుల్లోను అమృతస్నానం ఆచరించేందుకు కోట్లాదిమంది భక్తులు ప్రయాగరాజ్‌కు వచ్చే అవకాశం ఉంది.

# దేశంలోనే అత్యంత 'ఫ్రెండ్లీ' బడ్జెట్

>> మొత్తానికి రూ.2.60 లక్షలు పన్నుగా పోయేదని ఇపుడు ఆపరిస్థితిలేదని ప్రధాని అన్నారు. పేదలు రైతులు యువత మహిళల సాధికారతకు మోడీ ఇచ్చిన గ్యారంటీలను ఈ బడ్జెట్ నెరవేరుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఆప్ నాయకులు పార్టీని వీడుతున్నారని ప్రజల్లో పార్టీపై ఎంత ఆగ్రహం ఉందో వారు గ్రహించాన్నారు. ఈసారి దేశ రాజధానిలో డబుల్‌ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందని ధీమా వ్యక్తంచేసారు. బిజెపిపై కేజ్రీవాల్‌పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తాము మురికివాడలను కూల్చేయబోమని పథకాలను నిలిపివేయబోమని తెలిపారు. ఈనెల 8న కాషాయ పార్టీ విజయం సాధిస్తుందని వచ్చేనెల 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకుని మహిళలకు రూ.2500 పంపిణీ ప్రారంభిస్తామన్నారు.

## లారీ, ప్రైవేటు బస్సు ఢీ

>> కున్న నగరి సిఐ మహేశ్వర్ సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను నగరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు తరలించారు. కాగా రాత్రివేళ జరిగిన ఈ ప్రమాదంతో ఆ ప్రాంతం కకావి లకమైంది.

## ముంబయిలో క్రికెట్ ఆడిన రిషి సునాక్

>> వెళ్లారు. క్లబ్ వార్షికోత్సవాల నేపథ్యంలో అక్కడికి వచ్చినవారితో కాసేపు ముచనచటిస్తూ క్లబ్‌సాధించిన విజయాలపై చర్చించారు. ఆ తర్వాత బ్యాట్‌చేపట్టి కొంతసేపు క్రికెట్ ఆడారు.

# ఆగని 'ఫుడ్ టెర్రర్'

### సర్వవ్యాప్తంగా ఆహారకల్తీలు, విద్యార్థుల ఆరోగ్యంతో పరాచికాలు

### తాజాగా ధర్మపురిలో 20 మందికి అస్వస్థత

### వరుసగా ఘటనలున్నా అధికారుల నిర్లక్ష్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా అధికారుల వైఫల్యాలతో నిత్యం ఎక్కడో చోట ఆహార కల్తీతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతునానరు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఓ మూల గురుకుల పాఠశాలల్లో ఆహార కల్తీ ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. కళాశాలలో భోజనం చేసిన తర్వాత విద్యార్థులంతా వరుసగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ ఘటనలో దాదాపు 20 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైనట్లు తెలుస్తోంది. కల్తీ ఆహారం తీసుకున్న విద్యార్థినులంతా వరుసగా వాంతులు, విరోచనాలు, తల తిరగటం వంటి సమస్యలతో బాధపడగా, వారందరినీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. వారిని పరిశీలించిన వైద్యులు వారికి వెంటనే చికిత్సను అందించారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి కారణం ఆహార కల్తీగా వైద్యులు తేల్చారు. కాగా ఇటీవలే నారాయణపేట జిల్లాలోని ధన్వాడ బాలుర పాఠశాలలో ఆహార కల్తీ జరిగింది. ఈ ఘటన మర్చిపోక ముందే మరోసారి ధర్మపురి పట్టణంలో ఆహార కల్తీ జరగటంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పు రావట్లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురుకులాలు, హాస్టళ్లలో ఆహార కల్తీ, నాణ్యమైన ఆహారం అందించట్లేదనే విషయంపై దృష్టిసారించిన తెలంగాణ సర్కార్ డైట్ ఛార్జీలను పెంచింది. రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో డైట్ చార్జీలతో పాటు కాస్మోటిక్ చార్జీలను సైతం భారీగా పెంచింది. అన్ని రకాల గురుకులాలు, వివిధ శాఖలకు చెందిన అనుబంధ హాస్టల్లో పెంచిన చార్జీలను అమలు చేస్తున్నారు. గతంలో 3 నుంచి 7వ తరగతి వరకు రూ. 950 గా ఉన్న డైట్ చార్జీలను ఏకంగా రూ.1,331 కి పెంచారు. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1,100 గా ఉన్న డైట్ చార్జీలను రూ.1,540కు పెంచింది తెలంగాణ సర్కార్. ఇదే కొవలో ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1,500 నుంచి 2,100 కు డైట్ ఛార్జీలను పెంచిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7,65,700 మంది హాస్టల్ విద్యార్థులకు పెంచిన చార్జీలను అందిస్తోంది. విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షి ంచే చర్యల్లో భాగంగా చార్జీలను పెంచింది. ప్రతీ బడిలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో వసతి గృహాలకు, హాస్టళ్లకు నెల చివర్లో బిల్లులైతే అందుతున్నాయి కానీ, చాలా హాస్టళ్లు, పాఠశాలలో విద్యార్థుల భోజనం విషయంలో రాజీ పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.



ఢిల్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారం పార్టీ ప్రతినిధులతో సమావేశమైన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# తెలంగాణ రాష్ట్రంలో బీసీలే అధికం

### ఎస్సీల జనాభా-(61,84,319)17.43శాతం, ఎస్టీల జనాభా-(37,05,929)10.45శాతం, బీసీల జనాభా-(1,64,09,179) 46.25 శాతం, ముస్లి మైనారిటీ బీసీలు-10.08శాతం, ముస్లిల మైనారిటీ బీసీలతో కలిపి మొత్తం బీసీలు-56.33శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు-2.48శాతం, మొత్తం ముస్లిం మైనారిటీలు-(44,57,012)12.56శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు కలుపుకొని మొత్తం ఓసీల జనాభా-(56.01.539)15.79(ఇతర ఓసీలు 13.31శాతం) శాతం

### సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే: మంత్రి ఉత్తమ్

### ఈ సర్వే తెలంగాణ చరిత్రలో ఓ స్వర్ణాధ్యాయం: పొన్నం

### ఈ సర్వే సామాజిక న్యాయాన్ని నిర్ధారించింది: రాజనర్సింహ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** తెలంగాణలో కులగనన, సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం తెలిసిందే. ప్రణాళిక సంఘం ఆదివారం సర్వే నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందించింది. 3.54 కోట్ల మందిని సర్వే చేసి ఈ నివేదిక రూపొందించినట్టు ప్రణాళిక సంఘం అధికారులు తెలిపారు. 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసినట్టు వివరించారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని వెల్లడించారు. కులగణన సర్వే వివరాలు ఇలా ఉన్నాయి... ఎస్సీల జనాభా-(61,84,319)17.43శాతం, ఎస్టీల జనాభా-(37,05,929)10.45శాతం, బీసీల జనాభా-(1,64,09,179) 46.25 శాతం, ముస్లి మైనారిటీ బీసీలు-10.08శాతం, ముస్లిల మైనారిటీ బీసీలతో కలిపి మొత్తం బీసీలు-56.33శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు-2.48శాతం, మొత్తం ముస్లిం మైనారిటీలు-(44,57,012)12.56శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు కలుపుకొని మొత్తం ఓసీల జనాభా-(56.01.539)15.79(ఇతర ఓసీలు 13.31శాతం) శాతం ఉన్నట్టు నివేదికలో పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన సర్వేలో పాల్గొన్న జనాభా 3,54,77,554 మంది, సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో సర్వేలో పాల్గొన్న మొత్తం కుటుంబాలు-1,12,15,134 ఉన్నాయి. సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో పురుషులు-1,79,21,183(50.51శాతం), మహిళలు-1,75,42,597(49.45శాతం) థర్ జెండర్-13,774(0.04శాతం) ఉన్నారు. సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయలతో పాటు 50 రోజుల వ్యవధిలో సమగ్రమైన కుల గణన నిర్వహించిన తెలంగాణా రాష్ట్రం అద్భుతమైన రికార్డును నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రజల కిచ్చిన హామీని తూ.చ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు రావడం చరిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. ప్లానింగ్ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే వివరాలను పుస్తకం రూపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్లానింగ్ సందీప్ సుల్తానీయ, రాష్ట్ర నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో అధికారుల బృందం ఆదివారం సచివాలయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రులు సితక్క, దామోదర రాజ నరసింహం, పొన్నం ప్రభాకర్‌లకు అంద జేసింది. ఈ సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి వేస్తున్న పెద్ద పీట అని పేర్కొన్నారు. ఇది 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రధాన వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా కీలకమైన అడుగని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సమకాలీన సామాజిక ఆర్థిక డేటా ఆధారంగా సంక్షేమ విధానాల కోసం పునాది వేసినట్లయిందన్నారు. ఈ సమగ్ర సర్వే, స్వాతంత్రం తర్వాత అతిపెద్దది, 94,863 గణకులు, 9,628 సూపర్వైజర్లు, 94,261 గణన బ్లాక్స్‌తో 96.9శాతం తెలంగాణ కుటుంబాలను కేవలం 50 రోజుల్లో కవర్ చేసిందన్నారు. 76,000 డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల్లో సమాచారాన్ని డిజిటలైజ్ చేశారన్నారు.

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాఫల్యంగా అమలు కోసం డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిందని ఆయన చెప్పారు. నవంబర్ 9, 2024న, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలి స్పందనకర్తగా పాల్గొని అధికారికంగా సర్వే ప్రారంభించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 3,54,77,554 వ్యక్తులను కవర్ చేసిన ఈ సర్వే ముఖ్యమైన జనాభా డేటాతో వెల్లడయిందని, బీసీలు 1,64,09,179 (46.25శాతం), ఎస్సీలు 61,84,319 (17.43శాతం), ఎస్టీలు 37,05,929 (10.45శాతం), మొత్తం ముస్లిం జనాభా 44,57,012 (12.56శాతం), ఇందులో 35,76,588 (10.08శాతం) బీసీ ముస్లింలు, 8,80,424 (2.48శాతం) ఓసీ ముస్లింలతో పాటు ఇతర ఓసీలు 44,21,115 (13.31శాతం), మొత్తం ఓసీ జనాభా 15.79శాతం ఈ సర్వేలో వివరాలు వచ్చాయన్నారు. ఈ డేటాను తెలంగాణ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా పునర్నిర్మాణం చేయడానికి ఉపయోగిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సర్వేకు ఎదురైన సవాళ్లలో తప్పుడు ప్రచారాలు, హైకోర్టులో పిల్‌లు దాఖలు కావడం వంటి అంశాలు ఎదురు అయ్యాయని ఆయన తెలిపారు. కానీ, న్యాయస్థానం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునివ్వడంతో సర్వే సమగ్రంగా కొనసాగిందన్నారు. 1.03 లక్షల ఇళ్ల తలుపులు వేసి ఉండటం, 1.68 లక్షల కుటుంబాలు మొదట్లో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇళ్లు నివాసేతరంగా ఉండటం వంటి సమస్యలు ఎదురయ్యాయన్నారు. అయినా ప్రభుత్వం ప్రజల్లో అవగాహనపెంపొందించేలా చేసి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. బిహార్ కుల గణనకు ఆరు నెలల వ్యవధి పట్టడంతో పాటు రూ.500 కోట్లు ఖర్చు కాగా, తెలంగాణ కేవలం 50 రోజుల్లో తక్కువ ఖర్చుతో పూర్తి చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇది సమర్థవంతమైన ప్రణాళిక, వికేంద్రీకృత అమలు, కఠినమైన మానిటరింగ్ కారణమని తెలిపారు. సిఎం, డిప్యూటీ సిఎంలతోపాటు సిఎస్ శాంతి కుమారి రోజువారీ పురోగతిని పర్యవేక్షించారని ఆయన చెప్పారు. 'తెలంగాణ డేటా ఆధారిత పరిపాలనలో ముందంజలో ఉందని ఈ సర్వే నిరూపించిందన్నారు. ఇది కేవలం డేటా సేకరణ ప్రక్రియ మాత్రమే కాకుండా, సామాజిక న్యాయ విప్లవం' అని అన్నారు. 'తెలంగాణ పెద్ద స్థాయి డేటా సేకరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ఈ సర్వే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది' అని మంత్రి అన్నారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సర్వే తెలంగాణ చరిత్రలో ఓ స్వర్ణాధ్యాయం అని, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకాన్ని ప్రదర్శిస్తూ సర్వేలో పాలు పంచుకున్నారన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-02-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.6.53, షష్ఠి తె.4.39
రేవతి రా.11.16
వర్జ్యం : మ.12.03-1.33
దు.మ.12.52-1.38, 2)మ.3.09-3.55
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.5.00-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. శుభకార్యలకు హాజరవుతారు. వస్తులాభం. విందు, వినోదాలు.

**వృషభం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**మిథునం:** బంధువులలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ధనవ్యయం పెరుగుతుంది.

**కర్కాటకం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది.

**సింహం:** పుణ్యక్షేత్రాల సందర్శనం. ఆర్థిక లావాదేవీలు అనుకూలిస్తాయి. రుణాలు తీరి ఊరట పొందుతారు.

**కన్య :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**తుల :** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. రుణాలు కొంతవరకు తీరుస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**వృశ్చికం:** ఖర్చులు పెరుగుతాయి. అనారోగ్యం. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రులు పరిచయాలు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. విందు వినోదాలలో పాల్గొంటారు. వస్తు లాభం పొందుతారు.

**కుంభం:** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. దైవదర్శనాలు. సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన వస్తు లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3-02Pg3exHMNWJQE.qxd:3-02Pg3exHMNWJQE.qxd 1/1/02 8:03 AM Page 1



## విజయవాడలో వసంత పంచమి వేడుకలు

**విజయవాడ ఫిబ్రవరి 02 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడఠాగూర్ గ్రంథాలయం నందు వసంత పంచమి సందర్భంగా విద్యార్థులు చేత శ్రీసరరస్వతీ అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రంథాల యాధికారిని కే రమాదేవి అమ్మవారికి పూలమాల వేసి పూజలు చేసారు. నీట్ జువాలజీ లెక్చరర్ జి వెంకట్ మాట్లాడుతూ సరస్వతి అమ్మవారి ప్రాముఖ్యతను తెలియజేశారు. సరస్వతి అమ్మవారు హంస వాహనముపై కూర్చుండంలో అర్ధం హంస పాలు తాగినప్పుడు పాలన మాత్రమే తీసుకొని నీటిని వదిలేస్తుంది. అలాగే ప్రతి విద్యార్థి మంచిని మాత్రమే గ్రహించి చెడులు వదిలేయాలని అర్థం. అమ్మవారు ఎడమ చేతితో పుస్తకం ధరించి కుడి చేతిలో రుద్రాక్ష మాలని ధరించి ఉంటారు. దీని అర్థం పుస్తకము అందరూ చదువుతారు కానీ దానిని మననం చేసుకోవటం ముఖ్యం. జపం చేసేటప్పుడు రుద్రాక్ష పట్టుకుని ఈ విధంగా జపం చేస్తాము అలాగే ప్రతి విద్యార్థి పుస్తకం చదివి మమనం చేసుకోవాలని జీవితంలో సక్సెస్ అవ్వాలని రుద్రాక్ష మాలని చేత ధరించారు. అలాగే వీణ ధరించటంలో పరమార్థం ఏమిటంటే వీణ వాయించితే ఎంత మృదువుగా ఉంటుందే ప్రతి ఒక్కరు కూడా అంత మంచిగా మృదువుగా మాట్లాడటం వల్ల జీవితంలో ముందుకు వెళతారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలు అధికారి కే రమాదేవి. సిబ్బంది డి రమేష్ వివిధ స్కూల్స్ విద్యార్థులు పాఠకులు , తల్లిదండ్రుల పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లకి విప్ జారీ చేసిన వైఎస్సార్సీ

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లకి వైసీపీ విప్ జారీ చేసింది. స్థానిక సంస్థల్లో కొన్ని పదవులకు ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిని దక్కించుకునేందుకు కూటమి పక్షాలు,. వైకాంగ్రెస్ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. రాజకీయాల నేపథ్యంలో విప్ జారీ చేసింది. విప్ ధిక్కరిస్తే ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయనుంది. రేపు పలు డిప్యూటీ మేయర్ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరగనున్నాయి. తిరుపతి, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్ లకు డిప్యూటీ మేయర్ల ఎన్నికలు నిర్వహించనున్నారు. నందిగామ, హిందూ పురం, పాలకొండ మున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్ల కోసం ఎన్నికలుజరుగుతాయి. బుచ్చిరెడ్డిపాలెం, నూజివీడు, తుని, పిడుగురాళ్ల మున్సిపాలిటీలకు వైస్ ఛైర్‌పర్సన్స్ ఎన్నిక నిర్వహిస్తారు. ఆయా మున్సిపాలిటీల్లో వివిధ కారణాలతో ఖాళీ అయిన పదవుల భర్తీ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేసింది.

## కెఎల్‌యు యాజమాన్యం, సభ్యులపై సిబిఐ కేసు

### న్యాక్ బృందానికి లంచాలిచ్చినట్లు ఆరోపణలు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయానికి చిక్కులు వచ్చాయి. ఈ విశ్వవిద్యాలయం ఏ++ గుర్తింపు పొందేందుకు న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చిన ఆ సంస్థ యాజమాన్యంపైన, తీసుకున్న సభ్యులపైనా సీబీఐ కేసు నమోదు చేసింది. మొత్తం ఇందులో 14 మందిని నిందితులుగా చేర్చింది. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌కేఎల్ - ఈఎఫ్ ప్రెసిడెంట్, ఇతర ప్రతినిధులతోపాటు న్యాక్ తనిఖీ బృందంలోని 10 మంది సభ్యులను నిందితులుగా సీబీఐ పేర్కొంది. 10 మందిని అరెస్ట్ చేసింది. వీరిలో కేఎల్ యూ యాజమాన్య ప్రతినిధులతోపాటు, దేశంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు ఉండటం సంచలనంగా మారింది. దిల్లీ, విశాఖ నుంచి వచ్చిన సీబీఐ బృందాలు విజయవాడ గవర్నర్ పేటలోని కేఎల్ యూ పరిపాలనా భవనం, వడ్డేశ్వరంలోని క్యాంపస్‌లో సోదాలు చేపట్టాయి. శనివారం రాత్రి 10 గంటల తర్వాత కూడా తనిఖీలు కొనసాగాయి. ఏ++ రేటింగ్ కోసం వర్సిటీ యాజమాన్యం నగదు, బంగారం, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్ల రూపంలో న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చినట్లు సీబీఐకి ఫిర్యాదులు వెళ్లాయి. కేసు నమోదు చేసిన సీబీఐ ఆఘమేఘాలపై దిల్లీ నుంచి బృందాలను పంపింది. చెన్నై, బెంగళూరు, విజయవాడ, సంబల్‌పూర్, భోపాల్, బిలాస్‌పూర్, గౌతమ్ బుద్ధనగర్, న్యూదిల్లీలోని 20 చోట్ల న్యాక్ బృంద సభ్యుల నివాసాలు, కార్యాలయాల్లో ఏకకాలంలో సోదాలు చేశాయి. వారి వద్ద నుంచి రూ.37 లక్షల నగదు, 6 ల్యాప్‌టాప్‌లు, ఒక ఐఫోన్ 16ప్రో స్వాధీనం చేసుకున్నాయి. సీబీఐ అరెస్ట్ చేసినవారిలో కేఎల్ ఈఎఫ్ వైస్ ఛాన్సలర్ జీ.పి.సారథి వర్మ, వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజ హారీన్, కేఎల్ యూ హైదరాబాద్ డైరెక్టర్ ఎ.రామకృష్ణ ఉన్నారు. న్యాక్ తనిఖీ బృందం ఛైర్మన్, రామచంద్ర చంద్రవంశీ విశ్వవిద్యాలయం వీసీ సమరేంద్రనాథ్ సాహా, న్యాక్ తనిఖీ బృందం సభ్య సమన్వయకర్త, జేఎన్ యూ దిల్లీ ప్రొఫెసర్ రాజీవ్ సిజిరియా, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా డీన్ డాక్టర్ డి.గోపాల్, భోపాల్‌లోని జగ్రాన్ లేక్ సిటీ విశ్వవిద్యాలయం డీన్ రాజేశ్ సింగ్ పవర్, జీఎల్.బజాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మానస్‌కుమార్ మిశ్రా, దేవనగరి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గాయత్రి దేవరాజ, సంబల్‌పూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బులు మహారాణా ఉన్నారు.




# అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

- సూర్యనమస్కారాలతో ప్రారంభం
- హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
- అట్టహాసంగా సాగుతున్న సాంప్రదాయ క్రీడా పోటీలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాష్ట్ర పండుగ అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి వేడుకల సందర్భంగా ఈ నెల 4 వరకు శ్రీకాకుళం నగరంలోని డచ్ భవనం ప్రాంగణంలో హెలికాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ ప్రతి ట్రిప్పుకు విహరించే కాలం 5 నిమిషాలుగా నిర్ణయించామని, ఒక్కొక్కరికి టికెట్ ధర 1800 రెండేళ్ల లోపు పిల్లలకు ప్రవేశం లేదని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్స్ పొందడం తెలియని ప్రజల కోసం శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. హెలికాప్టర్ రైడ్ బుక్ చేసుకున్న తేదీ, సమయానికి అనుగుణంగా ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య ఉంటుందన్నారు. హెలికాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యంత్రాంగం ఒక ప్రకటనలో కోరారు. అలాగే నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో సాంప్రదాయ క్రీడలైన కర్రసాము, సంగిడి పోటీలు, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరం అని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ స్పోర్ట్స్ కోటాను మూడు శాతానికి పెంచిందన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో మహిళా పథకాలన్నీ అటకెక్కించారు - ఐద్వా ఆరోపణ

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో పై మెరుగులు తప్ప, సామాన్య, మధ్యతరగతి మహిళల ప్రయోజనాలను విస్మరించిందని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు బి ప్రభావతి, డి రమాదేవి జండర్ బడ్జెట్‌తోనే మహిళా సాధికారత సాధ్యమవు తుందన్న ప్రజాభిప్రాయాన్ని, ఐరాస సూచనలను బడ్జెట్‌లో పెడచెవిన పెట్టడం శోచనీయమని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి పేర్కొన్నారు. జండర్ బడ్జెట్‌గా చూపిన నిధులతో 75 శాతం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చూపడంతో మిగిలిన మహిళా పథకాలన్నీ అటకెక్కించారని తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖకు కేటాయించింది రూ.26,889 కోట్లు మాత్రమేనని ఇది బడ్జెట్‌లో కేవలం 0.53 శాతమన్నారు. గతేడాది కంటే తక్కువ వాటా కేటాయించారని తెలిపారు. ఐసిడిఎస్‌కు రూ.21,960 కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. వ్యాపారం చేసుకునే 5 లక్షల మంది మహిళలకు అప్పులిస్తామని ప్రకటించారని, గతంలో ఎంఎస్ఎంఇ పథకం కింద 48 యూనిట్లు మూత పడ్డాయన్నారు. చిన్న తరహా వ్యాపారాలు, తయారీ పరిశ్రమలకు రక్షణ లేకుండా ప్రకటించే చర్యలు కంటి తుడుపు మాత్రమేనన్నారు. గ్రామీణ మహిళలకు ఎంతో కొంత ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి అవసరమైన నిధులను కేటాయించలేదని ఐద్వా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ సర్వేలో మహిళల అప్పులు విపరీతంగా పెరిగాయన్న నివేదికలున్నాయని తెలిపారు. పొదుపు మహిళలకు తక్కువ వడ్డీతో రుణాల పెంపునకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. హింస, అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయని, కానీ నిర్భయకు నిధుల కేటాయింపు లేదన్నారు.

## కోడ్ ముగిసే వరకూ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు చేపట్టరాదని

### కేంద్ర ఎన్నికల సంఘం

**విజయవాడ ఫిబ్రవరి 02 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా స్వయం ఉపాధి రాయితీ రుణాల మంజూరు కోసం బీసీ, ఈడబ్ల్యూఎస్ లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.. జనవరి 31 నుంచి రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల గుర్తింపును చేపట్టాలని నిర్ణయించిన ఆయా శాఖల అధికారులు ముందస్తుగా కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి కోరుతూ లేఖ రాశారు. స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం. కోడ్ ముగిసే వరకూ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల పరిధిలో లబ్ధిదారుల గుర్తింపును చేపట్టరాదని స్పష్టం చేసింది. దీంతో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల్లో ఈ ప్రక్రియను చేపట్టలేదు. మిగతా జిల్లాల్లో గత నెల 31 నుంచి లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆయా జిల్లాల్లోనూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

## అమరావతిలో రైతుల ఫిర్యాదులను సంతృప్తికరంగా పరిష్కరించాలి

### - సిఆర్డీఎ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో రైతుల ఫిర్యాదులను సంతృప్తికరంగా పరిష్కరించాలని, పనులన్నీ సకాలంలో పూర్తవ్వాలని సీఆర్డీఏ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు చెప్పారు రైతుల ఫిర్యాదుల్లో ప్రతి అంశాన్ని క్షుణంగా గమనించాలన్నారు. మొక్కుబడిగా కాకుండా వారి ఫిర్యాదులపై గట్టి దృష్టి పెట్టాలన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ఎక్కడా అలసత్వం ఉండకూడదని, అధికారులు వీలైనంత వేగంగా, పారదర్శకంగా పని చేయాలని కోరారు. రాజధానిలోని వివిధ ప్రాంతాలలో అధికారులతో కలసి కమీషనర్ పర్యటించారు. సీఆర్డీఏ కార్యాలయ డిజైన్, నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిరుద్యోగుల్లో వృత్తి నైపుణ్యం పెంచాలన్నారు. అమరావతి నిర్మాణ పనుల్లో పాల్గొనేందుకు వచ్చే వలస కార్మికులకు కల్పించే సౌకర్యాలు సంక్షేమంపై దృష్టి సారించాలని కమీషనర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. అనుసరణగా ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారుల నివాసల వద్ద నిర్మాణ పనులను, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం నిర్మించే ఐకానిక్ టవర్స్ వద్ద జరుగుతున్న నీటిని తోడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో అధికారులతో వివిధ అంశాలపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, భూసేకరణపై అధికారులను కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. భూసమీకరణలో భూములివ్వని రైతులతో మాట్లాడి వారి అనుమానాలను నివృత్తి చేసి సానుకూలంగా స్పందించేలా చూడాలని డిప్యూటీ కలెక్టర్లను ఆదేశించారు. రాజధాని రైతులకు అందాల్సిన కౌలు, భూమి లేని పేదలకు అందుతున్న పింఛన్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

## వాట్సప్ బస్ టికెట్లు అనుమతించండి..

### రాష్ట్రంలో ఆర్టీసి అధికారులకు ఆదేశాలు

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సప్ ఆధారిత సేవల్లో భాగంగా ఆర్టీసీ బస్ టికెట్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఆర్టీసీని ఆదేశించింది.

తదనుగుణంగా వాట్సప్ ద్వారా బుక్ చేసుకున్న ప్రయాణికులను బస్సుల్లో అనుమతించాలని యాజమాన్యం సైతం ఆదేశాలు జారీ చేసింది. దూరప్రాంత బస్ సర్వీసులు అన్నింటా వాట్సప్ ద్వారా టికెట్ బుకింగ్‌కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది.

## రాష్ట్రంలో 8 నెలల కాలంలో నేరాలు తగ్గాయి : హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆడబిడ్డలపై అభాండాలు వేసి వీధిన పెడితే కచ్చితంగా జైల్లో పెడతామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో గత ఎనిమిదినెలల కాలంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో 10 శాతం నేరాలు తగ్గాయి. ఎక్కడికక్కడ డ్రోన్లు, సీసీ కెమెరాలను విరివిరిగా వినియోగించి నేరరహిత సమాజం దిశగా అడుగులేస్తున్నాం. నేరం జరిగిందా లేదా? తెల్చుకోకుండా మానవతా దృక్పథం మరచి ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలుంటాయనితెలిపారు. వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ . మీ ఇంట్లో కూడా ఆడప్లిలలున్నారన్న విచక్షణ మరచిపోయి మృగాళ్ల ప్రవర్తించకండి. దిశ యాప్ పని చేస్తే దిశ చట్టం నిజంగా ఉంటే గత ప్రభుత్వంలో ఆడబిడ్డలపై అన్ని అత్యాచారాలలా జరిగాయి? డిగ్రీ చదువుతున్న ఆడబిడ్డపై అత్యాచారమనే ప్రచారం వల్ల తర్వాత దుష్పరిణామాలకు బాధ్యులెవరు? అత్యాచారం జరిగితేనే మీడియాలో పేర్లు రాయకూడదనే చట్టాలున్నా ఆ సున్నితమైన అంశాలు కనపడవా? ప్రభావితమైన సామాజిక మాధ్యమాలను బాధ్యతగా వినియోగించుకోమన్నారు., నిజమని తేలేలోపు అబద్ధం అవధులు లేకుండా తిరిగొస్తోంది. విచారణ చేసి చట్టపరంగా చర్యలు చేపడతాం. చిన్న ఆరోపణ చేస్తే గత వైకాంగ్రెస్ ప్రభుత్వం గౌతు శిరీషని సీఐడీ అరెస్ట్ చేసింది. 6 నెలల్లోనే ఓ చిన్నారిపై అత్యాచారం నేపథ్యంలో ఫోక్సో కేసు పెట్టి 20 ఏళ్ల జైలు శిక్ష వేయించిన ప్రభుత్వం మాదన్నారు. ఆడపిల్లలనే కనికరం లేకుండా వైఎస్ఆర్సీపీ నీచంగా ప్రవర్తిస్తోంది. ప్రభుత్వంపై బురదజల్లాలనే లక్ష్యంతో ఏ ఘటన జరిగినా రాజకీయం చేస్తోంది. యువతి, మహిళల మర్యాద, గౌరవాలను వీధిన పెట్టేందుకు తెగిస్తోంది. నిన్న శ్రీకాకుళం డిగ్రీ యువతి ఘటననే అందుకు నిదర్శనం. అమ్మాయిపై భౌతిక దాడి కారణంగా స్పృహ తప్పి పడిపోయింది. దీనిపై తప్పుడు సమాచారం ఇచ్చిన ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ కూడా సస్పెండ్ చేశాం. మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన, వైసీపీ నాయకులు లైంగికదాడి అంటూ నీచ ప్రచారానికి తెరలేపారు. అమ్మాయిపై దాడి మాత్రమే జరిగిందని విచారణలోనూ నిర్ధారణ జరిగింది. నిజనిజాలు తేలకుండా ఓ ఆడబిడ్డపై విషప్రచారం చేయాల్సి అవసరమేంటి? మానవతా దృక్పథం కోల్పోయి రాక్షసంగా ప్రవర్తిస్తారా? ఆ కుటుంబం పరువు గురించి కనీసం ఆలోచించారా? తల్లిదండ్రులు కూడా ఆ కోణంలో ఒక్క మాట మాట్లాడకపోయినా మీకెందుకు అంత కుట్రల ఆరాటం? అంటూ మండిపడ్డారు. నందిగామలో ప్రమాదాన్ని కూడా టీడీపీ కార్యకర్తల హత్యగా ఆరోపించడం హేయంగతంలో పుంగనూరులో ఓ మైనర్



బాలిక హత్య ఘటనను కూడా రేప్‌గా చిత్రీకరించాలని తెగ ప్రయత్నించారు. మీ అబద్దాల ట్వీట్‌లతో కుటుంబాలు పడే వేదన తెలుసా? నిజంగా రేప్ జరిగితే కూటమి ప్రభుత్వం నిందితులను వదిలే ప్రసక్తే లేదు. గంట్లో స్పందించి పోలీసులు రాజీపడకుండా అదుపులోకి తీసుకుని అరెస్టులు చేస్తున్నారు. ఇటీవల అనకాపల్లి హాకీ క్రీడాకారుడు ఓ యువతిపై అత్యాచారం చేస్తే అతన్ని అరెస్ట్ చేశాం. గత ఐదేళ్లలో జరిగిన అరాచకాలు, విధ్వంసాలు మరచారా? కంత్రీ పనులు చేసి న్యూడ్ వీడియో కాల్స్ చేసినోళ్లు వైసీపీ మంత్రులు, ఎంపీలు. చివరి 20 రోజుల్లో ఘటనల ంటూ వైసీపీ ట్వీట్లు చేస్తోంది. పాలనలో అరాచకాలపై పుస్తకం వేస్తే ఏం చర్యలు తీసుకున్నారు? నిందితులకు వంతలు పాడి కాపాడ డానికి ఇక్కడున్నది వైసీపీ ప్రభుత్వం కాదు.

## రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నా, ప్రశ్నించలేని స్థితిలో చంద్రబాబు: పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి తీరని అన్యాయం చేస్తున్న కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిలదీయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది భారత్ బడ్జెట్ కాదని, బీహార్ ఎన్నికల బడ్జెట్ అని విమర్శించారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు బీహార్‌కు ఫుల్.., ఏపికి నిల్ అన్న చందంగా ఉందని షర్మిల్ ఎక్స్‌వేదికగా పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో గద్దెనెక్కి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రస్తావనే లేకుండా ప్రజల మనో భావాలను దెబ్బ తీశారన్నారు. రాజధాని అమరావతికి గతంలో ఇచ్చిన రుణం తప్ప బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. పోలవరం అంచనాలకు ఆమోదం అన్నారే కాని ఆశించిన స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదని తెలిపారు. విభజన హామీలను తుంగలో తొక్కారని, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకంగా పరిశ్రమలను కేటాయించలేదని తెలిపారు. మెట్రో రైల్ ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు.



సిఎం చంద్రబాబు నిస్సహాయతకు ఈ బడ్జెట్ నిదర్శనమన్నారు. ఇటువంటి బడ్జెట్‌ను ప్రగతిశీల బడ్జెటని సీఎం చంద్రబాబు ప్రశంసించడమేమిటని ప్రశ్నించారు. ఆయన ఏపీ ప్రజల పక్షాన ఆలోచించాలన్నారు.

# తిరుమల సమాచారం

## రథసప్తమిన భక్తుల భద్రతకు అహర్నిశలు కృషి

### - ఆలయ మాఢవీధుల్లో మూడంచెల భద్రత



**తిరుమల. ఫిబ్రవరి 2ప్రభాత వార్తప్రతినిధి:** మినీబ్రహ్మోత్సవమ్ (సూర్యజయంతి-రథసప్తమి) వేడుకల్లో రేపటిరోజుకు భద్రత పరంగా పోలీసు, టిటిడి విజిలెన్స్ సిద్ధమైంది. మంగళవారం వేకువ జామున నుండి మాఢవీధుల్లో గ్యాలరీలు, భక్తులను అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు అంశాలపై ఆదివారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్దన్‌రాజు, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠ చందోలు , విజిలెన్స్ అధికారులు ఆలయ మాఢవీదుల్లో తనిఖీ చేశారు. తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రతో కలసి భక్తుల భద్రతకు అనుమతించే అంశాలపై తనిఖీలు చేశారు.

## శ్రీవారిసేవకు ఖండాంతరాలు దాటివచ్చిన భక్తురాలు

### - టిటిడి ఇఒ,అదనపు ఇఒ అభినందనలు



**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు తనవంతుగా సేవలందించేందుకు ఖండాంతరాలు దాటి తిరుమలకు వచ్చిన యుకె భక్తురాలు రీతూ వక్కలంకను ఆదివారం టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అభినందించారు. ఆస్థాన మండపంలో శ్రీవారిసేవకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె ఇఒ,అదనపు ఇఒను కలసి శ్రీవారి సేవచేయడానికి యుకె నుండి తిరుమలకు వచ్చానని తెలిపారు. తనకు 30రోజులు సేవచేసుకునే అవకాశం దక్కడం తన పూర్వజన్మఅదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. టిటిడి యంత్రాంగం పక్కాప్రణాళికతో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు.

## జనవరిలోనూ రూ.100కోట్లు దాటిన హుండీ ఆదాయం

### - 20.34లక్షల మంది భక్తులు దర్శనం

**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్లసంవత్సరం 2025 జనవరి నెలలోనూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి కానుకల రూపంలో హుండీ ఆదాయం వందకోట్లకు తగ్గలేదు. పూర్తిగా జనవరిలో పదిరోజులు తెరచివుంచిన వైకుంఠద్వార దర్శనాల్లోభక్తులు అశేషంగా తిరుమలకు చేరుకుని ఏడు కొండలస్వామిని దర్శించుకున్నారు. ఆ పది రోజుల హుండీ ఆదాయం కలుపుకుని నెలమొత్తం 106.17కోట్ల రూపాయలు చేకూరింది. ఆ పదిరోజులు మాత్రం హుండీ ఆదాయం 34,43 కోట్లుగా నమోదైంది. జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వారదర్శనాలు టిటిడి కల్పించింది. ఆ పదిరోజులు 6,83,304 మంది భక్తులకు సంతృప్తికరంగా టిటిడి అధికారులు దర్శనం చేయించారు. ఇక జనవరి నెలకు సంబంధించి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను గమనిస్తే గణాంకాలు మాత్రం భక్తుల సంఖ్యతోబాటు వెంకన్న హుండీ ఆదాయం కూడా భారీగా రెట్టింపయింది. జనవరిలో మొత్తం 20,34,712మంది భక్తులు తమ ఇష్టదైవాన్ని దర్శించుకోగా మొక్కుబడుల రూపంలో కానుకలుగా హుండీలో సమర్పించిన ఆదాయం సుమారుగా 106.17కోట్ల రూపాయలు చేకూరింది. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల రోజుల్లో పూర్తిగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు 1.40లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి 19,500 టిక్కెట్లు, దాతలు 8వేల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ 4.32వేలు టోకెన్లు జారీచేసి దర్శనం చేయించారు. పరిమితంగానే దర్శన టోకెన్లు, టిక్కెట్లు అనుమతించి వైకుంఠద్వారంలో వెంకన్నను దర్శనం చేసుకునేలా చూశారు.

## సమష్టిగా.. ప్రణాళికాబద్ధంగా సేవలు

### - విధుల్లోని ఉద్యోగులకు టిటిడి ఇఒ,అదనపు ఇఒ సూచన



**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాత వార్త ప్రతినిధి:** ఒకేరోజు రేపు ఉదయం నుండి రాత్రి వరకు ఏడు వాహనాలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమివ్వ నుండటంతో మంగళవారం విచ్చేసే అశేషసంఖ్యలో భక్తులకు సేవలందించేందుకు అందరూ సమిష్టిగా, ప్రణాళికాబద్దంగా పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. మొత్తం సిబ్బంది, అధికారులు ఉమ్మడి కార్యాచరణతో సేవలందించాలని కోరారు. రథసప్తమి వేడుకల సందర్భంగా విధుల్లో నిమగ్నమయ్యే టిటిడి, పోలీసు, విజిలెన్స్, శ్రీవారిసేవకులుతో ఆస్థానమండపంలో ఆదివారం సమావేశమయ్యారు. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచివుండే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా 66అన్నదానం కౌంటర్లు, 351 టాయిలెట్లు, 3,500మంది శ్రీవారిసేవకులు, 2వేలమంది పోలీసులు, 1,500మంది విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రథసప్తమిని విజయవంతం చేయడంలో అందరి సహకారం అవసరమని ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. ఈ సమావేశంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠచందోలు, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ,విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ ,ఉద్యోగులు పాల్గోన్నారు.

## శ్రీవారి సేవ చేసుకునే భాగ్యం అదృష్టం

### - టిటిడి ఎక్స్‌అఫిషియోసభ్యుడు రామచంద్రమోహాన్





**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకుడుగా భక్తులకుసేవచేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహాన్ తెలిపారు. టిటిడి బోర్డులో ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా ఆయన నియమితులవడంతో ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శ్రీవారి దర్శనం చేయించి బోర్డు సెల్ డిప్యూటీ ఇఒ ప్రశాంతి, పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త


ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పని సరిగా నిరాశకు గురవుతారు.

న-జియోర్ట్ ఎలైట్

# వేతనజీవికి ఊరట!

కొత్త ఆర్థికసంవత్సరానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతికి ఊతం ఇచ్చేదిగా ఉంది. ఎంత సంపాదిస్తే ఏంలాభం, అంతా పన్నులకే పోతోంది అనుకునే మధ్యతరగతి, వేతన జీవులకు ఈ బడ్జెట్ భారీ ఊతం ఇచ్చిందనే చెప్పాలి. ఏకంగా 12 లక్షల ఆదాయం వరకూ కూడా ఎలాంటి పన్నులు చెల్లించనవసరంలేదన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన వేతన జీవులకు ఎంతో ఊరట నిచ్చింది. గతంలో పన్ను పరిమితి ఒక లక్ష మాత్రమే ఉండేది. అలాంటిది ఇపుడు వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని కూడా ఒకేసారి పెంచడంపట్ల ప్రజల్లో పొదుపును పెంచ గలమన్న లక్ష్యంతోనే ఈ పన్ను శ్లాబులు ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది.సీనియర్ సిటిజన్లకు వడ్డీరూపంలో కూడా రాయితీలిచ్చింది. వార్షిక వడ్డీ రూ.50వేలు దాటితే మూలవనరుల వద్ద టిడిఎస్ వసూలు చేసేవారు. ఈ మొత్తం ఇపుడు ఈ వడ్డీ పరిమితిని లక్ష రూపాయలకు పెంచారు. అలాగే వాణిజ్య సముదాయాల అద్దె పరిమితిని కూడా ఆరు లక్షలకు పెంచారు. దీనితో పదిశాతం టిడిఎస్ ఇపుడు ఆరు లక్షలు దాటితేనే వసూలవుతుంది. మొత్తం 51 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అటు సామాన్య మధ్యతరగతి కుటుంబాలకుతోడు రక్షణరంగం, వ్యవసాయం, ఉత్పత్తిరంగానికి కూడా ఇతోధిక ప్రాధాన్యం లభించింది. రక్షణరంగం తర్వాత వ్యవసాయానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారు. వ్యవసాయం అనుబంధ రంగాలకు మొత్తం 1.45 లక్షలకోట్లు కేటాయించారు. రైతులకు కిసాన్‌క్రెడిట్ కార్డుల రుణపరపతిని పెంచారు. 7 కోట్లమంది రైతులకు ఈ లబ్ధిచేకూరుతుంది. ధన్‌ధాన్య కృషియోజన కింద 1.7 కోట్లమందిరైతులకు మేలుచేసే కొత్త ప్రణాళిక అమలుకు రాబోతోంది. దీనివల్ల దేశంలోని 100కుపైగా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి అత్యధికప్రాధాన్యత లభిస్తుంది. ఇక పప్పుదినుసుల దిగుబడిపెంచేందుకు రూ.1000 కోట్లతో ప్రత్యేక మిషన్, 100కుపైగా కొత్త వంగడాల కోసం ఆర్‌అండ్‌డి అభివృద్ధి వంటివి ప్రకటించారు. ఉద్యానవన పంటలకుసైతం 500 కోట్లుకేటాయించారు. పిఎం కిసాన్ పథకానికి 63,500 కోట్లు కేటాయింపులుజరిగాయి. మైక్రోఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలకు కేటాయింపులు కూడాభారీగానే పెంచారు. అదేక్రమంలో దేశభద్రత, సరిహద్దులపరిరక్షణతోపాటు అత్యాధునిక వ్యవస్థలకోసం రక్షణరంగానికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్న సంగతి తెలిసిందే. అదేవిధంగా ఉత్పత్తిరంగాన్ని పెంచి ఉత్పాదకతను మరింత వృద్ధి చేయడంద్వారా ఉపాధిని పెంచవచ్చున్న లక్ష్యంతో కేటాయింపులు, ప్రత్యేకించి ఎంఎస్‌ఎంఇరంగానికి భారీ ఊతం ఇచ్చారు. ఈ రంగంలో అరక్షితరుణాలు రూ.5 కోట్లనుంచి 10 కోట్లకు పెంచారు. స్టార్టప్‌లకు ఇచ్చే రుణాలు రూ.10కోట్లనుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు విత్తమంత్రి ప్రకటించారు. అలాగే ఔత్సాహిక చిన్న పారిశ్రామికవేత్తలకోసంరూ.5 లక్షలతో కూడిన యుపిఐ క్రెడిట్‌కార్డును కూడా ప్రవేశపెట్టారు. అదేవిధంగా పెట్టుబడులను ఆకర్షించేందుక ఎల్‌ఐసిలో విదేశీపెట్టుబడులు నూరుశాతానికి పెంచారు. అయితేప్రీమియం వాటాను భారత్‌లోనే పెట్టుబడులుపెట్టాలి. అక్కడితో ఆగకుండా దేశంలో విస్తరిస్తున్న కేన్సర్ మహమ్మారిని కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను కూడా ప్రకటించారు. 36 రకాల ప్రాణాధార మందులపై సుంకాలను తొలగించారు. మరికొన్నింటిపై ఐదుశాతానికి కుదించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లోకూడా కేన్సర్‌కేర్ కేంద్రాలను ప్రారంభించాలన్న స్పష్టత ఇచ్చారు. విద్యారంగంలో సాంకేతికతను పెంపొందించేందుకుగాను కృత్రిమమేధను పాఠశాలనుంచే అభ్యసించే విధంగా అవగాహణ పెంచేందుకు సిద్ధం అవుతోంది. బడ్జెట్‌లో విద్యారంగానికి 1.28 లక్షల కోట్లుకేటాయించింది. అన్ని పాఠశాలలకు భారత్ నెట్, 50వేలతో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు, కొత్తగా ప్రతిభను ప్రోత్సహించేందుకు పిఎం ఇంటర్న్‌షిప్ పథకాలు విద్యార్థులను మరింత ఆకర్షిస్తాయి. వచ్చే పదేళ్లలో 4.1 కోట్లమంది యువతకు ఉపాధికల్పన లక్ష్యంతోనే విద్యారంగానికి హైటెక్ సొబగులు అద్దినట్లు స్పష్టం అవుతోంది. వీటితోపాటే పారిశ్రామిక రంగానికి కూడా పలు అంశాల్లోసుంకాల రాయితీని కల్పించారు. దేశంలో పెట్టుబడులుపెట్టేందుకు ముందుకు వచ్చే ఇన్వెస్టర్లకు మరిన్ని తాయిలాలు ప్రకటించడంతో ఇక పెట్టుబడులు వెల్లువలా రాగలవన్న అంచనాలు పెరిగాయి. స్టార్టప్‌లను మరింతగా ప్రోత్సహించేందుకువీలుగా ఫండ్‌ఆఫ్ ఫండ్స్‌కింద రూ.10వేల కోట్లతో నిధిని కూడా ఏర్పాటుచేయడం ఆరంగానికి ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. కేవలం పారిశ్రామిక కార్పొరేట్‌రంగాల్లోనే కాకుండా బీమా, విద్యుత్, ఇంధన ఉత్పత్తిరంగాల్లో కూడా ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో స్వాగతం పలికారు. అణుఇంధన ఉత్పత్తికి ప్రైవేటు సహకారం కూడా తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ద్వితీయశ్రేణి నగరాలకు సైతం విమాన యానరంగాన్ని విస్తరించే లక్ష్యంతో కొత్తగా 120 గమ్య స్థానాలను ఉడాన్ పథకం కింద సేవలు విస్తరించేందుకు నిర్ణయించారు. 25 కీలక ఖనిజాలకు దిగుమతి సుంకాలను రద్దు చేయడంతోపాటు మరికొన్నింటికి సుంకాలను తగ్గించి పారిశ్రామికరంగానికి ఊతం ఇచ్చింది. అలాగే రాష్ట్రాలకు అందుబాటులో రూ.1.5 లక్షలకోట్లను కేటాయింపులు జరిపారు. 50 ఏళ్లపాటు వడ్డీరహిత రుణాలు ఇవ్వడం ద్వారా రాష్ట్రాలకు మరింత ఆర్థికపరిపుష్టినిచ్చే కార్యాచరణను పునరుద్ధరించారు. అదేవిధంగా రూ.లక్ష కోట్లతో ఏర్పాటు చేసిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌వల్ల దేశంలోని నగరాలను వృద్ధికి ఊతం ఇచ్చే కేంద్రాలుగా మార్చే లక్ష్యం కనిపిస్తోంది. ప్రస్తుతం జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతోపాటు త్వరలో ఎన్నిలకు వస్తున్న బీహార్‌కు జరిపిన కేటాయింపులు మినహాయిస్తే ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా కేటాయింపులు చేసారని తేటతెల్లం అవుతోంది.

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.



జాన్‌సావంత్

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అవసరం

**ఉపాధ్యాయులకు నిరంతరం బోధనేతర కార్యక్రమాలు ఇవ్వడం వలన, అంతిమంగా విద్యార్థులకు నష్టం చేకూరుతుంది. ఈ విషయం తెలిసినప్పటికీ, మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులకు నష్టం జరుగుతుంది అనే అభిప్రాయం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకపోవడం ఫలితంగానే, ప్రభుత్వ పాఠశాలలు చాలా బలహీనంగా తయారవుతున్నాయి. ప్రస్తుత పాలకులు,వీటిమీద దృష్టిపెట్టి, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి, విద్యార్థులకు భవిష్యత్తులో పనికివచ్చే కరికులాన్ని పొందుపరిచి, చక్కని బోధనా విధానాలను అమలుపరిచి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కేవలం బోధనకు మాత్రమే స్వేచ్ఛను ఇచ్చి, బ్యూరోక్రసీ అనవసరంగా విద్యావ్యవస్థలో జోక్యం చేసుకోకుండా, స్వతంత్ర వ్యవస్థగా ఉంచగలిగితే, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. కొత్త పాలకులు ఆ విధంగా కృషి చేయాలి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత పాలకులు చెబుతున్నట్లు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయటం సాధ్యమేనా? పాలకుల మాటలకు క్షేత్రస్థాయిలో అమలుపరిచే విధానాలకు పూర్తిగా వ్యత్యాసం కనిపిస్తున్నది. గత పాలకులు రకరకాల ప్రయోగాలతో, విద్యావ్యవస్థలో నిలకడలేని విధానాలను అమలుపరుస్తూ, అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు ఊపిరి ఆడకుండాచేశారు. పైగావిద్యార్థుల అభ్యసనలో పూర్తిగా వెనకపడేటట్లు చేయడం ఫలితంగా, వేలాది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల బాటపట్టారు. పాలకులవిధానాలతో, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు చెప్పటంలో అధికారులు విఫలం కావడం ఫలితంగానే, 117 జీవో మీద విపరీతమైన వ్యతిరేకత రావడం జరిగినది. ఈ 117 జీవో ఫలితంగానే, రాష్ట్రవ్యాప్తంగా వందలాది విద్యార్థులతో కళకళలాడిన పాఠశాలలు, నేడు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. సాధారణంగా ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేయటంలో ప్రధానమైన భాగం, పూర్వ ప్రాథమిక పాఠశాలలను, ప్రాథమిక పాఠశాలలో విలీనం చేస్తారు. కానీ గత ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా, ప్రాథమిక పాఠశాలలను విభజించారు. మూడు, నాలుగు ఐదు తరగతులను, ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. ఫలితంగా ఉన్నత పాఠశాల విద్యార్థులతో 3, 4, 5 తరగతి విద్యార్థులు సర్దుబాటు కాకపోవడం, అదే సమయంలో, ఉపాధ్యాయులు, బోధనాస్థాయిలో, మూడు, నాలుగు, ఐదో తరగతి స్థాయికి వెళ్లి చెప్పలేకపోవడం, ఫలితంగా మూడు ,నాలుగు, ఐదు తరగతుల విద్యార్థుల అభ్యసనా స్థాయిలు బాగా దిగజారాయి. నిజానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో చెప్పించవలసిన బోధన, పాఠశాల సహాయకులతో చెప్పించడం ఫలితంగానే, వారిలో అభ్యసన స్థాయిలు బాగా వెనకబడినాయి. అదే సమయంలో, తల్లిదండ్రులు కేవలం ఒకటి,రెండు తరగతుల కోసం ప్రాథమిక పాఠశాలలో చేర్చడం ఇష్టం లేక, వారు ప్రైవేట్ పాఠశాలలకు చేర్పించడం జరిగినది. ఇలాంటి విధానాలు వల్లనే, ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల లేమితో, కళాహీనంగా తయారు అవుతున్నాయి. ప్రస్తుత పాలకులు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన జీవో 117రద్దుచేయటంలో భాగంగా, ప్రాథమికంగా కొన్ని నిబంధనలు తయారు చేసి ,అధికారుల ద్వారా క్షేత్రస్థాయి అభిప్రాయం కోరారు. అభిప్రాయం కోరటం మంచిదే. కానీ ప్రాథమికంగా ఇచ్చినటువంటి నిబంధనలో,అనేక నిబంధనలు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంఅవుటకు సహకరించేటట్లు లేవు. ప్రాథమిక నిబంధనలు ప్రకారమే, కొత్త పాఠశాలలు రూపుదిద్దితే ,గత పాలకుల నిర్ణయాలకు,ఈ పాలకుల నిర్ణయాలకు పెద్దగా తేడా ఉండదు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావు. కనుక ప్రాథమిక నిబంధనలు మార్చవలసిన అవసరం ఉన్నది.ప్రాథమిక నిబంధనలో, కొత్తగా నాలుగు రకాల పాఠశాలలుగా రూపుదిద్దుతామని ప్రకటించారు.అందులో మొదటిది ఫౌండేషన్ పాఠశాలలు, పాఠశాలలో నర్సరీ, యూకేజీ ఎల్కేజీలతోపాటు, ఒకటి రెండు తరగతులు ఉంచుతున్నారు. ఇందులో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:30 అని ప్రాథమిక నిబంధనలో పేర్కొనడం జరిగినది. రెండోరకం పాఠశాలలు,బేసిక్ ప్రైమరీ పాఠశాలలు. ఇందులో పూర్వ ప్రాథమిక విద్యార్థులతోపాటు ఒకటినుంచి ఐదవ తరగతులవరకు ఉంచుతున్నారు. ఇందులో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20గా నిర్ణయించారు. ఇది ఎంతవరకు సబబు? ఒక పాఠశాలకేమో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:30గా, మరో రకమైన పాఠశాలకు ఏమో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20గా నిర్ణయించడం ఎంత వరకు సబబు? ఇలాంటి విధానాలు వలన వేలాది పాఠశా

**తరిగోపుల నారాయణస్వామి**



లలో ఏకోపాధ్య పాఠశాలలుగా తయారవుతాయి. ఫలితంగా విద్యార్థుల అభ్యసన భారీగా దిగజారుతుంది. కనుక తుది నిబంధనలలో, ఈ రెండు రకాలపాఠశాలల్లో కూడా ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20గా నిబంధనలు ఉంచాలి. అలాగే మూడో రకమైన పాఠశాలలు, మోడల్ ప్రైమరీ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధికారులు, ఈ రకమైన పాఠశాలలను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారు. కానీ ఇందులో కూడా ప్రాథమికంగా ఇచ్చిన నిబంధనలో, కొన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. ముఖ్యంగా ఈపాఠశాలల్లో, ప్రతి గ్రామపంచాయితీకి,కనిష్టంగా ఒకటి, అలాగే విద్యార్థుల సంఖ్యను బట్టి ఎక్కువ సంఖ్యలో కూడా ఏర్పాటు చేస్తామని, ప్రాథమిక నిబంధనలో తెలియజేయడం జరిగినది. ఇది మంచి పరిణామమే. కానీమోడల్ ప్రైమరీపాఠశాలలో, 120మంది విద్యార్థులు ఉంటేనే, ప్రధానోపాధ్యాయుని పోస్టులు మంజూరు చేస్తామని ప్రాథమిక నిబంధనలో ఉంచడంసరికాదు. ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో, ప్రధానోపాధ్యాయుని పోస్టులు మంజూరు చేయవలసిన అవసరం ఉన్నది. నాలుగవ రకమైన పాఠశాలైనటు వంటిఉన్నత పాఠశాలలో, 75మంది విద్యార్థులకు ప్రధానో పాధ్యాయుని పోస్టును వ్యాయామ ఉపాధ్యాయుని నియమిస్తామని తెలపడం హర్షణీయమే. మోడల్ ప్రైమరీ పాఠశాలలో 120మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పోస్టులుఇచ్చి, అదే ఉన్నత పాఠశాలలో, 75 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ మంజూరు చేయడం సరికాదు.మనోవిజ్ఞానశాస్త్రం ప్రకారం, ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడం,ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకన్నా చాలా కష్టమైన పని. అలాంటిది మోడల్ ప్రైమరీ పాఠశాలలలో 120 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ ఇవ్వడం, అదే సమయంలో,ఉన్నత పాఠశాలలో మాత్రం, 75 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుని పోస్టు ఇవ్వడం సమంజసం కాదు. కనుక తుది నిబంధనల లో ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ ఇవ్వడం ఆవశ్యకం. అలాగే,ప్రాథమిక నిబంధనలలో, హై స్కూల్ ప్లస్ పాఠశాలను రద్దుపరిచి ,ఇంటర్మీడియట్ కళాశాలలుగా మార్చారు. ఇది పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు నష్టం చేకూరుస్తుంది. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు 20సంవత్సరాలు పైబడి పనిచేస్తున్నప్పటికీ, కనీసం ఒక స్థాయి పైబడికూడా, ప్రమోషన్ పొందలేకపోతున్నారు. ఈ విధంగా ఇంటర్మీడియట్ కళాశాలగా మార్చడం వలన ,కొంతమంది కలిగే ప్రయోజనం లేకుండా పోతుంది, కనుక వాటిని హైస్కూల్ ప్లస్ పాఠశాలలుగా కొనసాగించి, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చి, అందులో బోధన చేపించవలెను. అలాగే, ప్రాథమికోన్నత పాఠశాలలో తగు మోతాదుల్లో విద్యార్థులు ఉన్నట్లయితే, పాఠశాల సహాయకులను నియమించి, వాటిని కొనసాగించవలసిన అవసరం ఉన్నది. ఇది ప్రస్తుత పాలకులు117 జీవోను రద్దుపరచి అమలుపరిస్తే బాగుంటుంది. ఇక్కడ ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి అంటే, ఈ విధంగా పాఠశాలలను తయారుచేసి ,ఉపాధ్యాయులకు బోధనకు మాత్రమే పరిమితం చేయాలి. అప్పుడే విద్యార్థులకు అభ్యసన ఆశించిన స్థాయిలోఉంటాయి. అదే సమయంలో,విద్యా సంవత్సరానికి ఆటంకం కలగకుండా,ఉపాధ్యాయులకుఆటంకం కలిగించకూడదు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వానికి కావలసిన విద్యార్థుల విద్యా సంబంధమైన సమాచారం బోధనేతర సిబ్బంది ద్వారా మాత్రమే సేకరించాలి. ఉపాధ్యాయులకు నిరంతరం బోధనేతర కార్యక్రమాలు ఇవ్వడం వలన, అంతిమంగా విద్యార్థులకు నష్టం చేకూరుతుంది. ఈ విషయం తెలిసినప్పటికీ, మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులకు నష్టం జరుగుతుంది అనే అభిప్రాయం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకపోవడం ఫలితంగానే, ప్రభుత్వ పాఠశాలలు చాలా బలహీనంగా తయారవుతున్నాయి. ప్రస్తుత పాలకులు, వీటి మీద దృష్టి పెట్టి, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి, విద్యార్థులకు భవిష్యత్తులో పనికివచ్చే కరికులాన్ని పొందుపరిచి,చక్కని బోధనా విధానాలను అమలుపరిచి ,ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కేవలం బోధనకు మాత్రమే స్వేచ్ఛను ఇచ్చి, బ్యూరోక్రసీ అనవసరంగా విద్యవ్యవస్థలో జోక్యం చేసుకోకుండా, స్వతంత్ర వ్యవస్థగా ఉంచగలిగితే, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. కొత్త పాలకులు ఆ విధంగా కృషి చేయాలి. ●

# వంద వసంతాల రైల్వే విద్యుద్దీకరణ

భారతీయ రైల్వేలో విద్యుత్ రైలు మార్గాల శకం ప్రారంభమై వంద వసంతాలు. భారతదేశంలో బొంబాయి వీటి-కుర్లా టెర్మినస్ మధ్య 16రూట్ కి.మీలతో 1925 ఫిబ్రవరి 3న తొలి విద్యుత్ రైలు ప్రప్రథమంగా ప్రారంభమైంది. విద్యుదీకరణ ప్రస్థానానికి ఈ ఏడాది ఫిబ్రవరి 3తో వందేళ్లు అవుతుంది. భారతీయ రైల్వేలో 66, 504 రూట్ కి.మీల మేర రైలు మార్గం ఉండగా ఇప్పటి వరకు 64,547కి.మీలను(97.06శాతం) విద్యుదీకరణ పూర్తి అయ్యింది. మిగిలిన రైలు మార్గాన్ని విద్యుదీకరించే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మనం 21వ శతాబ్దంలో ముందుకు వెళ్తున్న ప్రస్తుత తరుణంలో భారతీయ రైల్వే సైతం 2030నాటికి నికర జీరో కార్బన్ ఉద్గారాల లక్ష్యంతో మెరుగైన వృద్ధి కోసం పర్యావరణ అనుకూల రవాణా నెట్‌వర్క్ వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని గుర్తించి అనేక చర్యలకు శ్రీకారం చుట్టింది. తద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు ఇంధనం అదనపు

**షేక్ అక్బర్ హుస్సేన్**






భారాన్ని తగ్గిస్తోంది. భారతీయ రైల్వేలోని 18రైల్వే జోన్‌లకుగాను,12 రైల్వే జోన్ లలో విద్యుదీకరణ వందశాతం పూర్తి కాగా,మిగిలిన జోన్‌లలో సైతం వంద శాతానికి అతిచేరువలో ఉన్నాయి.

**100శాతం విద్యుదీకరణ పూర్తయిన రైల్వే జోన్‌లు :**సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-2,446కి.మీ,నార్తన్ రైల్వే-7,272కి.మీలు, ఈశాన్య రైల్వే-3,225కి.మీలు, పశ్చిమ మధ్య రైల్వే- 3,129కి.మీలు,నార్త్ సెంట్రల్ రైల్వే-3,286కి.మీలు, తూర్పు తీరరైల్వే-3,017కి.మీలు, సెంట్రల్ రైల్వే-4,002 కి.మీలు,ఈస్టన్ రైల్వే-2,817 కి.మీలు,కొంకణ్ రైల్వే-738 కి.మీలు, మెట్రో రైల్వే-50 కి.మీలు,ఆగ్నేయ రైల్వే-2,753 కి.మీలు,ఈస్ట్ సెంట్రల్ రైల్వే-4,222కి.మీలను వందశాతం విద్యుదీకరించారు. కాగా దక్షిణ మధ్య రైల్వేలో 6,225కి. మీలకుగాను 6,159 కి.మీలను (99శాతం)విద్యుదీకరించారు.

**దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో :** అలాగే తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 6,610రూట్ కి.మీలు ఉండగా,డిసెంబరు 15వరకు 6,181కిలోమీటర్లను విద్యుదీకరించారు. గుంతకల్లు డివిజన్‌లో 1,452కిలోమీటర్లకు గాను 1,431కి.మీలను(99శాతం) విద్యుదీకరణ పూర్తయ్యింది. సికింద్రాబాద్ డివిజన్‌లో 1,612కి.మీలకు గాను 1,546కి.మీలు(96శాతం),విజయవాడ డివిజన్‌లో 1,071గాను 1,024కి.మీలను(96శాతం), గుంటూరు డివిజన్‌లో706కి.మీలకుగాను 678కి.మీలను (96శాతం), హైదరాబాద్ డివిజన్‌లో 783కి.మీలకు గాను 690కి.మీలను (88శాతం),నాందేడ్‌డివిజన్‌లో 986కి.మీలకు గాను 812కి.మీలు(82శాతం)చొప్పున మొత్తం6,610కి.మి 6,181 కి.మీలలో విద్యుత్ రైలు మార్గం పూర్తి చేశారు. ●

# ప్రజావాక్కు



## విధుల పట్ల నిర్లక్ష్యం

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికావార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరో వైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు.ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వం ఇటువంటి వారిని సస్పెన్షన్లతో సరిపెట్టక ఉద్యోగాలనుంచి డిస్మిస్ చేయాలి. ముఖ్యమంత్రి మంత్రులు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పాలనా వ్యవహారాల్లో కఠినంగా ఉండాలి. లేకుంటే ప్రజా విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది.

-జి. రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ప్రజలపై పన్నుల భారం

కొత్త ప్రభుత్వం ఆస్తి పన్నుపై కొత్త నిర్ణయం తీసుకుంది. గతంలో ఆరు నెలలుకు యేడాదికి ఒకసారి చెల్లించే ఆస్తి పన్ను ఇకపై నెలనెలా కట్టాలని ప్రతిపాదించింది. కానీ ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని కూడాపరిగణనలోకి తీసుకోవాలి.పేద, మధ్యతరగతి ప్రజలపైఇదిఎంతో భారం పడుతుంది.చిన్నాచితకా ఆదాయం వారికి ప్రతీనెలా పన్ను వెసులుబాటు కాదు. అదీ కాక మళ్లీ ఈ పన్ను కట్టుటకు మీ సేవలను ఆశ్రయించాలి. దానికి కొంత రుసుము చెల్లించాలి. ప్రతినెలా బిల్లులు పంపడం,వసూలు చేయడం వల్ల సిబ్బందికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఆ బిల్లులు అందుకోవడం దాచుకోవడం ప్రజలకు ఇబ్బంది అవుతుంది. కావునా ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై పునరాలోచించాలి.

-కె.నాగేంద్రకుమార్, హైదరాబాద్

## విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీబిసి మైనారిటీ వికలాంగుల సంక్షేమశాఖ బాలికల గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గురుకులాలలో, హాస్టల్లో తినడానికి నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయడానికిగాను ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్లేట్‌లు, గ్లాసులు సరఫరా చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

## పెరుగుతున్న సైబర్ నేరగాళ్లు

చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఫోన్లు ఉపయోగిస్తున్నారు. ఫోన్లు ఉపయోగిస్తున్న వారిని ఇటీవలకాలంలో స్పామ్ కాల్స్ తెగ విసిగిస్తున్నాయి. అలాగే స్పామ్‌కాల్స్, ఎస్ఎంఎస్‌లతోపాటు ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ పెరుగుతున్నాయి.రకరకాలుగా బయపెట్టి టెలికం యూజర్లను దోచుకుంటున్నారు. ట్రాయ్ పేరుతో కాల్స్ చేస్తూ మీ నెంబర్‌ను బ్లాక్ చేస్తున్నామని బెదరించి 'ఈడి' పేరుతో అందినంత దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కాల్స్‌ను నిరోధించడానికి ఉన్న అవకాశాలను టెలికం సంస్థలు అన్నీ కలిసి ట్రాయ్ ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటే మునుముందు ఎంతో మంది అమాయకులు స్పామ్‌కాల్స్‌కు గురికాకుండా ఉంటారు.

-డి. వెంకటరెడ్డి, బెంగళూరు

## ఆర్థిక వ్యవస్థపై నిరుద్యోగ ప్రభావం

నిరుద్యోగం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్న సమస్య. ఆర్థికవ్యవస్థలు చిన్నాభిన్నమైన దేశాల ఉనికినే ప్రశ్నిస్తున్న సమస్య. జనాభా తక్కువగా ఉన్న ఒకనాటి కాలంలోప్రాథమిక విద్యవరకు చదువుకున్నవారికి కూడా జీతం తక్కువైనా వారిస్థాయికి తగ్గ ఉద్యోగం లభించేది. మహిళలు ఉద్యోగం చేయడం కోసం ముందుకు రాని రోజులవి. ఐదవ తరగతి చదివిన వాళ్లు కూడా వార్డు మెంబర్లుగా, పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లుగా, ఇంకాచిన్నా చితకాఉద్యోగాలు చేసేవారు. అక్షరం ముక్కరాని వాళ్లు కూడా ప్రశాంతంగా పల్లె ప్రాంతాల్లో ఏదో ఒక పనిచేసుకుంటూ బతికేవారు. నాడు ప్రజా సమస్యలే ఏజెండాగా పార్టీలతోపనిలేకుండా ప్రజలందరినీ, తమకుటుంబ సభ్యులుగా భావించే పాలకులుండేవారు. మారిన కాలానికనుగుణంగా విద్యకు ఉన్న ప్రాధాన్యతను అందరూ గుర్తించారు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నది. ఇక్కడ ఉన్న అరబిక్ హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా అపరిశుభ్రంగా తయారైంది. ఈపరిసర ప్రాంతమంతా కుక్కలు, పందుల ఆవాస కేంద్రంగా మారింది.దశాబ్దం గడుసుతన్నా ఉరవకొండ అభివృద్ధిమాత్రం శూన్యం. ఈప్రాంత శాసనసభ్యుడు ఇక్కడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి.

-సాగర్, ఉరవకొండ

# తిరుమల కొండ ప్రక్షాళన జరిగేనా?

అయ్య వచ్చిన అంతే అబ్బవచ్చినా అంతే అనిసామెత. ఇటీవల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువున్న తిరుమలక్షేత్రంలో జరుగుతున్న వ్యవహారాలు సామాన్య భక్త జనకోటికి సంతోషాన్ని కలిగించేలాలేవు.కొండ కచో తిరుమల క్షేత్ర పవిత్రత, ప్రతిష్ఠ మంటకలిసిపోయే విధంగా వ్యవహారాలు సాగడం దురదృష్టకరం. గత కొన్ని నెలలుగా శ్రీవారి క్షేత్రంలో జరగకూడని దుస్సంఘటనలు జరుగుతున్నాయి. ఎవరు ఊహించనివిధంగా హఠాత్తుగా జరిగే దుర్ఘటనలు కొన్ని. అంకిత భావంతో విధులు నిర్వర్తించవలసిన తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు తమ విధులపట్ల పూర్తిగా నిర్లక్ష్యభావంతో ఉదాసీన వైఖరితో ఉండటం వల్ల జరిగే దుర్ఘటనలు మరికొన్ని. భక్తుల ముసుగులో తిరుమల చేరిన ఆకతాయిలు చేసే చేష్టలవల్ల ఇంకొన్ని ఆచారాలు, ధారావాహికంగా వెలువడి తిరుమల ప్రతిష్టకు కళంకం తెచ్చి పెడుతున్నవి. హిందువులే కాదు హైందవేతరులు కూడా పవిత్రంగా భావించేది శ్రీనివాసుడి లడ్డూ ప్రసాదం. అటు వంటి లడ్డు ప్రసాదం తయారీకి జంతువుల కొవ్వు అవశేషాలతో కల్తీచేసిన నెయ్యిని ఉపయోగించారన్న వార్త వెలువడి అఖిలాండ కోటి భక్త జనావళిని భయాందోళనకు గురిచేసింది. అంతేకాదు లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సంచలనాన్ని కలిగించింది కూడా. చివరకు ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని నిజనిర్ధారణకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మొన్నటికి మొన్న వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వారా దర్శనం టోకెన్ల కొరకు కౌంటర్ల వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు తమ విలువైన ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చింది. మరెందరో భక్తులు గాయపడ్డారు. ఈ తొక్కిసలాట పూర్తిగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్లక్ష్య వైఖరి కారణంగా జరిగిందనే ప్రచారం టీటీడీ బోర్డు ప్రతిష్టను దెబ్బతీసింది. ఇటీవలే ఏడుకొండల స్వామి దర్శనానికి కుటుంబంతోపాటు వచ్చిన ఓ చిన్నారి వసతిభవనం రైలింగ్ పైనుంచి జారిపడి మృతి చెందిందనే వార్త కూడా కలవరాన్ని కలిగించింది. అలాగే శ్రీవారి పరకామణిలోనుంచి 100 గ్రాముల బంగారు బిస్కట్ను తస్కరిస్తూ దేవస్థానం తాత్కాలిక ఉద్యోగి సెక్యూరిటీకి దొరికిపోయాడు. ఇలా ఆ ఉద్యోగి దాదాపు 45లక్షలు విలువ చేసి వెండి బంగారు ఆభరణాలను ఇంతవరకు దొంగలించాడట. ఇటీవలే ఇతర రాష్ట్రాల భక్తులకు ప్రత్యేక దర్శనం నకిలీ టోకెన్లు అంటగట్టి ఇద్దరూ టీటీడీ ఉద్యోగులు దొరికిపోయారు. తాజాగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన పర్యాటకుల గుంపు అలిపిరి తనిఖీలను దాటుకొని శ్రీవారి ఆలయం చెంతనఉన్న రామ్ బగీచా వసతిగృహం వెలుపల పలావును కోడిగుడ్డు కూరతో బహిరంగంగా భుజించడం సంచలనాన్ని కలిగించింది. ఈ దురాగతాన్ని చూసిన కొందరు భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ గుంపును అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇంకా భక్తుల ముసుగులో ఉన్న ఆకతాయిలు సోషల్ మీడియాలో వ్యూస్ కోసం నిబంధనలకు విరుద్ధంగా శ్రీవారి మాడవీధులలో రీల్స్ చేయడం విమర్శల దాడి

**రత్నకుమారి**



ప్రారంభమయ్యాక క్షమాపణలు చెప్పడం ఒక ప్రహసనంగా మారుతోంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ కాలంలోనే తిరుమల క్షేత్రంలో ఇటువంటి దుస్సంఘటనలు జరుగుతున్నావనడం సమంజసం కాదు.ఈ అపప్రదను పూర్తిగా కూటమి ప్రభుత్వం, టిటిడి బోర్డుకు ఆపాదించడం సహేతుకం కూడా కాదు. ఇలావిమర్శించడం సమంజసం కాదు. ఇటువంటి దుస్సంఘటనలు ఇతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు, ప్రభుత్వ ముఖ్యనాయకుల అనుచరులే తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులుగా ఉన్నప్పుడు కూడా జరిగాయి. గత విషయాలు మచ్చుకు కొన్ని తిరుమలకు వచ్చే ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులకు ఇచ్చే టికెట్ల వెనుక భాగంలో క్రైస్తవ మత ప్రచారం జరిగేలా టికెట్లను ముద్రించడం జరిగింది. ఏకంగా టీటీడీ వెబ్సైట్లోనే క్రీస్తు బోధనలు ఉన్నట్టు మీడియాలో ప్రచారం జరిగింది. తిరుమల వైభవాన్ని ఏడుకొండలకు కాకుండా రెండు కొండలకు మాత్రమే పరిమితం చేస్తారన్న ప్రచారం జరిగింది. అంతేకాకుండా గత కాలంలో అలిపిరి నడకదారి భక్తులపై మొదటిసారిగా చిరుతపులులు దాడి చేయడం జరిగింది. చిరుతలను ఎదుర్కోవడానికి నడకదారి భక్తులకు అప్పటి టీటీడీ బోర్డు కర్రలను ఇవ్వాలని వింతైన ప్రయత్నం చేసింది. ఏతావాత తేలేదేమిటంటే తిరుమల క్షేత్ర పవిత్రతను మంట కలిపే వ్యవహారాలు అప్పుడు ఇప్పుడు జరుగుతూనే ఉన్నాయి. శ్రీవారి భక్తుల మనోభావాలు గాయపడుతూనే ఉన్నాయి.అయితే ఇలా ఎంతకాలం? ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తిరుమలను ప్రక్షాళన చేయాలని కసరత్తు చేసిన బి.ఆర్ నాయుడుని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధ్యక్షుడిగా ఎంపిక చేసినప్పుడు బి ఆర్ నాయుడు ఎంపిక సరైనదేనని మెజారిటీ ప్రజలు భావించారు. అయితే బిఆర్ నాయుడుశ్యామలరావు కృష్ణార్జునుల వ్యవహరించి పరస్పర సహాయ సహకారాలతో తిరుమల కొండను ప్రక్షాళన చేస్తారని, టీటీడీని గాడిలో పెడతారని ఆశించిన వారికి మాత్రం నిరాశే ఎదురైంది. గతం గతః. ఇకపోతే ప్రస్తుత టీడీపీ బోర్డు కానీ భవిష్యత్తులో ఏర్పాటు కాబోయే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కానీ శ్రీవారి క్షేత్రంలో ఉద్దేశ పూర్వకంగా జరిగే అవకతవకలను పసిగట్టి గట్టిగా అరికట్టే ప్రయత్నంచేయాలి. దీనికి ముందు తిరుమల తిరుపతి పాలకమండలి కానీ టీటీడీ ఉన్నతాధికారుల మధ్య సమన్వయం పెంపొందించుకొని కలియుగదైవం వెంకట చలపతి దేవాలయ ప్రతిష్టను పెంపొందించడానికి ఉమ్మడిగా కృషి చేయాలి.అలిపిరి నుంచి చట్టవ్యతిరేకమైన వస్తువులు కానీ, తిరుమలలో భుజించకూడని ఆహార పదార్థాలు కూడా కానీకొండపైకి రాకుండా సమర్థవంతంగా అడ్డుకోవాలి. టీటీడీ ఉద్యోగ వ్యవస్థలో క్రమశిక్షణను పెంపొందించి అంకితభావంతో తమ విధులను నిర్వర్తించేలా పర్యవేక్షణ చేయాలి. వారికి భక్తుల పట్ల మానవత దృక్పథంతో వ్యవహరించేలా శిక్షణను ఇవ్వాలి. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. దేవ దేవుడికి జరగాల్సిన అభిషేకాలుకానీ, సేవలనుకానీ, ఉత్సవాలను కానీ ఆగమ శాస్త్రానుసారం క్రమబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి. శ్రీవారి ఆస్తులను అక్రమంగా తిని బలిసిన వారి ఆట కట్టించాలి. శ్రీవారికి దేశం నలుమూలలా ఉన్న ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా సమర్థంగా న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి. దేవదేవుడి దర్శనానికి వచ్చే సామాన్యుడికి తగినవసతి కల్పించాలి.ఆకలిని తీర్చడానికి తిరుమల అంతట అన్నప్రసాద కేంద్రాలను విరివిరిగా ఏర్పాటు చేయాలి. టీటీడీబోర్డు సమస్తం విఐపి సేవలకే అంకితం కాకుండా సామాన్యుడి ఇక్కట్లను పరిగణలోకి తీసుకోవాలి. ●

మనవి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

3-2Pg5.qxd:3-2Pg5.qxd 1/1/02 6:55 AM Page 1



# అమెరికా సుంకాలపై చైనా ఆగ్రహం

## డబ్ల్యుటిఒలో సవాల్ చేస్తామని హెచ్చరిక



**బీజింగ్, ఫిబ్రవరి 2:** చైనాపై సుంకాలు విధించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండిపడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ)లో వాషింగ్టన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తామని ఆ శాఖ ఆదివారం ప్రకటించింది. కెనడా, మెక్సికోపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధిస్తూ ట్రంప్ శనివాయం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సుంకాలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. దీనిపై చైనా స్పందిస్తూ అమెరికా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొంది. దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 'అమెరికా తప్పుడు పద్ధతులు అనుసరిస్తోంది. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్యలతో అమెరికా సమస్యలు తీరకపోగా.. సాధారణ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య సహకారాలు దెబ్బతింటాయి. ఈ విషయాన్ని సహేతుక దృష్టితో వాషింగ్టన్ చూడాలి. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారి బెదరించకుండా.. తన దేశంలో ఫెంటనిల్ వంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలి. తప్పుడు పద్ధతులను సరిచేసుకోవాలని అమెరికాను కోరుతున్నాం' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో కోరింది.

అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రధాన ప్రచారాస్త్రాల్లో ఫెంటనిల్ అంశం ఒకటి. ఈ డ్రగ్‌ను తమ దేశంలోకి డంప్ చేస్తోందన్న ఒక్క కారణంతోనే చైనాపై 25 శాతం అదనపు టారీఫ్‌ను విధిస్తానని నాడే ఆయన హెచ్చరించారు. కేంద్ర నాడీ వ్యవస్థపై పనిచేసే ఈ నొప్పి నివారిణి.. హెరాయిన్ కంటే 50 రెట్లు శక్తిమంతమైనదని నిపుణులు చెబుతున్నారు. రెండు మిల్లీ గ్రాముల డోసు కూడా ప్రాణాంతకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి బానిసలుగా మారిన వారు తప్పుడు చీటీలతో ఔషధ దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. దీనిని ఇతర మాదక ద్రవ్యాలతో కలిపి కూడా వాడుతున్నట్లు తెలుస్తోంది.

2022 సంవత్సరంలో ఫెంటనిల్ అధిక డోస్ కారణంగా 1,07,941 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా సిడిసి పేర్కొంది. అంటే సగటున రోజుకు 295 మంది దీని కారణంగా చనిపోతున్నారు. 2023లో ఈ సంఖ్య 1,10,640 ఉండొచ్చని అంచనా వేస్తోంది. 2019లో కొందరు అమెరికా అధికారులు ఈ డ్రగ్‌ను సామూహిక విధ్వంసక ఆయుధంగా వర్గీకరించాలని కోరినట్లు న్యూయార్క్ పోస్టు కొన్ని నెలల కిందట ప్రచురించిన కథనంలో పేర్కొంది.




# ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం

## మార్చి 8న తలా రూ. 2,500 మహిళల ఖాతాల్లో :ప్రధాని మోడీ హామీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బిజెపిదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 8న బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ. 2,500 చొప్పున పడతాయని హామీ ఇచ్చిరు. ఆర్కేపురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోడీ ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు.

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టం చేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్న వారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచిచన తర్వాత నెహ్రూ హయాంలో రూ. 12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ. 12 లక్షల ఆదాయంపై దాదాపు రూ. 10 లక్షల ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తు చేశారు.

పది పన్నెండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభు త్వంలో రూ. 12లక్షలు సంపాదిస్తే రూ. 2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బిజెపి తాజా బడ్జెట్ తర్వాత యేడాదికి రూ. 12 లక్షల సంపాదించే వారు కూడా ఒక్క రూపాయి పన్నుకట్టాల్సిన అవసరంలేదనిప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్తవసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు.



## పెళ్లి వేడుకలో వరుడి డ్యాన్స్.. పెళ్లినే రద్దుచేసిన వధువు తండ్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** పెళ్లిసంబరాల్లో నృత్యాలు, బంధువులుస్నేహితులతో సరదాలు సహజమే. ఇదే విషయంలో ఒక వరుడికి ఊహించని విదంగా షాక్ తగిలింది. పెళ్లి సంబరాల్లో సరదాగా చేసిన నృత్యం ఏకంగా వివాహం రద్దుకు కారణమైంది. ఢిల్లీలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఒక వరుడు తన పెళ్లి ఊరేగింపుతో ఢిల్లీలోని వివాహ వేదిక వద్దకు చేరుకున్నాడు. ఆ సమయంలో ఆతడిస్నేహితులు డ్యాన్స్ చేద్దామంటూ పిలిచారు. ఈ క్రమంలోనే ఛోళీకేపీఛే క్యాహై అనే బాలివుడ్‌పాటకు కాలుకదిపాడు. కానీ ఈ డ్యాన్సే ఆతడిపాలిట ఆశనిపాతమైంది. వరుడి నృత్యం అనుచితంగా ఉందంటూ ఆతడి కాబోయే మామ వెంటనే వేడుకలను నిలిపివేసాడు. పెళ్లిరద్దు చేస్తున్నట్లుప్రకటించాడు. వరుడు తన తీరుతో కుటుంబ విలువలను అవమానించాడని చెప్పినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇదంతా సరదాకోసమే చేశామంటూ ఆతడు వివరణ ఇచ్చేందుకు యత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ పరిణామంతో వధువుసైతం కంట తడిపెట్టుకుంది. ఇపుడు ఈ డ్యాన్స్ వ్యవహారం మొత్తం వైరల్ అవుతోంది. వధువు తండ్రి సరైన నిర్ణయమే తీసుకున్నారని కొందరు వత్తాసు పలికితే అటువంటి పాటలుంటే నేనుకూడా డాన్స్ చేసేవాడినంటూ మరికొందరు పోస్టులు పెట్టారు.

### కాలువలోకి దూసుకు పోయిన పెళ్లి జీపు

# తొమ్మిది మంది మృతి, మరికొందరు గల్లంతు

**చండీగఢ్, ఫిబ్రవరి 2:** రాష్ట్రంలోని ఫతేహాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెండ్లి వేడుక ముగించుకుని తిరిగి వస్తుండగా ఓ జీపు అదుపు తప్పి కాలువలోకి దూసుకుపోయింది. దీనితో 9 మంది మరణించారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. 14 మందితోకూడిన బృందం పంజాబ్‌లోని ఫజిల్కాలో జరిగిన వివాహానికి హాజరై క్రూజర్‌లో తమ స్వస్థలాలకు తిరుగు పయనం అయ్యారు. ఈ క్రమంలో ఫతేహాబాద్‌లోని భాఖాడా కాలువ దాటుతుండగా అదుపు తప్పిన జీపు బ్రిడ్జిపైనుంచి నీళ్లలో పడిపోయింది. దీనితో తొమ్మిది మందిచనిపోయారు. మరో ముగ్గురు గల్లంతుకాగా ఇద్దరు బతికే ఉన్నారని జిల్లా సబ్‌కలెక్టర్ జగదీస్ చంద్ర చెప్పారు. గల్లంతైన వారికోసం ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిముమ్మరంగా గలింపు కొనసాగిస్తున్నారు. మృతుల్లో ఏడాదిన్నర చిన్నారితో పాటుపదేళ్ల బాలిక, ఒక మహిళ కూడా ఉన్నారు. కాలువలోనీటిప్రవాహం తకునకవైతే గాలింపు సులభమవుతుందని దీనికోసం నీటిపారుదలశాఖ అధికారులను సంప్రదించనున్నట్లు తెలిపారు.



### అదుపు తప్పి లోయలో పడిపోయిన బస్సు

# ఏడుగురు మృతి, 15 మందికి గాయాలు



**డాంగ్,(గుజరాత్), ఫిబ్రవరి 2:** రాష్ట్రంలోని డాంగ్ జిల్లాలోని సపుతర హిల్‌స్టేషన్‌పరిధిలోజరిగిన ఘోరరోడ్డుప్రమాదంలో ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలోకిపడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురుప్రాణాలు కోల్పోగా 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం తెల్వఆరుజామున 5.30 గంటలకు బస్సు అదుపు తప్పి 200 అడుగులలోయలోకి దూసుకుపోయింది. బ్రేకులు ఫెయిల్ కావడంవల్లనే బస్సు అదుపు తప్పి లోయలో పడిందనిపోలీసులు తెలిపారు. ప్రమాదంలో డ్రైవర్‌సహా ఏడుగురు చనిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు యాత్రీకులు మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్‌నుంచి గుజరాత్‌లోని ద్వారకకు వస్తుండగా ఈ ప్రమాదంజరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితులంతా మధ్యప్రదేశ్‌లోని గుణ, శివపురి, అశోక్‌నగర్‌జిల్లాలకు చెందినవారని డాంగ్‌జిల్లా కలెక్టర్ మహేశ్‌పటేల్ తెలిపారు. వారంతా 2025 డిసెంబరు 23న మనదేశంలోని వివిధ రాష్ట్రాల్లోగల పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు నాలుగు వేర్వేరు బస్సుల్లో బయలుదేరారని చెప్పారు. వాటిలో ఒక బస్సు అదుపుతప్పి లోయలోపడిపోయింది. బ్రేక్‌ఫెయిల్యూర్‌వల్లనే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

# ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఇయల్ జమీర్

**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 2:** ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ఈ మేరకు దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. 'ఇజ్రాయెల్ ఆర్మీ తదుపరి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి కాట్జ్‌లు సంయుక్తంగా ఆయనను ఎంపిక చేశారు' అని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. 2023 అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడుల్లో టెల్‌అవీవ్ పౌరులు 1,200 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మిలిటెంట్ సంస్థ దాడిని నిరోధించడంలో భద్రతా వైఫల్యానికి బాధ్యత వహిస్తూ.. ఇజ్రాయెల్ సైన్యాధిపతి (చీఫ్ ఆఫ్ స్టాఫ్) లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హాలేవీ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. మార్చి 6న తాను బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ తన కొత్త సైన్యాధిపతిని ప్రకటించింది. ఈ సందర్భంగా హాలేవీ నూతన సైన్యాధిపతి ఇయల్‌కు అభినందనలు తెలిపారు.



**ఎవరీ ఇయల్ జమీర్..** ఇజ్రాయెల్ సైన్యంలో 28 యేళ్లు పనిచేసిన అనుభవం జీమర్‌కు ఉంది. 2018 నుంచి 2021 వరకు మిలిటరీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిన కమాండర్లకు సైతం ఆయన నాయకత్వం వహించారు. ఈ విభాగం గాజా సరిహద్దు సహా సైనిక కార్యకలాపాలు, రక్షణకు బాధ్యతలను పర్యవేక్షిస్తోంది. జమీర్ గతంలో నతన్యాహుకు సైనిక కార్యదర్శిగానూ విధులు నిర్వర్తించారు.

# రోహిత్ చోప్రాపై ట్రంప్ సర్కారు వేటు

## బైడెన్ హయాంలో వినియోగదారుల రక్షణ బ్యూరో డైరెక్టర్



**పామ్ బీచ్, ఫిబ్రవరి 2:** వినియోగదారుల ఆర్థిక రక్షణ బ్యూరో డైరెక్టర్‌గా బైడెన్ హయాంలో నియమితుడైన భారత సంతతి అధికారి రోహిత్ చోప్రాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేటు వేశారు. క్రెడిట్ రిపోర్టుల నుంచి వైద్య రుణాలను తొలగించడం వంటి సంస్కరణలను డెమోక్రటిక్ ప్రభుత్వంలో చోప్రా హయాంలో తీసుకొచ్చారు. ఇంతకాలం తమ ఆలోచనలు, అనుభవాలు పంచుకున్న వారందరికీ రోహిత్ చోప్రా తన సామాజిక మాధ్యమ పోస్టులో ధన్యవాదాలు తెలిపారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడు చోప్రాను ఫెడరల్ ట్రేడ్ కమిషన్ డెమోక్రటిక్ సభ్యుడిగా ఎంచుకున్నారు. తాజాగా ట్రంప్ విధానాలకు అనుగుణంగా అనుగుణంగా పని చేసేందుకూ చోప్రా నేతృత్వంలోని బ్యూరో సిద్ధమైనా.. అంతలోనే ఆయనను తొలగిస్తున్నట్లు ఇ మెయిల్ అందింది.

# బాబా రామ్‌దేవ్‌పై అరెస్టు వారంటు

**పాలక్కడ్(కేరళ), ఫిబ్రవరి 2:** యోగా గురువు బాబా రామ్‌దేవ్‌పై కేరళకోర్టు నాన్‌బెయిలబుల్ అరెస్టు వారంట్ జారీచేసింది. బాబా రాందేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండి ఆచార్య బాలకృష్ణపైనా వారంట్ జారీచేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలనుప్రచారం చేసారన్న ఆరోపణలువచ్చాయి. ఇందుకు సంబంధించి కేరళ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వారిద్దరిపైనా కేసునమోదుచేసారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కడ్‌కోర్టు బాబా రాందేవ్‌కు ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది. ఈనెల ఒకటవ తేదీ విచారణకు స్వయంగా హాజరుకవాలని ఆదేశించింది. అయితే శనివారం జరిగిన విచారణకు ఇద్దరూ హాజరుకాకపోవడంతో వారిపై నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఈకేసును ఈనెల 15న విచారిస్తామని చెపుతూ వాయిదావేసింది. కాగా పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వంగతంలోనే వేటువేసింది. ఆ ఉత్పత్తులకు సంబంధించి ప్రసారమాధ్యమాల్లో విడుదలచేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంటూ వాటి తయారీ లైసెన్స్‌ను రద్దు చేసింది.



# మహాకుంభమేళాలో రిలయెన్స్ 'తీర్థయాత్రిసేవ'!

**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 2:** మహా కుంభమేళాలో కార్పొరేట్ దిగ్గజం రిలయన్స్ యాత్రికుల కోసం పలు సేవాకార్యక్రమాలు చేపట్టింది. త్రివేణి సంగగమ ఉన్న ప్రయాగ్‌రాజ్‌లో ఆ సంస్థ వాలంటీర్లు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రిలయన్స్ 'వి కేర్' ఫిలాసఫీ కింద వీటిని మొదలుపెట్టింది. తీర్థయాత్రికులకు సేవ చేస్తే భగవంతుడి ఆశీర్వాదం లభిస్తుందని చెబుతారు. ఆధ్యాత్మిక యాత్రకు వచ్చే యానరతికులకు మా సేవలు ఉంటాయి. మహా కుంభమేళా జీవితకాల అవకాశం. అక్కడకు వచ్చే లక్షల మంది భక్తుల ఆరోగ్యం, సంక్షేమం, రక్షణకు సహాయపడే అవకాశం లభించింది అని రిలయన్స్ డైరెక్టర్ అనంత్ అంబానీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కార్పొరేట్ దిగ్గజం కుంభమేళాలో అన్నసేవ పేరిట భక్తులకు ఆహారం అందిస్తోంది.



దీంతోపాటు వైద్యసేవల కింద ఒపిడి, డెంటల్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చింది. మహిళలకు అవసరమైన చికిత్సలను సిద్ధంగా ఉంచింది. ప్రయాగ్‌రాజ్ నుంచి సంగమ్ ప్రదేశానికి భక్తులు ప్రయాణించడానికి వీలుగా వాహనాలను నడుపుతోంది.

## భర్తతో కిడ్నీ అమ్మించి ప్రియుడితో పరార్!

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 2:** మాయమాటలు చెప్పి ఒక మహిళ తన భర్తతో కిడ్నీని అమ్మించి ఆ డబ్బుతో తన ప్రియుడితో చెక్కేసింది. ఈ ఘటన బెంగాల్‌లోని హౌరా జిల్లాలో చోటుచేసుకుంది. ఒక మహిళ తమ కుమార్తె చదువు వివాహానాకి కావాల్సిన డబ్బుకోసం కిడ్నీ అమ్మాలని తన భర్తకు సూచించింది. అలాచేస్తే తమ కుటుంబానికి ఉన్న ఇబ్బందులు తొలగిపోతాయని నమ్మించింది. భార్య పట్టుబట్టడంతో చేసేదేమీ లేక భర్త తన కిడ్నీని రూ.10 లక్షలకు విక్రయించాడు. దీనితో తమ ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుందని ఆశించాడు. ఆతడి భార్య మాత్రం ఈ సొమ్ము మొత్తం రూ.10 లక్షలు తీసుకుని తనకు ఫేస్‌బుక్‌లో పరిచమం అయిన రవిదాస్ అనే వ్యక్తితో పరారయింది. విషయం తెలుసుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. వారి సాయంతో వీరిద్దరూ ఉన్న ప్రాంతానికి వెళితే ఆమె తన భర్తతో మాట్లాడటానికి నిరాకరించింది. విడాకులిస్తానని హెచ్చరించింది. తనభార్య మాటలు నమ్మి మోసపోయానని ఎలాగైనా తనకు తన పిల్లలకు న్యాయం చేయాలని బాధిత భర్త ఇపుడు పోలీసులకు మొరపెట్టుకున్నాడు.

# మరదలి హత్య కిరాయి కోసం రూ.40 వేల రుణం



**లక్నో, ఫిబ్రవరి 2:** తనతో వివాహేతర సంబందం కొనసాగించిన మరదలు అడ్డుతొలగించుకునేందుకు బావ ఆమెను హత్యచేయాలని కుట్రలుచేసి అందుకోసం ఏకంగా 40 వేలరూపాయలు బ్యాంకురుణం తీసుకున్నాడు. కిల్లర్స్‌కోసం ఈ సొమ్మును పోగుచేసుకుని మరదలిహత్యకోసం ఆసుపత్రి ఉద్యోగి శుభమ్ సాయం కోరాడు. తర్వాత మరో సహచరుడు దీపక్ వీరికి తోడయ్యాడు. రూ.30వేలిస్తే ఆమెను చంపేస్తామన్నారు. దీనితో ఆశిష్ 40 వేల రుణం తీసుకని అడ్వాన్స్‌గా వారికి పదివేలు చెల్లించాడు. మరదలి హత్య తర్వాత మిగతా రూ.20వేలు ఇస్తానని చెప్పాడు. గతనెల 21న ఆశిష్, శుభమ్, దీపక్‌లు కలిసి ఆ మహిళను స్కూటర్‌పై మీరట్‌లోని నానుకాలువవద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై వారు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాతచున్నీతో గొంతునొక్కి మహిళను హత్యచేసి పెట్రోలుపోసి తగులబెట్టారు. మరోవైపు మహిళ మిస్సింగ్‌పై ఆమె కుటుంబం పోలీసులకు ఫిర్యాదుచేసింది. దర్యాప్తులో ఆమె చివరిసారి ఆశిష్, శుభం, దీపక్‌తో కలిసికనిపించినట్లు చెపుతున్నారు. దీనితో ఆశిష్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. నేరం ఒప్పుకోవడంతో పోలీసులు ఆతడిని అరెస్టుచేసారు. మహిళ మృతదేహాన్ని కాల్చిన ప్రదేశంనుంచి ఆధారాలు సేకరించారు. పరారీలో ఉన్న శుభం, దీపక్‌కోసం గాలింపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెళ్లికాకుండానే గర్భం..కళాశాలలో ప్రసవం

## చెత్తకుండీలో పారేసిన 20 యేళ్ల విద్యార్థిని



**తంజావూర్, ఫిబ్రవరి 2:** పెళ్లికాకుండానే ఒక కళాశాల విద్యార్థిని గర్భం దాల్చింది. నెలలు నిండే వరకూ విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త తీసుకుని చివరికి గత వారంలో పురిటినొప్పులు రావడంతో కాలేజి టాయిలెట్‌లోకి వెళ్లి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తర్వాత ఆ బిడ్డను చెత్త కుండీలో పడేసి వచ్చి క్లాస్‌రూమ్‌లో కూర్చుంది. తమిళనాడులోని తంజావూరు జిల్లా కుంబకోణంలో ఈసంఘటన జరిగింది. స్థానికంగా ఒక మహిళా కాలేజిలో చదువుతున్న 20 ఏళ్ల విద్యార్థిని వివాహం కాకుండానే గర్భం దాల్చింది. బయటికి పొక్కకూడదన్న భయంతో ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకుని టాయ్‌లెట్‌లో బిడ్డను కని చెత్తకుండీలో పడేసింది. యూట్యూబ్‌లో చూసి తన బొడ్డు తాడును కత్తిరించుకుంది. అనంతరం శిశువును తీసుకెళ్లి కాలేజి ఆవరణలోని చెత్తకుండీలో పడేసింది. కానీ తీవ్ర రక్తస్రావం కావడంతో కళ్లు తిరిగిపడిపోయింది. గమనించిన కాలేజి అధ్యాపకులు సిబ్బంది ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు ఆమెకు ప్రసవం జరిగిందని చెప్పడంతో షాక్ అయ్యారు. వైద్యులు పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. శిశువును ఏంచేసావని వైద్యులు నిలదీయడంతో చెత్తకుండీలో వేసినట్లు చెప్పింది. కళాశాల సిబ్బందిని అప్రమత్తం చేసి చెత్తకుండీలో ఉన్న శిశువును తీసుకుని ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ తల్లీబిడ్డ ఇద్దరికీ వైద్యులు ట్రీట్‌మెంట్ చేసారు. ఇద్దరూ క్షేమంగా ఉన్నారని చెప్పారు. ఈ అమానవీయ ఘటనపై నాచ్చియార్‌కోయిల్‌స్టేషన్ మహిళా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆమె తన సమీప బంధువుతో ప్రేమలో పడిందని ఫలితంగానే గర్భం దాల్చిందని పోలీసులు తెలిపారు. సమాజానికి భయపడి ఎవరికీ తెలియకుండా ఇద్దరూ జాగ్రత్త పడ్డారని పోలీసులు తెలిపారు. ఆ యువకుడు కూడా మేజరేనని ఆతడు విద్యార్థినితో తనకున్న సంబంధం నిజమేనని ఒప్పుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఆమెను వివాహమాడేందుకు కూడా తాను సిద్దమేనని చెప్పాడు. ఇద్దరూ మేజర్లు కావడంతో ఎలాంటి కేసు నమోదు చేయలేదని పోలీసులు చెప్పారు.

# శివసేన ఎంపి సంజయ్‌రౌత్ కాంగ్రెస్‌లోకి..

## మహారాష్ట్ర మంత్రి నితీశ్ రాణే!



**ముంబయి, ఫిబ్రవరి 2:** శివసేన సీనియర్ నేత సంజయ్‌రౌత్ త్వరలో పార్టీని వీడనున్నారని మహారాష్ట్ర మంత్రి, బిజెపి నేత నితీశ్ రాణే వ్యాఖ్యానించారు. ఆయన కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ మేరకు ఆ పార్టీతో చర్చ లు జరుపుతున్నారని ఆరోపించారు. సంజయ్ రౌత్ రాజ్యసభ పదవి కాలం ముగిసే సమయం ఆసన్నమైంది. ఈసారి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వం లోని శివసేన నుంచి నేతలు విజయం సాధిం చడం కష్టమే. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ 20 స్థానాలు మాత్రమే దక్కించుకోగలిగింది. ఇక పార్టీ భవిష్యత్తు గురించి అర్థం చేసుకున్న సం జయ్‌రౌత్ కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవు తున్నారు. అందుకోసం ఢిల్లీలోని ఓ నాయకుడి తో సంప్రదింపులు జరుపుతున్నారు అని మంత్రి నితీశ్ రాణే ఆరోపించారు. రౌత్ ఇంకా ఎంతకాలం పార్టీలో కొనసాగుతారు? కాంగ్రెస్ చేరేందుకు ఢిల్లీలో చర్చలు జరుపుతున్న నేత గురించి ఉద్ధవ్ పార్టీ సామ్నాలో రాయాలి. సం జయ్‌రౌత్ కూడా తన ఉద్దేశాన్ని అధికారికంగా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ శిండే మధ్య విభేదాలు ఉన్నాయని, ఇది రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఇటీవల సామ్నాలో సంజయ్ పేర్కొన్నారు. శిండే సిఎం పదవి కోసం పోరాడుతున్నారని ఈ విష యంపై ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయంటూ ఆరోపించారు. దీనిపై తాజాగా స్పందించిన మంత్రి నితీశ్‌రాణే ఆరోపణలను ఖం డించారు. సంజయ్‌రౌత్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# బిజెపి గూండాయిజం చేస్తోంది: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఢిల్లీలో రాజకీయం వేడెక్కింది. పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తమ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ బిజెపి గూండాయిజం చేస్తోందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కమలం పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగే ఎన్నికల్లో ఆప్ విజయం దిశగా పయనిస్తోంది. ఇది బిజెపి నాయకులను, ముఖ్యంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను అయోమయానికి, నిరాశకు గురిచేస్తోంది. అందుకే ఆ పార్టీ నేతలు ఆప్ కార్యకర్తలపై బెదిరింపులకు, దాడులకు తెగబడుతున్నారు. ఇలాంటి బెదిరింపులకు మేం భయపడం. ఆ పార్టీకి ఢిల్లీ అభివృద్ధిపై అజెండా లేదు. సిఎం అభ్యర్థి కూడా లేదు. వారికి కేవలం గూండాయిజం మాత్రమే తెలుసు అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రజలంతా ఎన్నికల్లో బిజెపిని ఓడించి బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు కేజ్రీవాల్ ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్‌కు లేఖ రాశారు. తమ పార్టీ కార్యకర్తలపై కమలం పార్టీతో పాటు పోలీసులు పదేపదే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు న్యూఢిల్లీ నియోజకవరానికి స్వతంత్ర్య ఎన్నికల పరిశీలకులను నియమించాలని అభ్యర్థించారు. ఆప్ వాలంటీర్లకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా ఫిబ్రవరి 5న ఢిల్లీలో అసెంబ్లీ జరుగనున్నాయి. ఈన ఫలితాలు వెలుగుపడనున్నాయి.

3-02Pg6exHMNWJQE.qxd:3-02Pg6exHMNWJQE.qxd 1/1/02 8:50 AM Page 1



# సచివాలయ సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫొటో వద్దు: సిఎం

**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థను కార్యచరణను తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. "ఎక్స్" వేదికగా గ్రామ/వార్డు సచివాలయాల క్రమబద్ధీకరణ గురించి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా... చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పనిచేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన వచ్చింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమలు పరిస్తే 15 వేల మంది సెక్రటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు. అదే విధంగా ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే ప్రక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు గ్రామ, వార్డు సచివాలయాలు రియల్‌టైమ్ గవర్నెన్స్ కార్యాలయాలుగా పనిచేయాలని సిఎం సూచించారు. సచివాలయాల పనితీరు అంచనా వేసి వారికి తగిన విధంగా బహుమతి ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి/వార్డు పరిపాలనా కార్యదర్శి సచివాలయ విభాగానికి అధిపతిగా ఉంటారు. సచివాలయాలు నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ అభివృద్ధి, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి, విలువ జోడింపు వంటి వాటికి కేంద్రంగా ఉండాలన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల ద్వారా కార్యనిర్వాహకులకు సాంకేతిక శిక్షణ అందించాలన్నారు. సచివాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించవద్దని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సర్టిఫికెట్లపై ప్రభుత్వ లోగో మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు.

# అభివృద్ధిపై వైఎస్సార్సీపి పనికిరాని ఆరోపణలు

## - పెద్దిరెడ్డి.. దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లు : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

**పుంగనూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసిపి సన్యాసి ఆరోపణలు చేస్తుందని జనసేన రాష్ట్ర పార్టీ చూసి ఓర్వలేక వైసిపి సన్యాసి ఆరోపణలు చేస్తుందని జనసేన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదంర్శి కొణిదల నాగబాబు అన్నారు. ఆదివారం ఆయన చిత్తూరు జిల్లా సోమలలో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. పుంగనూరు ఎమ్మెల్యేగా గెలిచిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్డు అసెంబ్లీకి ఇటు ప్రజలకు ముఖం చూపక దాక్కొని తిరుగుతున్నాడని విమర్శించారు. పెద్దిరెడ్డి చేసిన అక్రమాల చిట్టా ప్రభుత్వం వద్ద ఉందని అడవి భూములు ప్రజల భూములు ప్రభుత్వ భూములు వారి దందాలు అక్రమ సంపాదనలు వంటి విషయాలను పూర్తిగా వెలికి తీసుకువచ్చి తప్పనిసరిగా అవినీతికి పాల్పడిన వారికి శిక్ష పడేలా మెడబెట్టి జైలులోకి తోసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో విద్యాసంస్కరణలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు అనేక సమస్యల పరిష్కారం ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి నెలలోనే పేదలకు ఇచ్చే పెన్షన్ రూ. 4 వేలకు పెంచిందని గుర్తు చేశారు. ఆర్థిక మద్యం తీవ్రంగా ఉన్న సమయంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని వదల లేదన్నారు. పుంగనూరులో పెద్దిరెడ్డి చేస్తున్నా అరాచకాలు చిట్టాను ఆయన చెప్పారు. పదేళ్లగా హింస దౌర్జన్యాలు అరాచకత్వాలతో అన్ని విధాల నష్టపోయిన పుంగనూరు నియోజకవర్గంలో జనసేన ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా సోమలలో జనసేన పార్టీ నాయకుడు ఎన్. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమల మండలం సురయ్యగారి పల్లెకు చెందిన 300 కుటుంబాలు నాగబాబు సారథ్యంలో జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ప్రశాంతమైన పచ్చుటి నేలలు మనుషులు ఉన్న పుంగనూరు నియోజకవర్గంలో కొందరు ప్రవేశించి దౌర్జన్యం అరాచకత్వం హింసలతో రొచ్చు చేశారన్నారు. ప్రజల ఆస్తులు కాజేసి ప్రభుత్వ స్థలాలు మాయం చేసి వేల కోట్ల రూపాయిల ఆస్తులు కూడపెట్టుకుని రిగ్గింగు దౌర్జన్యాలతో గెలవడం కూడా ఒక గెలుపు కాదన్నారు. యువకుడు ఉత్సాహవంతుడైన వేణుగోపాల్ రెడ్డి సారథ్యంలో పుంగనూరు నియోజకవర్గంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అనేక కార్యక్రమాలను త్వరలో చేపడతామన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో ప్రజలను ఆదుకునేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో రౌడీయిజం గుండాగిరి దౌర్జన్యాలు జరిగితే ఎటువంటి పరిస్థితులను సహించేది లేదని, ఎందుకు పాల్పడిన వారికి జనసేన అప్పటికప్పుడు బుద్ధి చెబుతుందన్నారు. 70 ఏళ్ల కాలంలో పుంగనూరు నియోజకవర్గాన్ని పాలకులు దారుణంగా మోసం చేశారన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఈ నియోజకవర్గానికి వచ్చి ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వేలకోట్ల కాంట్రాక్టు వర్కులు చేసుకుని ప్రజలను మోసం చేశారన్నారు. తన సారథంలో నియోజకవర్గంలో రైతుల ఉన్నతికి తొలి ప్రాధాన్యత ఇస్తానని నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రవేశపెట్టి రైతన్నలను అభ్యుదయ పతంలోకి నడిపిస్తానన్నారు.

కూటమి ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి యువకులకు స్వతంత్ర ఎదుగుదల ఆర్థిక విప్లవాన్ని సాధ్యం చేసి చూపిస్తాను అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు మంచినీరు అంటే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రెండేళ్ల కాలంలో నూరు శాతం అభివృద్ధిని సాధిస్తామన్నారు. రాష్ట్ర టిట్కో చైర్మన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ పుంగనూరు నియోజకవర్గానికి వేణుగోపాల్ రెడ్డి సారథ్యం ఎంతో అద్భుతంగా ఉందన్నారు.

# తొక్కిసలాటపై విచారణ షురూ!

## - భద్రతలో పోలీసు, విజిలెన్స్‌సెక్యూరిటీ వైఫల్యమే

**తిరుపతి,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో జనవరి 8వతేదీ రాత్రి జరిగిన తొక్కిసలాటకు కారణాలపై న్యాయవిచారణ మొదలైంది. ఇందుకోసం ప్రభుత్వం నియమించిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి సిబ్బంది ఆదివారం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్‌లో కొలువుదీరారు. ఇక్కడ నుండి ఇక మొత్తం కార్యకలాపాలు నిర్వహిస్తారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట, ఆరుగురు ప్రాణీలు తీసిందనే విశ్లేషకుల అంచనా. ఇప్పుడు విచారణ అధికారి జస్టిస్‌సత్యనారాయణమూర్తి తిరుపతిలో ఉండటంతో పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలకు జనవరి 8నే తిరుపతికి భక్తులు రమ్మని పిలవడం, భారీగా వచ్చిన భక్తులకు భద్రత కల్పించలేకపోవడం ఎలా ఎక్కడకు దారితీసిందనే కోణంలో విచారణ చేయనున్నారు. బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనంలో, విష్ణునివాసంలో 8వతేదీ రాత్రి తమిళనాడు, కర్నాటక, కేరళ తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు సదుపాయాలు కల్పించలేకపోగా వారిని కట్టడిచేయడంలో విఫలం ఎందుకు అయ్యారనేది దర్యాప్తు సాగనుంది. ఇక పోలీసులు, విజిలెన్స్, బందోబస్తు విధుల్లో నిమగ్నమైన వారికి నోటీసులు జారీచేసే అవకాశం కూడా ఉందనేది తెలుస్తోంది. భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ,

ఈ కారణంతోనే 50మందివరకు భక్తులు తీవ్రంగా గాయపడటం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం జరిగిందనేది సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు బాధితుల వాదన వినిపించారు.

# రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కూటమి ఎంపిలు ఏం చేస్తున్నారు

## - ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రుల జీవ నాడి పోలవరాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతోందని ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ ఆరోపించారు. గతంలో పోలవరం ప్రాజెక్టుపై అప్పటి ఎంపీలను ఏం చేస్తున్నారని ఇప్పటికి డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నించారన్నారు. ఇప్పుడు పార్లమెంటులో కూటమి ఎంపీలే ఎక్కువగా ఉన్నారన్నారు. ఒకప్పుడు పవన్ అడిగినట్లే మేము ఇప్పుడు ఆయనను ప్రశ్నిస్తున్నామన్నారు.. కూటమి ఎంపీలకు సిగ్గు శరం లేదా? కూటమి ఎంపీలు కేంద్రానికి చిడతల భజన చేసుకోండి అంటూ ఘాటు విమర్శలు చేశారు. ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం మరో మారు ఢిల్లీలో తాకట్టు పెట్టారు. ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతోంది. 41.5 ఎత్తులో మీటర్లకు నీటిని పరిమితం చేయడం



అన్యాయం . 155 అడుగులు ఎత్తున నీటి నిల్వ ఉంటేనే ప్రాజెక్టు ప్రయోజనం ఉంటుంది. ఎంపీలంతా ఏం చేస్తున్నారని పవన్ కల్యాణ్ గతంలో ప్రశ్నించారు. పవన్‌ను మేం ఇప్పుడు ప్రశ్నిస్తున్నాం. కూటమి ఎంపీలకు సిగ్గు శరం లేదా? వైఎస్ జగన్ కేంద్ర ఒత్తిడికి తలొంచి ఉంటే 12500 కోట్లు పోలవరానికి ఎప్పుడో వచ్చేవి. కానీ, పోలవరానికి అన్యాయం జరగకూడదని జగన్ ఒప్పుకోలేదు. కేంద్రంలో చంద్రబాబు ప్రభావమేమీ లేదు. కూటమి ఎంపీలు కేంద్రానికి చిడత భజన చేసుకోండి.

# మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

## - ఎన్జీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ రాష్ట్ర శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, అన్నారు. అసోసియేషన్ లో భాగమైన మహిళా ఉద్యోగుల విభాగం కార్యవర్గ సమావేశం ఆదివారం గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీజీఓ హోమ్ లో మహిళా సంఘం అధ్యక్షురాలు నిర్మల కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్జీజీఓ సంఘంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే ప్రదేశాలలో వారికి సంపూర్ణ రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకునేలా సంఘం కృషి చేస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎ. విద్యాసాగర్ ను మహిళా ఉద్యోగులు ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు తమ కుటుంబ జీవితంతో పాటు అసోసియేషన్ కార్యకలాపాలలో సైతం చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర నాయకత్వం ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న నేపథ్యంలో ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని ఉన్నతాధికారులను, మంత్రులను కలిసినప్పుడు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనుభవించిన మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులను

ఒక్కొక్కటిగా అధిగమిస్తా మన్నారు. గతంలో ఒకటో తేదీన జీతాలు వస్తాయో లేదో అని ఆందోళన పడిన ఉద్యోగులు నూతన ప్రభుత్వంలో ఒకటవ తేదీ నాడు జీతాలు అందుకునే పరిస్థితి వచ్చిందన్నారు. చైల్డ్ కేర్ లీవ్ ని అందరు మహిళా ఉద్యోగులు ఉపయోగపడే విధంగా ఉండాలని సమావేశంలో మహిళ ఉద్యోగులు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు.



# రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

## - రేపు ఉదయం నుండి రాత్రి వరకు సప్తవాహన సేవలు
## - సీనియర్ అధికారులు, పోలీసులు సేవకులే

**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథి మంగళవారం రేపు సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30 గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఆరోజు ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు, భక్తులకు సేవలందించేందుకు సీనియర్ అధికారులు, సిబ్బందిని నియమించారు. వీరంతా కలసి సమన్వయంతో భక్తులకు తిరుమలలోని మాఢవీధుల్లో, గ్యాలరీల్లో నిరంతరాయంగా సేవలందిస్తారు. రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై ,సేవలపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మాం, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠచందోలు, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ,విఎస్ఒలు ఎస్టీ విరామ్‌కు మా ర్, సు రేంద్ర, తి రుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు ఆదివారం ఏర్పాట్లు తనిఖీలతో బాటు సేవలందించడంపై సమీక్షించారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారి సేవకులు, టిటిడి ఉద్యోగులకు విధులు కేటాయించారు .భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో అదనపు ఏర్పాట్లు చేశారు. మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు, బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. నేటి నుండి 5వరకు తిరుపతి లోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు.

**-ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** 4వతేదీ ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి చంద్రప్రభవాహనసేవలు నిర్వహిస్తారు.

# దుర్గమ్మకు బంగారు ఆభరణాల కానుక

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి బంగారు ఆభరణాలను విజయవాడకు చెందిన చింతలపట్టి మల్లికార్జునరావు తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం అందించారు. బంగారు సూత్రాలు 2, నాన్‌కోడ్ 1 ను మొత్తం 120 గ్రాముల బరువైన బంగారు ఆభరణాలు డిప్యూటి ఇఒ ఎం రత్నరాజుకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



డిజిపికి దుర్గమ్మవారి జ్ఞాపికనందిస్తున్న దృశ్యం

**- దుర్గమ్మ సేవలో డిజిపి:** దుర్గమ్మవారిని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- శ్రీ పంచమి పర్వదినం నాడు సరస్వతి యాగం:** నేడు శ్రీపంచమి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో సరస్వతియాగం నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా శ్రీమహాసరస్వతి దేవిగా దర్శనమిచ్చే దుర్గమ్మవారి దర్శనంతో పాటు శ్రీ సరస్వతి దేవి యాగంలో వుంచి పూజించిన కలం, శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదాలను ఉచితంగా ఉదయం 6 నుండి సాయంత్రం 7 వరు అందిస్తామని ఇఒ తెలిపారు. విద్యార్థులు ఆయా పాఠశాల మరియు కళాశాలల వారి గుర్తింపుకార్డులను తీసుకుని , యూనిఫాంలో రావాలన్నారు.

**- మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన సేవ:** పవిత్ర మాఘమాసం సందర్భంగా దుర్గమ్మవార్ల ఆలయంలో సూర్యోపాసన సేవలు నిర్వహించారు. అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహించారు. ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 4వ తేదీ రథసప్తమి, 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ధ ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్దశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు నిర్వహిస్తామని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు.

## ఎస్‌టి వర్గీకరణ కోసం

# యానాదుల భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఏప్రిల్ 14న నెల్లూరులో ఎస్టీ వర్గీకరణ కోసం యానాదుల వర్గీకరణ భేటీ నిర్వహిస్తామని యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కెసి పెంచలయ్య తెలిపారు. ఆదివారం విజయవాడలో జరిగిన యానాదుల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న యానాది సంఘ నాయకుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఎస్‌టి వర్గీకరణ కోసం చేసే పోరాటం కోసం రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో గిరిజనుల్లో అధిక సంఖ్యలో వున్న యానాదులు నేటికి అన్ని విధాలుగా వెనుకబడి వున్నారని, సామాజిక న్యాయం దిశగా కూటమి ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలన్నారు. చట్టసభల్లో అవకాశాలు కల్పించడం, నామినేటెడ్ పోస్టులు ఇవ్వడం తదితర హామీలిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు తమ హామీలు అమలు చేయాలన్నారు. యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 8న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎస్టి వర్గీకరణ చేసి యానాదుల డిమాండ్లపై వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఏప్రిల్ 14న నెల్లూరులో జరిగే బహిరంగ సభకు యానాదులంతా హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బాపట్ల బ్రహ్మయ్య, చేవూరు సుబ్బారావు, రావూరి రాజు, చలంచర్ల పెద బ్రహ్మయ్య, కొమరగిరి మాల్యాద్రి, తలపల చెంచు మల్లికార్జున, చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో పలు అంశాలు దేశానికి ప్రోత్సాహకరం

## - కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ)

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:**భ కేంద్ర బడ్జెట్ 2025పై కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ స్పందించింది. బడ్జెట్‌లో చాలా అంశాలు దేశానికి ప్రోత్సాహకంగా ఉందని చైర్మన్ డీవీ రవీంద్రనాథ్ అన్నారు. న్యూ ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు మిడిల్ క్లాస్‌కు ఉపయోగపడుతుందని.. ఇది పెద్ద విప్లవమే అని చెప్పాలన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ. దేశంలో ప్రస్తుత ఆదాయార్జన తదితరంశాలను పరిగణనలోకి తీసుకుని రూ.12 లక్షల వరకూ ఇన్‌కమ్‌ట్యాక్స్ లేకపోవడం చాలా మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. టీడీఎస్ సీనియర్ సిటిజన్స్‌కు 2.5 నుంచి 6 లక్షలకు పెంచారని డీవీ రవీంద్రనాథ్ తెలిపారు. . కేంద్రం రుణభారం కూడా భారీగానే ఉందన్నారు. రుణ భారాన్ని నిలకడగా ఉంచి, ఇతరత్రా భారీ రుణాలను అరికట్టేలా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. తొలిసారి మధ్యతరగతి సమస్యల గురించి బడ్జెట్ కేటాయింపులు ఉండటం ఆహ్వానించదగ్గ పరిణామని వెల్లడించారు. బడ్జెట్ వ్యవసాయ రంగానికి గొప్ప ఊతం ఇచ్చేలా ఉందని సీఐఐ మాజీ చైర్మన్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గ్రామాల్లో మహిళలకు ఉపాది కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భర్‌గా మారేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయిల్ సీడ్స్ ను ప్రోత్సహించేలా చర్యలు ఉన్నాయన్నారు. బిహార్‌లో మఖానా బోర్డు పెట్టాలని నిర్ణయించారని అది మంచి పరిణామమని తెలిపారు. కాటన్ విషయంలో ఇంపోర్టులు తగ్గించి లోకల్‌గా హైఈల్డింగ్ వెరైటీలు తేవాలని మేజర్ ఫండింగ్ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల ఎక్స్‌పోర్టుకు ఐదేళ్ల మిషన్ ఇచ్చారని తెలిపారు. ఈ రంగంలో 60 వేల కోట్ల వరకూ ఎక్స్‌పోర్టు రీచ్ అయ్యే వరకూ ఎంకరేజ్ చేస్తామన్నారని చెప్పారు. కిషాన్ క్రెడిట్ కార్డులకు 3 లక్షల నుంచి 5 లక్షలు వరకూ పెంచారన్నారు. యూరియా దిగుమతిని తగ్గించి ఇక్కడే ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 10 లక్షల వెరైటీలతో జీన్ బ్యాంకు ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. ఇది బయోటెక్నాలజీకి సంభందించి మంచి నిర్ణయమన్నారు. ఎంఎస్ఎంఈ లో రెండు అంశాలను ప్రధానంగా కవర్ చేశారని మాజీ సీఐఐ చైర్మన్ డి.రామకృష్ణ అన్నారు. స్టార్టప్‌కు క్రెడిట్ గ్యారెంటీ స్కీం, లోన్స్ విషయంలో సానుకూలంగా ఉన్నారన్నారు. ఫుట్ వేర్, టాయిస్, ఫుడ్ వంటివి అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో తెస్తామనడం మంచిదే అని చెప్పారు. ఏఐని అగ్రికల్చర్, హెల్త్‌లలో ఎలా అప్లై చేయాలని అనే ప్లాన్ ఉన్నట్టు చెప్పారన్నారు. అయితే ఈ సారి బడ్జెట్ మొత్తంగా కాస్తా డిసప్పాయింట్‌మెంట్ ఉందన్నారు. 40 శాతం యువతకు ఉద్యోగాలు లేవని.. వారికి స్కిల్ పెంచి మెయిన్ స్ట్రీంలోకి తేవాలి అనేది ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్టులు పెంచడంతో పాటు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ పైనా మాట్లాడడం మంచిదే అని రామకృష్ణ పేర్కొన్నారు.

ఆర్థిక వృద్ధిలో కీలకమయిన వ్యవసాయ రంగానికి మంత్రి సీతారామన్ అధిక ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం ధన ధాన్య కృషి యోజన అమలు చేయనున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 70 శాతం మంది అన్నదాతలకు లబ్ధి చేకూరనుంది.

# వైఎస్సార్సీ పనైపోయింది

## - ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పారేపల్లి (డూండీ) రాకేశ్

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ పనైపోయిందని, ఆ పార్టీ నుంచి తలపండిన నాయకులు సైతం బయటకు వెళ్లిపోతున్నారని ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పారేపల్లి (డూండీ) రాకేశ్ అన్నారు. ఏదో ఒక పార్టీలోకి వెళ్లేందుకు మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు వంటివారు ప్రయత్నిస్తున్నారని, వారిని కూటమి పార్టీల్లో ఎవరూ చేర్చుకోరని ఆయన స్పష్టం చేశారు. విజయవాడ విద్యాధరపురంలో మీడియా సమావేశంలో మాట్లాడిన రాకేశ్, వైఎస్సార్సీపీ నేతలపై ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ పాలనలో దేవాలయాలపై దాడులు జరిగితే ఒక్కరినీ పట్టుకున్న పాపానపోలేదని ఆరోపించారు. వెల్లంపల్లి డ్రామాను ప్రజలు పట్టించుకోరని, ఆయనని ఏ పార్టీలో చేర్చుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా తప్పులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించారన్నారు.

# మూడు రోజుల లోపల కరకట్ట దారి సమస్యను పరిష్కరించండి

## ఇఒకు దేవాదాయశాఖ కమిషనర్ దిశా నిర్దేశం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా జటిలంగా ఉన్న సన్నిధివీదిలోని ఓ లాడ్జి, ట్రాపిక్‌కు ఇబ్బంది లేకుండా స్వర్ణముఖి కరకట్ట మీద నుంచి రోడ్డు సమస్యలను, భూసేకరణకు సంబంధించిన అంశాలను మూడు రోజుల లోపల పరిష్కరించాని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ స్థానిక ఇఒ టి.బాపిరెడ్డికి సూచించారు. ఆదివారం కమిషనర్ కుటుంబసభ్యులతో కలసి వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం జరిగిన సమీక్షలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు కలెక్టర్ వెంకటేశ్వరన్ సమక్షంలో సూచించిన సూచనలను అలాగే దీర్ఘకాలంగా నలుగుతున్న సన్నిధివీధిలో మాస్టర్‌ప్లాన్‌కు అడ్డంకిగా ఉన్న లాడ్జి సేకరణలకు సంబంధించి మూడు రోజుల్లో పరిష్కరించి తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా కీలకమైన ౦రెండు శాఖల మంత్రులతో భారీ ఎత్తున సమీక్షా సమావేశాన్ని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు వచ్చారు. రెండు రోజులుగా దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఇక్కడే ఉంటూ ఏర్పాట్లను సమీక్షిస్తూ అంతేకాక మార్పులు చేర్పులను ఆదేశిస్తూ ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లును అభివృద్ధి పనులకు సంబంధించి ఇఒ టి.బాపిరెడ్డి, ఇంజనీరింగ్ అధికారి మురళీధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిలతోసమీక్షించారు.




# అవంతిలో 'ప్రగ్యాన్ 2కె25' మోడల్ పాలీసెట్ నమూనా పరీక్ష

⏭ వివరాలు 8లో..



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు





26
వార్త

సోమవారం 03 ఫిబ్రవరి 2025



## అట్టహాసంగా ముగిసిన

# అరకు చలి ఉత్సవ్

- అదరహో అనిపించిన మూడు రోజుల వేడుకలు
- హుషారు తెప్పించిన అధికారుల స్టెప్పులు, గీతాలాపనలు
- ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు
- మధురానుభూతినిచ్చిన అడ్వెంచర్ స్పోర్ట్స్



**అరకులోయ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :-** గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడేలా , పర్యాటకలను మరింత ఆకర్షించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా

⏭ తరువాయి 8లో..









అరకు చలి ఉత్సవాల్లో అల్లూరి జిల్లా కలెక్టర్,అనకాపల్లి జిల్లా కలెక్టర్...





# వైసీపీ నుంచి జనసేనలోకి..

- మిగతా 8 లో..



ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్

# సంక్షేమానికి కృషి చేస్తా!

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ - అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



⏭ వివరాలు 8లో..



# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త: ఢిల్లీ ఎన్నికలలో ఎన్డీఏ తరఫున ప్రచారం చేయటానికి విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ వెళ్లారు. ఢిల్లీలో తెలుగువారి నివసించే ప్రాంతాలలో ఆయన ప్రచార నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి అత్యధిక స్థానాలు వచ్చేలా తెలుగు ప్రజలు కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే ఆయన అప్పుడప్పుడు ఆటోలలో కూడా వెళ్లి పార్టీ తరఫున ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా ఉండగా ఢిల్లీలో ఎన్డీఏ కూటం నాయకులతో కూడా శ్రీభరత్ సమావేశమై పార్టీ విజయ వ్యూహాలపై చర్చించారు.





⏭ వివరాలు 8లో..

# గెలుపు ఓటములలో క్రీడా స్ఫూర్తి అవసరం

భీమిలి ఎమ్మెల్యే గంటా

# అప్రమత్తతతోనే క్యాన్సర్‌కు కళ్లెం

వాకథాన్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా



⏭ వివరాలు 8లో..




# గురజాడ పేరు ప్రస్తావించడం తప్ప రాష్ట్రానికి ఒరిగింది ఏమిటి?

రాష్ట్ర బడ్జెట్ పై బొత్స సత్యనారాయణ వ్యాఖ్య

- మిగతా 8 లో..

## మత్స్యకారుల వలలకు చిక్కిన

# అరుదైన చేపలు



⏭ వివరాలు 8లో..

# కార్యకర్తలకు అండగా పైలా అభయహస్తం

## లంకవానిపాలెం గ్రామానికి అండగా పైలా

**అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** అనకాపల్లి జిల్లా,మాడుగుల నియోజక వర్గం,కె కోటపాడు మండలం, లంకవాణి పాలెం గ్రామంలో మాడుగుల టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాద రావు నామకరణ వేడుకకు హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన గ్రామంలోని కార్యకర్తలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఆంజనేయ స్వామి గుడికి సమీపంలో గల దుకాణాలను కాలీచేయాలి అంటూ కొంతమంది





స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పి ఎప్పటి నుంచో టీడీపీలో ఉన్న మాపై పిర్యాదులు చేస్తున్నారని తమ గోడును వెళ్ళబుచ్చారు. వారి యొక్క బాధను తెలుసుకున్న పైలా మీకు నేను అండగా ఉంటాను అంటూ అభయమిచ్చారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ప్రజల మనిషని ఇలాంటివి ఆయన సహించరు అని, ఇలాంటి విషయాలు ఏమైనా ఆయన దృష్టికి తీసుకుని వెళ్లి చర్చిస్తామని పైలా వెల్లడించారు. అంతేకాకుండా పార్టీ కోసం ఎంతగానో కష్టపడిన మాజీ

⏭ తరువాయి 8లో..


# పర్యాటక ప్రదేశాలు అభివృద్ధికి పటిష్ట చర్యలు..

చలి అరకు ఉత్సవం మిగిలిన జిల్లాలకు దిశ నిర్దేశం

వచ్చే ఏప్రిల్ లో పెద్ద ఎత్తున పారా గ్లయిడింగ్

పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్

- మిగతా 8 లో..



## అవంతిలో 'ప్రగ్యాన్ 2కె25'
# మోడల్ పాలీసెట్ నమూనా పరీక్ష

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
తగరపువలస అవంతి ఇంజనీరింగ్ పోలిటెక్నిక్ కళాశాలలో 'ప్రగ్యాన్ 2కె25' మోడల్ పాలీసెట్ నమూనా పరీక్షను ఆదివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన వివిధ పాఠశాలల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 10,000 రూపాయలు నగదును, రెండవ బహుమతిగా 7,000 రూపాయలు మూడవ బహుమతిగా 3,500 రూపాయలు నగదును ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ఓపెన్ హౌస్, పాలిటెక్నిక్ విద్యార్థులు తయారు చేసిన సుమారు 50 సాంకేతిక నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సిహెచ్. మురళీకృష్ణ , ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, భీమునిపట్నం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగాలు అనేవి సాంకేతిక రంగంలో పుష్కలంగా ఉన్నాయని, పాలిటెక్నిక్ కోర్స్ చదవడం వలన తొందరగా ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. మరో అతిథి కె. కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఫార్మసీ రంగములో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించడానికి ఇటువంటి పాలీసెట్ నమూనా ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ మోడల్ పాలీ సెట్ నమూనా పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రములను అందించారు.

## ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్
# సంక్షేమానికి కృషి చేస్తా!
### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ - అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
విశాఖ రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్ టెక్నీషియన్స్ నిరంతరం ఒడిదుకులు ఎదుర్కుంటూ అనేక ఇబ్బందులతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు వుంటాయని తెలిపారు .కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు, నూతన కార్యవర్గ కమిటీతో పాటు అధిక సంఖ్య లో కార్యవర్గ సభ్యులు, స్థానిక సి.ఐ సింహాద్రి నాయుడు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములలో క్రీడా స్ఫూర్తి అవసరం : భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
గెలుపు, ఓటములను ఒకేలా తీసుకునే పరిణితిని క్రీడలు అందిస్తాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ లో జరుగుతున్న 18 వ ఆలిండియా సీనియర్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీల్లో విజేతలకు ఆదివారం ఆయన బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడమే విజయంతో సమానమన్నారు. పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడలు, ఉన్నత విలువలు నేర్పించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఒలింపిక్స్, అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించడం ద్వారా అనేక చిన్న దేశాలు ప్రపంచ వ్యాప్తంగా ఉనికి చాటుకుంటున్నాయని, క్రీడలకు అంతటి శక్తి ఉందని వివరించారు. గతంతో పోల్చుకుంటే క్రీడల్లో రాణించే క్రీడాకారులకు ప్రకటించే అవార్డులు, రివార్డుల స్థాయి గణనీయంగా పెరిగిందన్నారు. మాజీ డీజీపీ నండూరి సాంబశివరావు, జీఎస్టీ కమిషనర్ ఎం.ఎన్. నాయక్, డాక్టర్ శాంతారావు, ఊర్మిళ గజపతిరాజు, డాక్టర్ లక్ష్మణరావు, సతీష్, పి.ఎస్.ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి జనసేనలోకి..

**ఎలమంచిలి ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**
జనసేన నాయకుడు పైలా రామనాయుడు ఆధ్వర్యంలో చీమలాపల్లి పంచాయతీ అప్పన్నపాలెం గ్రామానికి చెందిన వైకాపా వార్డ్ మెంబర్లు పైలా తాతబాబు, నాయుడు ,రెడ్డి నాయుడు, 50 మంది కార్యకర్తలకు ఆదివారం అచ్యుతాపురం లోని ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద జనసేన పార్టీలోనికి చేరారు. వీరికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పిన జగన్ వైకాపా నాయకులు మాటతీరు మారలేదన్నారు. వైకాపా ఖాళీ కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి రామదాసు, రవి, లాలం శ్రీను, పవన్, సూకరాజు, శేషు, పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే క్యాన్సర్‌కు కళ్లెం
## వాకథాన్‌లో భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
ఆందోళనకరమైన స్థాయిలో విస్తరిస్తున్న ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా మహాత్మా గాంధీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆర్కే బీచ్ లో జరిగిన వాకథాన్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే అధునాతన వైద్యంతో నివారించవచ్చని సినీ, క్రికెట్, బిజినెస్ సెలబ్రిటీలు పలువురు నిరూపించారని పేర్కొన్నారు. జీవన శైలిని మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 200 జిల్లాల్లో ప్రత్యేక క్యాన్సర్ ఆస్పత్రులు ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర బడ్జెట్ లో ప్రకటించినట్టు చెప్పారు. కార్యక్రమంలో నార్త్ ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు, మహాత్మ గాంధీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఎండీ డాక్టర్ వి.మురళీకృష్ణ, డాక్టర్ పి.వి. సుధాకర్, సినీ నటుడు జోష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ పేరు ప్రస్తావించడం తప్ప రాష్ట్రానికి ఒరిగింది ఏమిటి?
### రాష్ట్ర బడ్జెట్ పై బొత్స సత్యనారాయణ వ్యాఖ్య

**విశాఖపట్నం, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని విధాన మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ విమర్శించారు. బడ్జెట్ సమయంలో గురజాడ పేరు ప్రస్తావించడం తప్ప, ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. బడ్జెట్ ద్వారా ప్రత్యేక ప్రయోజనం ఏమి రాష్ట్రానికి కనిపించలేదు..బడ్జెట్ లో రాష్ట్రానికి ఏమి కేటాయింపులు ప్రజలు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే ప్రజల ఆశలపై కేంద్రం నీళ్లు జల్లిందని ఆయన విమర్శించారు. 12 మంది నితీష్ కుమార్ ఎంపీలు 16 మంది టిడిపి ఎంపీలు సహకారంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని, ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్ర ప్రయోజనం పొందిందని, ఆంధ్ర ప్రదేశ్ కు ఎటువంటి ప్రయోజనం పొందలేదని అని ఆయన అన్నారు. టిడిపి ప్రయోజనాలు వేరు, రాష్ట్ర అవసరాలు వేరు అనేది స్పష్టమైందని బొత్స విమర్శించారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్లు నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తు నిధులు కేటాయించడం బాధాకరమని అన్నారు. పోలవరం ఎత్తు తగ్గించడం వలన ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుతుంది. ఏటువంటి మేధావులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. నాడు నేడులో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవాలని ప్రజలకు నష్టం జరిగేలా చర్యలు ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు.

# మత్స్యకారుల వలలకు చిక్కిన
# అరుదైన చేపలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
విశాఖ సముద్రతీరంలో అరుదైన చేపలు ఆదివారం మత్స్యకారుల వలలకు చిక్కున్నాయి. సాగర్ నగర్ సముద్ర తీరంలో ఆదివారం మత్స్యకారులు వేటకు వెళ్ళినప్పుడు ఈ అరుదైన చేపలు వారి వల్లలకు చిక్కాయి. వీటిలో టేకు చాపలు, జెల్లీ ఫిష్, రెడ్లైన్ ఫిష్, తిమురు వంటి చేపలు ఉన్నాయి. ఈ రకాలకు చెందిన చేపలు ఆహారం కోసం అప్పుడప్పుడు తీరానికి వస్తుంటాయి. ఆదివారం అలా వచ్చి ఇలా మత్స్యకార వలలకు చిక్కాయి. కాగా వీటిలో రెడ్లైన్ ఫిష్ చాలా ప్రమాదమైంది. దీని వెన్నెముకపై ఉన్న ముళ్లు గుచ్చుకున్న వారికి తీవ్రమైన నొప్పి కలిగిస్తుంది. ఒక్కొక్క సమయంలో దీనికి సంబంధించి వైద్యం కూడా చేయాల్సి వస్తుంది.

# "ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారం"
## అందుకున్న సోమేశ్ గురుస్వామి



**ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**
విశాలాక్షినగర్, హనుమంతవాకకు చెందిన శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ ఛైర్మన్ సోమేశ్వర్ గురుస్వామి "ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారం" అందుకున్నారు. తుమ్మల పల్లి కళాక్షేత్రం లో కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారాలు అందజేశారు. ఇందులో భాగంగా భక్త తుకారామ్ రామాలయం ప్రాంగణం హనుమంతవాక జంక్షన్ లో శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ ఛైర్మన్ సోమేశ్వర్ గురుస్వామి కి కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు నిరంతరం అన్నదానం గుర్తించి సంస్థ వారు "ఇండియన్ ఐకాన్ అవార్డు పురస్కారం" ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, శ్రీనివాస్, నాగరాజు, మండలి లక్ష్మణ బాబు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ సేవలు ప్రసంశనీయం



**అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :**
కష్టంలో ఉన్న వారిని ఆదుకోవడం నేటి రోజుల్లో గొప్ప విషయం. ఒక మహిళా పోలీస్ కష్టంలో ఉన్న ఒక వృద్ధురాలికి సకాలంలో పెన్షన్ అందించి మానవత్వం చాటుకుంది. కొత్తూరు పంచాయతీ పరిధిలో దేవీ నగర్ లో ఉంటున్న మళ్ల అప్పారావమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధ పడుతూ సేవలు చేసే వారు లేకపోవడంతో మునగపాక మండలం వాడ్రాపల్లిలో ఉన్న తన కుమారుడు ఇంటికి వెళ్లింది. ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో అక్కడే ఉంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం గ్రహించిన కొత్తూరు సచివాలయం మహిళా పోలీస్ శిరిష తానే స్వయంగా వాడ్రాపల్లి గ్రామం వెళ్లి ఫించన్ అందించింది. మానవత్వంతో శిరీష చేసిన మంచి పనిని పలువురు అభినందిస్తున్నారు.

# అట్టహాసంగా ముగిసిన అరకు చలి ఉత్సవ్



7వపేజీ తరువాయి

అరకులోయలో నిర్వహించిన అరకు చలి ఉత్సవాలు ఆదివారంతో అంగ రంగ రంగ వైభవంగా ముగిశాయి. ఉత్సవాలు ఇటు స్థానికల్లోనూ, అటు పర్యాటకల్లోనూ మధురానుభూతులను నింపి చిరస్థాయిగా నిలిచిపోయాయి. 5 కె రన్, కార్నివాల్, రంగోలి, పెయింటింగ్ పోటీలు, కాఫీ ప్లాంటేషన్ లో ట్రెక్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ టీం కామెడీ, సింగర్ ల గేయాలు , ఫ్యాషన్ షో, స్టాల్స్ ప్రదర్శన ఇలా ఒకటి ఏమిటి మూడు జరిగిన పార్టీ జరిగిన కార్యక్రమాలు అదరహో అనిపించాయి. రోజు వేలాదిగా ప్రజలు అరకు చలి ఉత్సవం వేదిక వద్దకు చేరుకొని కుటుంబాలతో ఆనందంగా గడిపారు. దీనికి తోడు అడ్వెంచర్స్ స్పోర్ట్స్ పారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్, హెలికాప్టర్ రైడ్ స్థానికులు పర్యాటకల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

# పర్యాటక ప్రదేశాలు అభివృద్ధికి పటిష్ట చర్యలు

**అరకులోయ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :-**



పర్యాటక ప్రదేశాలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పటిష్ట చర్యలు చేపడుతుందని పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ పేర్కొన్నారు. ఆదివారం అరకు చలి ఉత్సవం ముగింపు కార్యక్రమం లో వర్చువల్ గా మాట్లాడారు.టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. గత ఐదేళ్ళగా అరకు ఉత్సవాలు నిర్వహించలేదన్నారు. జనవరి 31,నుండి మూడు రోజులపాటు చలి అరకు ఉత్సవం ఘనంగా నిర్వహించారని మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా దిశా నిర్దేశం చేశారని చెప్పారు. వచ్చే ఏడాది పెద్ద ఎత్తున అల్లూరి ట్రైబల్ డెస్టినేషన్ నిర్వహిస్తామని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 9డెస్టినేషన్ లు గుర్తించామని చెప్పారు.అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో 20 పారా గ్లై డింగ్ ఏర్పాటు చేసి క్రాస్ కంట్రీ ఫ్లయింగ్ చేస్తామని చెప్పారు. తాజంగి, జోలా పుట్ ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధి చేస్తామని తెలిపారు. సాంస్కృతిక పర్యావరణాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. చలి అరకు ఉత్సవం లో 300 మందితో మారథాన్,20 మందితో సైకిల్ రైడ్ చేశామని చెప్పారు. ట్రెక్కింగ్ నిర్వహించామని పేర్కొన్నారు. మణిపురి, నాగాలాండ్, కర్నాటక,మధ్యప్రదేశ్ , ఆంధ్ర ప్రదేశ్ లో వివిధ జిల్లాల నుండి కళాకారులు పాల్గొన్నారన్నారు.గిరిజన వంటకాలతో ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2026లో మరింత ఆకర్షించే విధంగా చలి అరకు ఉత్సవంను కన్నుల పండవ గా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణనన్, జాయింట్ కలెక్టర్ డా ఎం.జె.అభిషేక్ గౌడ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్,సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ,, డి ఎఫ్ ఓ సందీప్ రెడ్డి,డి.ఆర్.వో కే.పద్మ లత తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా పైలా అభయహస్తం

7వపేజీ తరువాయి

గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కల దేముడు బాబు గతంలో ఆరోగ్యం భాగోలేక ఆసుపత్రిలో చేరినప్పుడు అతడి పరిస్థితిని తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అతనిని పరామర్శించి వచ్చారు. ఇప్పుడు అతడిని కలిసి ఆరోగ్యం గురించి ఆరాతీసి ధైర్యంగా ఉండమని తనకి ఏ విధమైన సహాయం చేయడానికైనా తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సదరు గ్రామ పార్టీ అధ్యక్షుడు దేముడు బాబు పైలా ప్రసాదరావు తనపై ఇంత అభిమానం చూపించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని,ఇప్పటి వరకూ గ్రామ పార్టీ అధ్యక్షుడిని అయినా నన్ను ఎవరు పరామర్శించలేదు అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేముడు బాబు స్నేహితులైన వేచలపు దొరబాబు,నెక్కల గోపి,దొరబాబు యువసైన్యం సభ్యులు పాల్గొన్నారు

## మానసిక రుగ్మతలకు సహజ యోగ మెడిటేషన్‌తో మంచి పరిష్కారం!



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
ఆధునిక సమాజంలో తీవ్రమైన గజి బిజి జీవితం గడుపుతూ ఒత్తిడికి గురై పలు మానసిక శారీరక సమస్యల భారిన పడిన వారికి సహజ యోగ మెడిటేషన్ వల్ల మంచి మేలు జరుగు తుందని సహజ యోగ మెడిటేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కె.రామకృష్ణ పేర్కొన్నారు. నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన నిర్మలాంజలి ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఒత్తిడితో నిండిన జీవితంలో ప్రశాంతతను మార్గాలలో సహజ యోగ మెడిటేషన్ ముఖ్యమైన దన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ శ్రీరంగరాయ మెడికల్ కాలేజ్ న్యూరో సర్జన్ ప్రొఫెసర్ ఎంవి విజయ్ శేఖర్ మాట్లాడుతూ సహజ యోగ మెడిటేషన్ వల్ల మన శరీరంలో ఉన్న నాడులన్నీ ఉత్తజితమై ఆరోగ్యంగా తయారవుతా యన్నారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ పలు మానసిక సమస్యలను సహజ యోగ మెడిటేషన్ సమర్థ వంతంగా అదుపు చేస్తున్నట్లు పలు పరిశోధనల్లో తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో సహజ యోగ మెడిటేషన్ విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ డి.వి.శివరమేష్, కేజీహెచ్ ఇఎన్టీ ప్రొఫెసర్ బి.అన్నపూర్ణా రావు, బీజేపీ మహిళా నాయకురాలు సుహాసిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత కళాకారులు హృదయానికి హత్తుకునేలా చేసిన పలు ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. సహజ యోగ మెడిటేషన్ లో మధురమైన అనుభూతిని ప్రేక్షకులకు తెలిసినట్లు ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఫెస్టివల్ కార్యక్రమంలో "స్వారంగ్" సంగీత ప్రదర్శన, "కుండలినీ వృత్తాంతము" కథక్ ఒడిస్సీ నాట్యాల జుగల్బందీ నృత్య రూపకము, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అయిన హిందుస్థానీ గాత్ర సంగీతకారుడు కౌశిక్ ఐతల్ మంచి ఆదరణ పొందాయి.

# కాపుల ఐక్యత వర్ధిల్లాలి
### -కాపు సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకుడు కర్రి వెంకటరమణ



**విశాఖపట్నం: ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :**
కాపులందరూ ఐక్యమై ఒకరికొకరు భరోసా కల్పించుకొని కాపు జాతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాపు సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు అక్కయ్యపాలెం బస్ స్టాప్ సమీపంలో గల వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద కాపు సంక్షేమ భరోసా కేంద్రాల సభ్యులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కాపు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్రి వెంకటరమణ మాట్లాడుతూ కాపులు అందరూ ఐక్యతగా ఉంటూ కాపు జాతిలో ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా వెంటనే సహాయం చేసుకోవడమే ఈ కాపు సంక్షేమ భరోసా కేంద్రాల ఉద్దేశమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలను శాసించగల శక్తి మన కాపుజాతికి మాత్రమే ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ కాపు కులంలో పుట్టి మనకి ఎవరైనా ఏమి చేశారని కాకుండా మనం కాపు జాతికి ఏమి చేసామని అన్నది ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కాపు సంక్షేమ భరోసా కేంద్రాల ఏర్పాటు వలన ఇప్పటికే ఉమ్మడి విశాఖ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పలువురికి ఆర్థిక, స్వయం ఉపాధి మార్గాలు చూపించడమే కాకుండా వారికి ఎటువంటి సమస్య వచ్చిన పరిష్కరించి వారికి భరోసాగా నిలుస్తున్నామని అన్నారు. దీనికి ప్రధాన కార్యాలయం రాంబిల్లి మండలం వెంకటాపురం జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముందుగా కాపు సంక్షేమ భరోసా కేంద్రాల బ్రోచర్ ఆవిష్కరించి అనంతరం విశాఖ పశ్చిమ నియోజకవర్గం మహిళా కన్వీనర్ గా కొనదం అమ్మ మణి ను, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ గా నందికోళ్ల సుబ్బయ్యను, విశాఖ ఉత్తర నియోజకవర్గం కన్వీనర్ గా గొర్లె మూలకోటి ని, 90 వార్డు కన్వీనర్ గా బారుకుల జగ్గారావు 91వార్డు కన్వీనర్ గాతోటా రామాంజనేయులు ను, గోపాలపట్నం ఏరియా కన్వీనర్ గా వెలిరెడ్డి శ్రీనివాసరావును నియమించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు ప్రతినిధులు పాల్గొన్నారు.

# లీలా మాధవస్వామి దేవాలయంలో ఘనంగా అన్నదానం



**మాధవధార ఫిబ్రవరి 02, ప్రభాత వార్త**
స్థానిక మాధవధారలో గల శ్రీ లీలా మాధవస్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు సనపల శ్రీనివాసం,సనపల రవీంద్ర కుమార్,సనపల వరహానరసింహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.మాఘమాసం ఆదివారం సందర్భంగా మాధవస్వామి ఆలయం వద్ద వేకువ జాము నుంచే భక్త జనం పోటెత్తారు.ఏటా మాఘమాసంలో ఈ ఆలయంలో ఉత్సవాలు జరగడం సంప్రదాయంగా వస్తోంది.తెల్లవారు జాము నుంచి మాధవధార వద్ద గల జలదారలో స్నానాలు చేసి భక్తులు మాధవ స్వామిని దర్శించుకున్నారు.నగర చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్త జనంతో మాధవధార కొండ ప్రాంతం కోలాహలంగా మారింది.ప్రకృతి సహజ సిద్ధంగా ఎత్తయిన కొండపై ఉన్న ఈ దేవాలయం ఎంతో పవిత్రమైనదని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.అదే విధంగా మొదటి ఆదివారం సందర్భంగా సనపల సత్యనారాయణ దంపతులచే మధ్యాహ్నాం అన్న సమారాధన నిర్వహించారు.ఈ అన్న సమారాధన కార్యక్రమంనకు సుమారు 1000 మంది వరకు భక్తులు విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించారని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ మఘం' అంటే యజ్ఞం.యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించేవారు.మాఘంలో ఎవరికి వారు వీలున్నంతలో నది,చెరువు,వేగంగా ప్రవహించే నీళ్లలో చేసే స్నానాలు శ్రేష్ఠమని పేర్కొంటున్నారు.మాఘ పూర్ణిమ రోజు సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమన్నారు.అదే విధంగా ఫిబ్రవరి 8వ తేది శనివారం నాడు శ్రీ లీలా మాధవస్వామి దేవాలయం ప్రాంగణంలో బీష్మా ఏకాదశి రోజున సాయంత్రం వేద పండితుల చేత మాధవస్వామి కళ్యాణం నిర్వహించనున్నారని,సాయంత్రం నుంచి మాధవధారలో తిరువీధి నిర్వహించన్నున్నారని భక్తులు గమనించాలని కోరారు.

# ముగిసిన 18వ సీఎంఆర్ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్
## హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచులు




**విశాఖపట్నం ఫిబ్రవరి 02, ప్రభాత వార్త**
18 సీఎంఆర్ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్ ఆదివారం ఉదయం ఆఫీసర్ క్లబ్ లో అన్ని కేటగిరీల్లో ఫైనల్స్ మ్యాచులు హెూరాహెూరీగా సాగాయి అంతర్జాతీయ స్థాయి మరిపించేలా క్రీడాకారులు ఆడారు. గెలిచిన వారికి బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం శాసనసభ సభ్యులు గంట శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతి ప్రకారం చేశారు ఆయన మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా సుమారు 35 సంవత్సరాల నుండి 75 సంవత్సరాలు పైబడిన వారు టోర్నమెంట్ లో పాల్గొని ఆడటం ప్రతి ఏడాది ఈ టోర్నమెంట్ జాతి స్థాయిలో రూపొందించడం మరియు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి టాప్ ర్యాంక్ లో ఉన్న క్రీడాకారులు పాల్గొని ఇందులో ఆడటం అనేది ఒక విశేషం అని ఈ టోర్నమెంట్ను ప్రతి ఆదది క్రమం తప్పకుండా ఇంతే బాగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి ఎస్ ఎన్ రాజుకి మరియు టోర్నమెంట్ డైరెక్టర్ కె సతీష్ కు అలాగే ఈ టోర్నమెంట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం అధినేత మావురి వెంకటరమణ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల మంచి అవగాహన ఉందని క్రీడలకు మంచి ప్రోత్సహిస్తుందని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశలో ఇంకా ఇలాంటి ఎన్నో టోర్నమెంట్లో నిర్వహిస్తామని ఇందులో పాల్గొన్న క్రీడాకారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిజిపి సాంబశివరావు ఆఫీసర్స్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ శాంతారావు జీఎస్టీ కమిషనర్ ఎం కె నాయక్ , సుధా గజపతిరాజు, ఊర్మిళ గజపతిరాజు, అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్, సేల్ రాజు పాల్గొన్నారు


# ఘనంగా కళావేదిక వేడుకలు

**విశాఖపట్నం ఫిబ్రవరి 02, ప్రభాత వార్త**



ప్రముఖ సంస్కృతిక సంస్థ కళావేదిక 30 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం విశాలాక్షి నగర్ బీవీకే కాలేజీ కళా మందిరంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా పలువురు మీడియా జర్నలిస్టులకు,స్కేటింగ్ క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.కళావేదిక గౌరవాధ్యక్షుడు కమల్ బైడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య జీ నాగేశ్వర రావు ముఖ్య అతిధిగా,లెండి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కే శివరామ కృష్ణ ప్రత్యేక అతిధిగా హాజరయ్యారు.కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నండూరి రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించామని,అనేకమంది కళాకారులకు అండగా నిలిచామని తెలిపారు.వార్షికోత్సవాల్లో భాగంగా జర్నలిస్టులను,తమిళనాడు లో నిర్వహించిన 62 వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న క్రీడాకారులను సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని దశలవారీగా విశాఖలో మరింతమంది కళాకారులను,జర్నలిస్టులను సత్కరిస్తామని తెలిపారు. ఆచార్య జీ నాగేశ్వర రావు మాట్లాడుతూ చిన్నారులు తమకు వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిన్నారుల్లో ప్రతిభను గుర్తించి సమాజంలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని తల్లితండ్రులకు సూచించారు.విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని చిన్నతనంనుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. గౌరవాధ్యక్షుడు కమల్ బైడ్ మాట్లాడుతూ కళావేదిక ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.అనంతరం సీనియర్ జర్నలిస్టులు కేవీ శర్మ,చిన్ని కృష్ణ,ఆర్ నాగరాజు పట్నాయక్,ఎల్లేశ్వర రావు,సీహెచ్వీఎస్ రామకృష్ణ,వీఎస్ జగన్మోహన్, పైలా దివాకర్,వెంపటి రాజు,వీ వెంకట్,ఆర్ రాజేష్,ఎన్ రమేష్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.చివరిగా స్కేటింగ్ క్రీడాకారులను,కోచ్ లను కూడా సన్మానించి పతకాలు,ప్రశంసాపత్రాలు బహుకరించారు.కళావేదిక సెక్రెటరీ డాక్టర్ బీ రజని వ్యాఖ్యానం ఆద్యంతం ఆహుతులను అలరించింది.ఈ కార్యక్రమంలో కళావేదిక సంయుక్త కార్యదర్శి పీ ఆర్ ఎన్ వెంకట ప్రభు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.చివరిగా అతిధులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు.ఈ సందర్భంగా తమకు జరిపిన సత్కారంపై జర్నలిస్టుల తరపున నాగరాజు పట్నాయక్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోరమాండల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గాజువాక,ఫిబ్రవరి 02,,ప్రభాతవార్త:**
కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో శ్రీహరిపురం గుల్లలపాలెం, సామాజిక భవనం నందు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ వైద్య శిబిరం ను సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్ )రెడ్డిపల్లి శ్రీనివాస రావు జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో, మహిళలు కు, పిల్లలకు, ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో సాధారణ వైద్య నిపుణులు,స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పిల్లలు వైద్య నిపుణులు, కీళ్ళ వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, మానసిక వైద్య నిపుణులు, కాన్సర్ వైద్య నిపుణులు, పోషకహర వైద్య నిపుణులు పాల్గొని ప్రజలు కు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి తగిన మందులు ఉచితం గా అంద చేశారు. అంతే కాకుండా మధుమేహం, రక్త పోటు, ఈసిజీ, సర్వికల్ కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితం గా నిర్వహించడం జరిగింది. అంతే కాకుండా గుల్లలపాలెం నందు, వాటర్ ప్లాంట్ పెట్టుట నిమిత్తం ఒక బోరెవెల్ ను వేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం లో సుమారు 350 మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కోరమాండల్ నుంచి కె శ్రీకాంత్ (సీనియర్ మేనేజర్ -హెచ్ ఆర్ )ఎస్.వెంకటరమణ(డిప్యూటీ మేనేజర్ -సి ఎస్ ఆర్ ), చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉదయ్, సిఎస్ఆర్ ప్రతినిధి ధర్మాల వేణు గోపాల రెడ్డి, గుల్లల పాలెం గ్రామం నుంచి పలపల రఘు,కారాడ రాము, పలపల వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి పూజలు



**అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :**
ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆదివారం వసంత పంచమి పూజలు వేడుకగా నిర్వహించారు. వసంత పంచమి నాడు సరస్వతీ దేవి ని పూజించడం, ఆరోజు అక్షరాభ్యాసాలు చేయడం తెలిసిందే. సరస్వతీ దేవి విగ్రహాలను ప్రతిష్టించిన పాఠశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటిపల్లి మోడల్ స్కూల్ లో సేవా వికాస సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఘనంగా పూజలు నిర్వహించారు.

# ఈ ప్రధానోపాధ్యాయురాలికి హ్యాట్సాఫ్



**అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :**
తాము తీసుకుంటున్న జీతాలకు కొందరు ఉపాధ్యాయులు న్యాయం చేయడంలేదనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో ఒక ప్రధానోపాధ్యాయురాలు రాత్రి సమయాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పర్యవేక్షిస్తుండడం విశేషం. గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ముత్యాల జయ లక్ష్మి గణపర్తి, చూచుకొండ గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇండ్లకు రాత్రి 10 గంటల వరకూ సందర్శించి వారి చదువును పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో ఆమె కొన్ని సూచనలు చేస్తున్నారు. పిల్లల పై ఏటువంటి వత్తిడి లేకుండా పని బారం పెట్టకుండా చూడాలని కోరుతున్నారు. పదవ తరగతి విద్యార్థులకు కీలకమైన దశ అని ఈ తరుణంలో వారిపై ప్రత్యేకమైన దృష్టి సారిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని చెబుతున్నారు. అనంతరం గణపర్తి గ్రామం లో ఒక చోట విద్యార్థులు తో సమావేశం ఏర్పాటు చేసి, ఈ రెండు నెలలు ఏకాగ్రతతో మనసు పట్టి చదవాలని విద్యార్థులకి సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన మంచి దారిలో నడుచుకుంటూ, ఏకాగ్రత తో చదివి, మీరు అందరూ ఈ సారి శతశాతం ఉత్తీర్ణత తో మన గ్రామం తరుపున ఉపాధ్యాయులకు బహుమతి గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కర్రి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'చిత్రకళా ప్రపూర్ణ' బొడ్డేటి సూర్యనారాయణ

## పాలకొల్లులో బిరుదు ప్రదానం



**చోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:**
బొమ్మలతో మన్ననలు పొంది, ఎంతోమందికి బొమ్మలు గీయడం నేర్పించి, భావోద్వేగాలను కాన్వాస్ మీద అద్భుతంగా పలికించి, భాషలు, ప్రాంతాలకు అతీతంగా గుర్తింపు తెచ్చుకుని, చిత్ర కళా రంగానికి ఎనలేని సేవలందిస్తున్న చోడవరం చిత్ర దిగ్గజం బొడ్డేటి సూర్యనారాయణను 'చిత్రకళా ప్రపూర్ణ' బిరుదుతో ఘనంగా సత్కరించింది వపా-బాపు ఆర్ట్ అకాడమీ. తెలుగు చిత్రకళ దిగ్గజాలు వడ్డాది పాపయ్య, బాపు చిత్రకళ సేవానిరతిని భావితరాలకు అందించే లక్ష్యంతో పాలకొల్లులో స్థాపించిన వపా-బాపు ఆర్ట్ అకాడమీ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా సూర్యనారాయణకు బిరుదును ప్రదానం చేశారు. పాలకొల్లులోని లయన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్ వేదికగా జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ముందుగా దక్షిణ భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ చిత్రకారులు వేదిక ప్రాంగణంలో స్పాట్ పెయింటింగ్ వేశారు. సూర్యనారాయణ వేసిన గిరిజన మహిళల చిత్రాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. కొయ్య జయభారత రెడ్డి, అకాడమీ అధ్యక్షులు కొసనా భాస్కరరావు, కార్యదర్శి చెల్లుబోయిన రాము, కోశాధికారి నక్కా వెంకటేశ్వరరావు, సీనియర్ చిత్రకారులు తదితరులు పాల్గొన్నారు. కాగా, 'చిత్రకళా ప్రపూర్ణ' బిరుదును పొందిన సూర్యనారాయణకు చోడవరం చిత్రకారులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ సమాజము రాజు, ఓఆర్ఆర్సి ప్రసాద్, కొండలరావు మాస్టర్, ప్రకాష్ మాస్టర్, టి.వి. రామన్ మాస్టర్, కన్నయ్యశెట్టి తదితరులు ఆయన చిత్రకళా ప్రతిభను కొనియాడారు.

# ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



**చోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
మాఘమాసం శుక్ల పక్షం చవితి పురస్కరించుకొని ఆదివారం చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం మండపంలో ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో గల అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి హెూమాన్ని తిలకించారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



మండలంలోని ఉపమాక క్షేత్రం మాఘమాసం తొలి ఆదివారం సందర్భంగా భక్తులతో కోలాహలంగా మారింది. మాఘమాసంలో ప్రత్యక్ష దైవం సూర్యనారాయణమూర్తికి పూజలు చేసే భక్తుల్లో చాలా మంది ఉపమాక ఆలయానికి వచ్చారు. ముందుగా ఆలయంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఆదిత్య హృదయం పారాయణం చేశారు. పట్టు, పీతాంబరాలతో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోత్రనామాలతో అర్చకులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీచేశారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఎలమంచిలి, ఫిబ్రవరి 02,ప్రభాతవార్త :**
33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ సంబంధించి లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సోమలింగపాలెం, కట్టుపాలెం, రామారాయుడుపాలెం, యలమంచిలి వ్యవసాయ కనెక్షన్ లు, యర్రవరం వ్యవసాయ కనెక్షన్ లు, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్ లు ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ,అవకాశం ఉన్న చోట ఉదయం తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి..!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



కాల కృత్యాల కోసం చెరువులో దిగి మృత్యువాత పడిన సంఘటన..! పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లి మండలం, మానబాలవాణిపాలెం గ్రామానికి చెందిన గొర్ల రమణ (42) కాలక్రుత్యాల కోసం గత నెల 31 తేదీన మధ్యాహ్నం 01:00 గంటలకు ఇంటికి నుండి గ్రామ శివారు చర్చ్ వెనుక వున్నా చెరువు వద్దకు వెళ్లినట్లు రెండు రోజులైనా కనిపించకపోవడంతో తనకోసం వెతికారు. ఆదివారం ఉదయం చెరువు లో మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు సమాచారం కుటుంబ సభ్యులు అందజేశారు. తన భర్త ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెందినట్లు గొర్ల నూకరత్నం పిర్యాదు పేర్కొన్నారని, ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నక్కపల్లి సీఐ కుమారస్వామి ఆదివారం తెలిపారు.

## విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబైన

# సూర్యనారాయణమూర్తి దేవాలయం...





**ఎలమంచిలి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**
పట్టణంలోని గొల్లల కొండపై సూర్యనారాయణమూర్తి ఆలయం విద్యుత్ దీపాలంకరణ తో ముస్తాబయింది. నాలుగో తారీఖు మంగళవారం రథసప్తమి సందర్భంగా తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

# సమాజాభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం: సిఐ అప్పన్న



**( నక్కపల్లి ,ప్రభాతవార్త)**




సమాజ అభివృద్ధిలో పోలీసులతోపాటు పాత్రికేయులు కూడా సహకార అందిస్తే అన్ని విధాలుగా శాంతియుతమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటదని పాయకరావుపేట సీఐ అప్పన్న పిలుపునిచ్చారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (ఏపీయూడబ్ల్యూజే అనుబంధం) పాయకరావుపేట ప్రెస్ క్లబ్ సమావేశం సాయి ప్రియ రిసార్ట్స్ అడ్డరోడ్ నందు ఆదివారం అధ్యక్షులు రాణ ,ప్రధాన కార్యదర్శి సేనాపతి లోవరాజు ల సారధ్యంలో జరిగింది. ఈ సమావేశంలో సీఐ అప్పన్న తో పాటు నక్కపల్లి సిఐ కే. కుమార స్వామి, ఎస్. రాయవరం ,సీఐ ఎల్. రామకృష్ణులు మాట్లాడారు. ప్రజల్లో చట్టం పట్ల అవగాహన పూర్తిస్థాయిలో కలిగించేటట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలోని సహకరించాలని కోరారు. అనంతరం ఏపీఈఎంజేఏ పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ ఛానల్ లో పనిచేస్తున్న పాత్రికేయులు సిఐ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు సిహెచ్ఎల్బి స్వామి, రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్ ,జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రావు, సీనియర్ పాత్రికేయులు గోవిందు, బి. శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, వెలగాలోవరాజు, విష్ణు ,చిట్టిబాబు, అర్జున్, హాయ్ సత్యనారాయణ, మూర్తి ,గణేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

# కాలు జారితే అంతే...

### హాస్టల్ లో విద్యార్థుల ప్రమాదకరమైన ఫీట్లు - గాంధీనగరం హాస్టల్లో టెంట్ లోనే వసతి

### ప్రత్యామ్నాయం లేకుండా మరమ్మతులు చేయడమేంటి?

### దుమ్ము, ధూళి, చలితో బాధలు పడుతున్న విద్యార్థులు

**అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :**





జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో కొన్ని హాస్టల్స్ పరిస్థితి దారుణంగా ఉంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో వార్డెన్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు గాంధీనగర్ లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ హాస్టల్ లో ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, ఇంజనీరింగ్, పీజీ చేస్తున్న విద్యార్థులు 93 మంది ఉన్నారు. వీరంతా కొద్ది రోజులుగా నరకం చూస్తున్నారు. సర్వ శిక్షా అభియాన్ నిధులు రూ 37 లక్షలతో హాస్టల్ మరమ్మతులను చేపడుతున్నారు. హాస్టల్ తలుపులు, కిటికీలు, విద్యుత్, ప్లంబింగ్, మరుగుదొడ్లు ఇలా పలు మరమ్మతులు నిర్వహిస్తున్నారు. మరమ్మతులకు సుమారు మూడు నెలల సమయం పడుతుంది. మరమ్మతు పనులు జరుగుతున్నందున విద్యార్థులను వేరొక భవనంలోకి మార్చి అపుడు పనులు మొదలుపెట్టాలి. మనల్ని ఎవడు అడుగుతారని భావించారేమో హాస్టల్ భవనం పైన టెంట్ లు ఏర్పాటు చేసి అక్కడ విద్యార్థులకు వసతి కల్పించారు. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే పైకి వెళ్లడానికి మెట్లు లేవు. ఒక ఇనుప నిచ్చెన మీదుగా విద్యార్థులు పైకి ఎక్కి దిగుతుంటారు. పొరపాటున కాలు జారి పైనుంచి జారి పడితే ఎవరు బాధ్యులు ? గత 15 రోజులుగా ఈ తంతు జరుగుతున్న ఉన్నతాధికారుల దృష్టికి రాకపోవడం విశేషం. అంటే హాస్టల్స్ పర్యవేక్షణ ఏ రకంగా ఉందో ఈ సంఘటనకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఇదిలా ఉండగా హాస్టల్ మరమత్తులు కారణంగా పూర్తిగా దుమ్ము, ధూళితో హాస్టల్ ఆవరణం అంతా నిండిపోయింది. ఎక్కడ నిల్చున్నా బూడిద ఎగసి పడుతున్నది. అయినా సదరు విద్యార్థులు గత్యంతరం లేక మేడమీద ఏర్పాటు చేసిన టెంట్ ల లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. రాత్రివేళ చలిగాలులు, పగలు దుమ్ము, ధూళి వాయు కాలుష్యంతో పాటు పనులు జరుగుతున్న యంత్రాల శబ్దాలతో శబ్ద కాలుష్యం. ఈ హాస్టల్ చుట్టుపక్కల ప్రజలు విద్యార్థుల అవస్థలు చూసి జాలి పడుతున్నారు తప్ప సంబంధిత అధికారులు స్పందించకపోవడం దారుణమైన విషయంగానే చెప్పాలి.

# కరక క్వారీపై పోలీసు నిఘా ఏర్పాటు

**గొలుగొండ ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**



కరకరంగురాళ్ల క్వారీ పై పోలీస్ మెగా ఏర్పాటు చేసినట్లు గొలుగొండ ఎస్సై పి రామారావు తెలిపారు. క్వారీ చుట్టూ రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ ప్రతిరోజు ఇద్దరు నిర్మించినట్లు తెలియజేశారు. క్వారీ పరిసర ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు, అసలు ఇతరులు ఎవరు తిరగరాదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా క్వారీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్వారీ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని గమనించి హెచ్చరికను పాటించాలని ఈ సందర్భంగా సూచించారు.

# సామ్‌సంగ్ బిస్పోక్ ఏఐవిండ్ ఫ్రీ ఏసీ శ్రేణి విడుదల

**విశాఖపట్నం: ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :**
భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ , ఈరోజు తన బిస్పోక్ ఏఐ విండ్ ఫ్రీ? ఎయిర్ కండీషనర్‌ల 2025 శ్రేణిని విడుద్దాల చేసింది. ఇది అత్యాధునిక ఏఐ సాంకేతికత మరియు ప్రీమియం డిజైన్‌ల కలయిక. ఇంటెలిజెంట్ కూలింగ్, ఎనర్జీ ఎఫిషియెన్సీ మరియు కనెక్టెడ్ లివింగ్‌పై దృష్టి సారించి, కొత్త శ్రేణి 19 మోడల్‌లు భారతీయ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న డిమాండ్‌లను తీరుస్తాయి. ఈ ఎయిర్ కండీషనర్‌లు భారతదేశం యొక్క తీవ్రమైన వేసవికాల సవాళ్లను పరిష్కరించేటప్పుడు సౌకర్యం, సౌలభ్యం మరియు ఆవిష్కరణలను అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడ్డాయి. ఈ శ్రేణి ఏఐ- ఆధారిత ఆవిష్కరణలను వివిధ వాతావరణ పరిస్థితులలో సజావుగా స్వీకరించడానికి, స్థిరమైన సౌలభ్యం మరియు గరిష్ట సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది. విండ్ ఫ్రీ? కూలింగ్ టెక్నాలజీ డైరెక్ట్ డ్రాఫ్ట్‌లను తొలగిస్తుంది, 23,000 మైక్రో హెూల్స్ ద్వారా గాలిని సున్నితంగా వెదజల్లుతుంది, అయితే ఏఐ ఫాస్ట్ %డ% కంఫర్ట్ కూలింగ్ ఫీచర్ ప్రాంగణాన్ని వేగంగా చల్లబరుస్తుంది మరియు స్థిరమైన సౌకర్యం కోసం శక్తి-సమర్థవంతమైన సెట్టింగ్‌లకు తెలివిగా మారుతుంది. ఆధునిక జీవనశైలిని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన ఈ శ్రేణి స్మార్ట్‌థింగ్స్ కనెక్టివిటీని కలిగి ఉంది, రిమోట్ పర్యవేక్షణ కోసం మ్యాప్ వ్యూ మరియు సౌకర్యవంతమైన నియంత్రణ కోసం క్విక్ రిమోట్ వంటి అధునాతన ఫీచర్‌లను అందిస్తోంది.

# లేఔట్ అప్రూవల్ ప్లాన్ మంజూరు కృషికి నీరాజనాలు

**జగదాంబ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మధురవాడ పరదేశి పాలెం డాక్టర్ సదాశివరావు లేఔట్ కు అప్రూవల్ ప్లాన్ మంజూరుకు విశేష కృషి చేసిన విల్లూరి డాక్టర్ చక్రవర్తి, తిరుమల దేవి దంపతులను అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం డాబాగార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అసోసియేషన్ సర్వ సభ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ప్రభాకర్ శర్మ, శ్రీ పి గుప్తా ఈ మేరకు విల్లూరి దంపతుల కృషిని వివరించారు.అనంతరం అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ శర్మ,గుప్తా , ఆ లేఔట్ సీనియర్ సిటిజన్స్ భీమారావు, గంగాధర్,నాగేశ్వరరావు సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విల్లూరి డాక్టర్ చక్రవర్తి లేఔట్ కు అప్రూవల్ ప్లాన్ మంజూరు కోసం తాను చేసిన ప్రయత్నాలు వివరించారు. చివరికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్లానని, చంద్రబాబు ఆదేశాలమేరకు సీఎం పేషీ ఓఎస్డి ద్వారా విశాఖ జిల్లా కలెక్టర్ కు సదరు సమస్య వెంటనే పరిష్కరించాలని సూచించారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి, మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ అథారిటీ మంత్రి చొరవవల్లే తమ సమస్య పరిష్కారమయ్యిందని అందుకు చంద్రబాబు ,నారాయణ ఉడా కమిషనర్, ఉడా చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



**ఆనందపురం, జనవరి 2, ప్రభాతవార్త**
ఆనందపురం మండలంలోని సొంత్యాం పంచాయితి గొంతినవానిపాలెం వద్ద జాతీయరహదారి పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందినట్టు సిఐ చింతా వాసునాయుడు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి గాంధీనగర్ కు చెందిన బయ్యవరపు నూతన్ కుమార్(23) పిఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద గల స్విగ్గి ఇన్ స్టామర్ట్ లో డెలివరీ బోయ్ గా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం పిఎం పాలెం బస్ స్టాప్ వెనుక వైపు గల లివింగ్ లైన్ లో నివాసం ఉంటున్నాడు. ఇదిలా ఉండగా ఇంటికి వెళ్లిన నూతన్ కుమార్ ఆదివారం మోటార్ బైక్ పై మధురవాడ వస్తున్నాడు. అతను గొంతినవానిపాలెం వద్దకు చేరుకునే సరికి గుర్తు తెలియని వాహనం ఢీకొని పరారైంది. ఈ సంఘటనలో నూతన్ కుమార్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. సిఐ వాసునాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. శవాన్ని పోస్టుమార్టం రిపోర్టు నిమిత్తం భీమిలి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# గుడిలోవలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం

**ఆనందపురం, జనవరి 2, ప్రభాతవార్త**



మండలంలోని గుడిలోవ సరస్వతి విద్యావిహార్ లో ఆదివారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సరస్వతి హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి పర్వ దినాన అక్షరాభ్యాసం చేయడం వలన చిన్నారులలో గ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి, ధారణ శక్తి, మేధో శక్తి పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అలరించిన ఫ్రెండ్స్ కామెడీ క్లబ్



**జగదాంబ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**
ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ, హైదరాబాద్ )ప్రతి నెల నిర్వహించే "వినోదాల విందు లో భాగంగా 'స్థానిక ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో అదివారం నిర్వహించారు. ముందుగా హరి హర నృత్య నీకేతన్ డాన్స్ స్కూల్ గురువు అల్లు వెంకట రమణ శిస్యులు అనూష, అనన్య, ప్రదర్శించిన సంప్రదాయక నృత్యాలు అలరించాయి. అనంతరం వడ్డాణం, సెల్ ఫోన్, నూడుల్స్, పెదవి చిట్లింది, తాగుభోతు, కోర్టు సీన్, తదితర లఘు నాటికలు ప్రదర్శించి నవ్వులలో ముంచారు.అతిధులు తిలక్ పట్నాయక్, ఆడిటర్,సన్ మూర్తి, మాల్యాద్రి రిటైర్డ్ జనరల్ మేనేజర్ స్టీల్ ప్లాంట్, చేతుల మీదుగా మెమెంటోలు తో సత్కరించారు. ఈ కార్యక్రమం నిర్వహణ ఎం వి సుబ్రహ్మణ్యం.

# 4న రథసప్తమి వేడుకలు



**జగదాంబ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
అల్లిపురం వెంకటేశ్వర మెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయం ప్రాంగణంలో గల ఉపాలయంలో ఫిబ్రవరి 4వ తేదీన ఉషా ఛాయ పద్మినీ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి అభిషేకములు ప్రత్యేక పూజలుతో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు . స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దర్శన సౌభాగ్యం లభిస్తుందని అన్నారు . భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించమని ధర్మకర్తలు కోరారు .

# ఎంజిసిహేచ్ ఆర్ఐకు ప్రతిష్టాత్మక అవార్డు

## -ఎం డి డాక్టర్ మురళీకృష్ణ వూన



**జగదాంబ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**
మహాత్మా గాంధీ క్యాంసర్ హాస్పిటల్ కు అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా, పేసెంట్ సెంట్రిక్ ఆర్గనైజేషన్ విభాగంలో ప్రతిష్టాత్మక అవార్డు లభించిందని ఎం డి డాక్టర్ మురళీకృష్ణ వూన పేర్కొన్నారు. హెూటల్ మేఘాలయలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రోగి ఆరోగ్యాన్ని ప్రధానంగా తీస్కొని , అత్యుత్తమైన క్యాన్సర్ చికిత్స అందించడంలో బెస్ట్ అవార్డు వచ్చిందని తెలిపారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2025 థీమ్ అనుగుణంగా ఎంజిసిహేచ్ ఆర్ఐ ఆంధ్రప్రదేశ్లో అగ్రగామి క్యాన్సర్ ఆస్పత్రిగా నిలిచింది. ఈ సర్వేలో దక్షిణ భారతదేశంలో 12వ స్థానాన్ని , మెరుగైన సేవలను అందిస్తూ రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా నిరంతరం కృషి చేస్తామని ఎండి డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు.

# 'అపూర్వ' విద్యార్థుల కలయిక



**గాజువాక,ఫిబ్రవరి 02,,ప్రభాతవార్త:**
గాజువాక హైస్కూలు లో 1990-1991 సంవత్సరాల్లో 10వ తరగతి కలసి చదువుకున్న అప్పటి పూర్వ విద్యార్థులు అందరూ ఆదివారం ఉదయం హైస్కూలు మైదానంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ తనతో కలిసి 1991 లో 10వ తరగతి చదువుకున్న స్నేహితులు అందరూ 34 సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒక వాట్స్ గ్రూప్ ఏర్పాటు చేసి ప్రతి రోజూ అందరూ కష్ట సుఖాలను తెలుసుకుంటూ ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ ఉంటున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం పిబ్రవరి నెల మొదటి వారం కలుసుకొని పిక్నిక్ లా జరుపుకుంటామని అన్నారు. అందరూ కలసి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత హౌసీ కబడ్డీ మ్యూజికల్ చైర్ వంటి ఆటలు ఆడుతూ రోజంతా సరదాగా గడుపుతూ ప్రతి ఒక్కరికి గుర్తుగా బహుమతులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సింగ్, టిడిపి నాయకుడు చట్టి గోపి,శ్రీ డిజిటల్ బాలాకుమార్,ఫోటో గ్రాఫర్ మోహన్ , సాఫ్ట్వేర్ కంపెనీ మేనేజర్ కృష్ణారెడ్డి,నూకరాజు,శంకర్,కృష,సతీష్,రబ్బానీ,ఫాతిమా,లక్ష్మీ,తిరుపతి,శ్రీను,శైలజ పాల్గొన్నారు.

# పర్యాటకులలో జోష్ నింపడానికే ట్రెక్కింగ్

## పర్యాటకులు బాధ్యతతో ప్రకృతిని గౌరవించాలి



**అరకులోయ, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త :-** పర్యాటకులలో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, ధైర్యాన్ని నింపటానికి ఏర్పాటుచేసిన ట్రెక్కింగ్ కార్యక్రమంలో పలువురు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. అరకు చలి వత్సవ్ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజైన ఆదివారం ఉదయం సుంకర మెట్ట కాఫీ ట్రయల్ నుండి సుమారు మూడు కిలోమీటర్లు ట్రెక్కింగ్ చేసి పర్యాటకులలో ధైర్యాన్ని ధైర్యాన్ని నింపారు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా మార్చాలన్న జిల్లా కలెక్టర్ ఆశయం మేరకు వారికి కనబడిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. పర్యాటకులు బాధ్యతలు మెలగాలని, ప్రకృతి పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలియజేసే విధంగా ప్రకటి సాగింది. ఈ ట్రెక్కింగ్ కు మధ్యప్రదేశ్ కు చెందిన ఓపి అగర్వాల్ బృందం సపోర్ట్ చేసింది. విశాఖపట్నం జిల్లా జడ్జి ఎం గిరిధర్, డివిజనల్ ఫారెస్ట్ అధికారి సందీప్ రెడ్డి, సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం క్యూరేటర్ పి శంకర్రావు, తదితరుల ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ సజావుగా సాగింది. ట్రెక్కింగ్ లో పాల్గొన్నవారు రకరకాల పక్షుల కూతలు, పలురకాల మొక్కల సువాసనలు, స్వచ్ఛమైన గాలి, వివిధ రకాల మెడిసినల్ ప్లాంట్స్ ఆరోమా ప్రభావాలను అనుభవించామని, ఫోర్ డైమెన్షన్ ఫీల్ పొందామని, ప్రకృతి ఒడిలో మై మర్చిపోయామని ఎంతో పరవశం తో చెప్పారు.

# చలి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా ముగ్గుల పోటీలు



**అరకులోయ, ఫిబ్రవరి 2 ప్రభాకర్ వార్త :-** అరకు చలి ఉత్సవంలో భాగంగా ఆదివారం కానీ గిరిజన మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. పలువురు మహిళా అధికారులు కూడా ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి బి. దేవి, రెండవ బహుమతి ఎల్. మధు శ్రీ, మూడవ బహుమతి వి సునీత సాధించగా మూడేళ్ల చిన్నారి చిన్మయి పోటీలు పాల్గొని అందర్నీ ఆకర్షించడంతో ఆమెకు కన్సోలేషన్ బహుమతిని అందజేశారు. విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించిందని, స్థానికులే కాకుండా పర్యాటకులు కూడా ముగ్గుల పోటీల్లో పాల్గొనడం గొప్ప విషయమని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎఎస్ఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి విభిషేక్, డిఆర్ఓ పద్మలత, మ్యూజియం క్యూరేటర్ మురళి మీజం ఇన్చార్జి మేనేజర్ శారద, పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌ను మరోసారి మోసం చేసిన కేంద్ర సర్కార్



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ లో మరోసారి ద్రోహం చేసిందని, సిపిఎం జిల్లా నాయకులు సోయం.చిన్నబాబు ఆరోపించారు. ఆదివారం రేఖపల్లి జంక్షన్ వద్ద సిపిఎం నాయకులు కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తు,నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు చిన్నబాబు మాట్లాడారు. శనివారం కేంద్రం ఏపికి ప్రకటించిన బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఊసే లేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు ప్రకటించిన కేంద్రం, ప్రాజెక్ట్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను విస్మరించిందన్నారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయానికి సబ్సిడీలు, వెనక బడిన వర్గాలు గిరిజనులు,దళితులకి గిరిజన సబ్ ప్లాన్ జనాభా ప్రతిపాదికన కేటాయింపులు జరగలేదని చిన్నబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యావర్గ సభ్యులు పంకు.సత్తిబాబు, మండల కమిటి సభ్యులు తోడం.రాజు, చీరపు.తాతబాబురెడ్డి, గుండిపూడి.లక్ష్మణరావు, కమ్మచిచ్చు.సత్యనారాయణ, రేఖపల్లి పెసా చట్టం ఉపాధ్యక్షులు సార.పాండురాజు, సిపిఎం సీనియర్ నాయకులు సోడి.మల్లయ్య, చల్లా.హజరత్, వీర్ల. నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక వాస్తవ్యులు వాసు దంపతులు అమ్మవారికి వెండి పాదాలు సమర్పణ



**పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యాదేవత,మన్యాప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గాజువాక వాస్తవ్యులు బి. వాసు దంపతులు అమ్మవారికి కేజీ వెండితో తయారు చేయించిన వెండి పాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు ల చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు వాసు దంపతులు వారి కుటుంబంపై ఉండాలని ఆలయ కమిటీ తరుపున కోరుతూ అమ్మవారికి వెండి పాదాలను అందజేసిన గాజువాక వాస్తవ్యులు లకు ప్రత్యేక కృతజ్ఞతలు కమిటీ తెలియజేసారు.

# నేటి నుండి రెండు గ్రామాల్లో ఆధారసేవలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త** ఈనెల మూడో తేదీ నుండి ఐదో తేదీ వరకూ గడుఓకుర్తి పంచాయితీ దోనెలపాలెం, చీడిపాలెం గ్రామాల్లో ఐటిడిఏ ఆధార్ సేవలు కొనసాగుతాయని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఆధార్ అప్ డేట్, ఫోన్ లింక్, చిరునామా లో తప్పులు అన్ని సేవలు వినియోగించుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు తీసుకొని 10 సం.పూర్తి అయినవారు అప్డేట్ చేసుకోవాలన్నారు. ఆధార్ తో ప్రతీ ఒక్క కార్యక్రమం ముడిపడి ఉందని ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు అన్నారు.

## పదో తరగతి పరీక్షలకు 527 మంది విద్యార్థులు సిద్ధం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త** రాజవొమ్మంగి మండలంలో 11 అన్ని ఉన్నత పాఠశాలల్లో 527 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలను వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారని యం. ఇ. ఓ కె. వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. నాలుగు పరీక్షల కేంద్రాల్లో 212 విద్యార్థులు, 315 మంది విద్యార్థినులు పరీక్షలను వ్రాయాల్సి ఉందన్నారు.



## దోనెలపాలెంలో తాగునీటి చేతిపంపు ఏర్పాటు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త** దొనెలపాలెం గ్రామ దుబారమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం సాకెలుగా త్రాగునీటి చేతిపంపు ను ఏర్పాటుకు పనులు పూర్తి అయ్యాయని సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. ప్రజలు త్రాగునీటి సమస్య నివారణ సాంకేతికంగా ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వివరించారు. సర్పంచ్ కు ప్రజలు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేదారి సింహాచలం, కేదారి చంద్రశేఖర్, మైలపోయిన ప్రసాద్, రెడ్డి వెంకటరమణ, యం. వెంకటరమణ పాల్గొన్నారు.

## సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం...!



**కూనవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** అల్లూరి జిల్లా కూనవరంలో ఆదివారం భద్రాచలం సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ప్రముఖ కిడ్నీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ గీతా పావని, జనరల్ ఫిజీషియన్ ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్ఎస్ పవన్ రెడ్డి రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ గీతా పావని మాట్లాడారు. ప్రారంభ దశలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు సరియైన చికిత్స తీసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే నిరుపేద కుటుంబాలు ఎక్కువ మంది కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. నిరుపేదల సేవే భగవంతుని సేవగా భావించి అందరికి నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. తర్వాత షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ పవన్ రెడ్డి మాట్లాడారు. షుగర్ వ్యాధిగ్రస్తులు సరియైన ఆహార నియమాలు పాటిస్తూ సక్రమంగా డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే షుగర్, బీపీలు నియంత్రణలో ఉంటాయన్నారు. ఇతర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉండవని అన్నారు. తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి ఎడవల్లి భాస్కరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఎడవల్లి కన్యకా పరమేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు, జయ చందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణి చేసారు.

## ఏడుగురాళ్లపల్లిలో దళిత సంక్షేమ సంఘ సమావేశం



**చింతూరు,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త చింతూరు** మండలం ఏడుగురాళ్ల పల్లిలో ఆదివారం దళిత కుటుంబ సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. నాలుగు మండలాలో కమిటీలు ఏర్పాటు చేయాలనీ కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో లాడే శ్రీనివాసరావు, కోశాధికారి గుండెపోగు శ్రీనివాస్, నక్కా రజని కుమార్,మాచర్ల వెంకన్నబాబు,గౌరవ అధ్యక్షులు గ్రామీణ వైద్యులు సాగర్,ఆనంద్,కట్టా వెంకటరమణ, చిదరగడ్డ రమేష్, గంట్ల రమేష్,గడసరి ఎనోజ్,భాగ్యరేఖ, నాగేశ్వరి,కీర్తన మరియు ు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



**పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆదివారం బ్రేక్ దర్శనంలో ఉమ్మడి విశాఖ జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి,జిసిసి మాజీ చైర్మన్ డా.శోభ స్వాతిరాణి లు శ్రీవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ శుఖ సంతోషాలతో ఉండాలని గిరిజన ప్రాంత ప్రజలు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని శ్రీవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరినట్టు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.రాష్ట్రంలో మళ్ళీ వైసిపి అధికారంలోకి తీసుకు వచ్చి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రముఖ్య మంత్రి అయ్యేలా దీవించాలని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కోరినట్టు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

# పోరాడి, పోరాడి... చివరకు మృత్యుఒడి..!

## తుది శ్వాస విడిచిన బ్లడ్ క్యాన్సర్ బాలుడు శ్యాం ప్రకాష్



**కొయ్యూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** బ్లడ్ క్యాన్సర్ బాడినపడి గత కొన్నాళ్లుగా మంచం పట్టి మృత్యువుతో పోరాడిన మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన బ్లడ్ క్యాన్సర్ బాలుడు గోకిరి శ్యాం ప్రకాష్ (14) ఎట్టకేలకు ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. తోటి విద్యార్థులతో ఆడుతూ పాడుతూ గడపాల్సిన బాలుడు శ్యాంప్రకాష్ తల్లిదండ్రులు లేక ఒక అనాధలా మారితే, దానికి తోడు బ్లడ్ క్యాన్సర్ శాపంగా మారింది. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న ఈ బాలుడి ఆలనా పాలన చిన్నాన్న గోకిరి శ్రీను చూసుకుంటూ అష్ట కష్టాలు పడి వైద్యం చేయించేవాడు. ఉన్నత వైద్యానికి ఆర్థిక స్థోమతలేక సతమతమై పోతుండగా 'ఈ బాలుడిని ఆదుకోండి ' అంటూ వార్తలో ప్రచురితమైన కథనానికి పలువురు దాతలు స్పందించి ఇటీవల ఆర్థిక సాయం చేసిన విషయం తెలిసిందే. ఇక రేపో మాపో బాలుడికి వైద్యం చేయించేందుకు దాతలు ప్రయత్నాలు చేస్తుండగా ఈలోగా ఆదివారం మధ్యాహ్నం బాలుడు శ్యాం ప్రకాష్ మృతి చెందడంతో పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# పాడేరు ఘాట్ వంట్ల మామిడి వద్ద వ్యాన్ - బైక్ ఢీ

## కాకినాడకు చెందిన ఒకరు మృతి-పాస్టర్ కు తీవ్ర గాయాలు:



**పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** పాడేరు ఘాట్ రోడ్డు వంట్లమామిడి సమీపంలో వ్యాన్ ఢీ కొన్న ద్విచక్రవాహనం ఈ ప్రమాదంలో కాకినాడ కు చెందిన యువకుడు మృతి చెందగా పాస్టర్ కు తీవ్ర గాయాలు తగిలాయి.వివరాలు ఈ విధంగా ఉన్నాయి. యేసుక్రీస్తు ప్రార్థనల కోసం పాస్టర్ తో కలిసి ఆదివారం అనకాపల్లి జిల్లా పరవాడ నుండి పాడేరు వస్తుండగా ఘాట్ రోడ్డులో ఉన్న వంట్లమామిడి సమీపంలో ఎదురుగా వస్తున్న వ్యాన్ను ద్విచక్ర వాహనదారులు ఢీ కొట్టాడు.దీంతో వాహనం నడుపుతున్న కాకినాడకు చెందిన జయకుమార్ హెల్మెట్ ధరించి ఉన్నా తలకి బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.ద్విచక్ర వాహనం వెనుక ఉన్న పాస్టర్ మోసే కు తీవ్ర గాయాలు తగలడంతో అంబులెన్సు లో అత్యవసర చికిత్సలు నిమిత్తం విశాఖ కే జి హెచ్ కి తరలించారు.ఈ ప్రమాద సంఘటనపై పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చట్టాలను నిర్వీర్యం చేసే వ్యాఖ్యలు చేయడం పాలకులకు తగునా.

## చౌడుపల్లి సర్పంచ్ లలిత, వార్డు సభ్యుడు కరుణానిధి



**చింతపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.** అభివృద్ధి ముసుగులో రాజ్యాంగం కల్పించిన గిరిజన చట్టాలను నిర్వీర్యం చేసి హక్కులను కాలరాయాలని చూడడం పాలకులకు తగదని చౌడుపల్లి సర్పంచ్ గేమ్మెల లలిత, పంచాయతీ వార్డు సభ్యుడు కోరాబు కరుణానిధి అన్నారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా శాసనసభాపతి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆ పంచాయతీ పిసా ఉపాధ్యక్షులు ఎల్ రాజారావు, వి దాసు, వైకాపా సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, జి సింహాచలం, అరడ గంగన్న దొర, ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం వారు మోకాళ్ళపై నిలుచుని నినాదాలతో కూడిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేకంగా 1/70 చట్టం చేసి గిరిజనులకు పలు ప్రత్యేక హక్కులు కల్పిస్తే వాటిని సంరక్షించ వలసిన పాలకులు అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. చట్టాలను సంరక్షించే అత్యున్నత స్థానంలో ఉన్న శాసన సభాపతి గిరిజనుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడాన్ని వారు తప్పు పట్టారు. మన్య ప్రాంతం అభివృద్ధి చెందాలంటే చట్టాలను తొలగించ వలసిన, నిర్వీర్యం చేయవలసిన అవసరం లేదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో తమకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను నిర్వీర్యం చేసి తమ హక్కులను కాలరాయాలని చూస్తే గిరిజనుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ వైస్ చైర్మన్ రాజేష్, వార్డు సభ్యులు, రమణమ్మ, ధనుష్, పీసా కమిటీ కార్యదర్శి జి అప్పారావు, ఆ పార్టీ శ్రేణులు జి కగుపతి, కే బాబురావు, రామారావు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.


# విద్యుత్ దీపాలను సద్వినియోగం చేసుకోండి.

## కిటుముల సర్పంచ్ రమణమ్మ.




**చింతపల్లి ఫిబ్రవరి 2 ప్రభాత వార్త.** విద్యుత్ దీపాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలలోని వీధులలో విద్యుత్ దీప కాంతులు విరజిమ్మాలని కిటముల సర్పంచ్ రమణమ్మ అన్నారు. మండలంలోని కిటుముల పంచాయితీ కేంద్రంలో ఆమె చేతుల మీదుగా విద్యుత్ (వీధి దీపాల) దీపాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను ఆదరించి సర్పంచ్ గా గెలిపించుకున్న పంచాయతీలోని ప్రతి ఒక్కరికి తన సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్కరూ సంక్షేమానికి, ఏ గ్రామము అభివృద్ధికి నోచుకోలేదనే అభిప్రాయం ఎక్కడ వినిపించే అవకాశం లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చుతున్నానన్నారు. ఇందులో భాగంగానే పంచాయతీ పరంగా ప్రతి గ్రామంలో విద్యుత్ దీప కాంతులు విరజిమ్మాలి అనే లక్ష్యంతో విద్యుత్ (వీధి దీపాలు) దీపాలు అందించడం జరుగుతుందన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆ పంచాయతీ వార్డు సభ్యులు, వైకాపా నాయకులు సుర్ల అప్పారావు (బద్రి), గెమ్మెలి వరహాలు నాయుడు, వనుము పాపిడి రాజు (పండు) పాల్గొన్నారు.

# వర్జిన్ మీడియా లిమిటెడ్ ఆధ్వర్యంలో మఠం అనాథ ఆశ్రమం పిల్లలకు రగ్గులు , బకెట్స్ పంపిణీ



**హుకుంపేట ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:-** మండలంలోని మఠం పంచాయితీ లో వర్జిన్ మీడియా లిమిటెడ్ బృందం చెండా అయ్యప్ప ఆధ్వర్యంలో హుకుంపేట మండలం మఠం వనవాసి కళ్యాణ ఆశ్రమంలో వున్న 75 మంది అనాధ పిల్లలకు రగ్గులు, స్నానాలకు బకెట్స్, మగ్గులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్జిన్ మీడియా లిమిటెడ్ ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ సేవలో భాగంగానే హుకుంపేట మండల మఠం ఉన్న వనవాసి కళ్యాణ ఆశ్రమంలో వున్న 75 మంది అనాధ పిల్లలకు మా బృందం సభ్యులు తరుపున ఇవ్వడమైనదని, గతంలో పాడేరు మండల కేంద్రంలో ఉన్న అనాధ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు అలాగే,హుకుంపేట మండలం సన్యాసమ్మా పాలెం గ్రామంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ కూడా చేశామని అన్నారు, మా బృందం సభ్యులు కలిసి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు, మా సంస్థ అల్లూరి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా వున్నామని అన్నారు. ఈ సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనాధ పిల్లలకు రగ్గులు, బకెట్స్, మగ్గులు పంపిణీ చేయడంలో సంతృప్తి ఉందని అన్నారు . మా బృంద సభ్యులు సమిష్టి కృషి తో చేస్తున్నామన్నారు. కాగా చుట్టుపక్క ప్రజలు వర్జిన్ మీడియా లిమిటెడ్ బృందానికి పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వర్జిన్ మీడియా లిమిటెడ్ బృంద సభ్యులు ప్రసాద్, ఈశ్వరావు, అప్పలరాజు, దాలయ్య తో పాటు వనవాసి కళ్యాణ ఆశ్రమం నిర్వాహకులు అచ్చయమ్మ, నిక్కుల సాయి ప్రసాద్,సిద్దేశ్వరరావు, కిల్లో.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ బద్ధంగా గొట్టి పండుగ



**చింతపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.** మండలంలోని చౌడేపల్లి గ్రామంలో గొట్టి పండుగను సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. చౌడు పల్లి పంచాయతీ కేంద్రంలో ఆదివారం ఈ పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి సంక్రాంతి పండుగ అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తులు అంత కలిసి ఈ గొట్టి పండుగ నిర్వహించడం సాంప్రదాయబద్ధంగా వస్తుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముందుగా గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి శ్రీరాముని వారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం గ్రామం సమీపంలో గల మామిడి తోటలో గ్రామానికి సంబంధించి పెద్దలు చిన్నలు కలిసి సమావేశం అవుతారు. ఈ సమావేశంలో ఈ ఏడాది పశువుల కాపరి గ్రామ బారికలను గ్రామ పెద్ద లసమక్షంలో ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా మహిళలు చిన్నలు పెద్దలు సాంప్రదాయ నృత్యాదింశా ఆటలతో సందడి చేస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వచ్చిన అతిథులతో పాటు గ్రామస్తులంతా కలిసి సహపంక్తి భోజనాలను చేస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్రా లలిత, ఎంపీటీసీ మీనా కుమారి, గ్రామ పెద్దలు కోరాబు కరుణానిధి, ఉపాధ్యాయ సంఘం నాయకులు దే పూరి శశి కుమార్, యువి గిరి ,ఉగ్రం రత్న ప్రసాద్, రవి ప్రసాద్ ,శ్రావణ్ ,సునీల్ ,ఓంకార్ ,తిలక్ మాస్టర్, వసపరి చిన్నారావు, దేపూరి మోహన్రావు, బండారు చిట్టిబాబు, కృష్ణ ,పాల్గొన్నారు.

# తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ప్రారంభోత్సవం




**మోతుగూడెం ప్రభాతవార్త పిబ్రవరి:2** సిలేరు కాంప్లెక్స్ మోతుగూడెం లో ఏ.పి.జెన్ కొ సంస్థ కు చెందిన కార్మికులు ఇతర యూనియన్ల నుండి బయటకు వచ్చి అధికార ప్రభుత్వానికి అనుభందంగా ఉన్నా తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం (రిసెం బి 1245 ) ను ఆదివారం సాయంత్రం ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జెన్ కొ అధ్యక్షులు ఈ ప్రారంభోత్సవ వేడుకకు ఏ.శివనాగేశ్వరరావు ఆద్వర్యంలో నిర్వహించగా ఆయన వెంటా చీప్ అడ్వైజర్ ఆర్ సాంబశివరావు రాష్ట్ర అధ్యక్షులు పి.సాంబశివరావు అడిషినల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరి ఎం.శ్రీరామమూర్తి కోశాదికారి వెంకటేశ్వరరావు విచ్చేసారు. వీరితో పాటు స్థానిక యంపిటిసి.వేగి.నాగేశ్వరరావు డొంకరాయి య,పిటిసి కరకారమణ హజరయ్యారు.ముఖ్యాధితులు అందరికి స్వాగతం పలుకుతు మోతుగూడెం తెలుగునాడు విద్యుత్ నూతన కార్మిక సంఘం సబ్యులు అందరు ఏ.పి జెన్ కొ అతిదిగృహం లొ పుష్పగుచ్చాలు అందించారు అనంతరం గిరిజన కొమ్ము నృత్యప్రదర్శనతో బారి ఊరేగింపుతో ర్వాలిగా వచ్చి యూనియన్ బ్యాంక్ ప్రక్కన ఏర్పటు చెసుకున్నా నూతన కార్యలయ భవన ప్రాంగణం లో ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీలేరు కాంప్లెక్స్ కు సంబందించి నూతన కార్యవర్గ సబ్యుల నాయకత్వ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు సాంబాశివరావు తెలిపారు. అధ్యక్షులుగా విడివి.త్రీనాద్ రావు అప్పర్( సీలెరు) కార్యనిర్వహక అధ్యక్షులుగా టి.త్రీనాద్ రావు కార్యదర్శిగా జె.రత్నాకర్ ( మోతుగూడెం,) అదనపు కార్యదర్శిగాఎస్ భాస్కర రావు అప్పర్ సీలేరు కోశాధికారిగా యం.లక్ష్మణరావు (మోతుగూడెం) లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కార్యదర్శి జే.రత్నాకర్ మాట్లాడుతు సిఐటియు నుండి 20 మంది 1104 నుండి 25 మంది కాంట్రాక్ట్ కార్మికులు 40 మంది తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం లో నూతన సబ్యత్వాన్ని తీసుకున్నారన్నారు.రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంభశివరావు మాట్లాడుతు సీలేరు కాంప్లెక్స్ కు సంబందించి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా సమానపనికి సమాన వేతనం కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చెయించేలా మరియు మెరుగైన వైద్యసేవలు అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి తగు పరిష్కారం జరిగేలా చూస్తానని హమి ఇచ్చారు.

# ఘనంగా శంఖులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం





**పాడేరు,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం గుడివాడ శ్రీ శంఖులమ్మ అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా గుడివాడ గ్రామ పెద్దలు ఆద్వర్యంలో శంఖులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఆదివారం ఘనంగానిర్వహించారు.శంఖులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారి పేరిట గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం శ్రీ శంఖులమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా వేలాదుగా భక్తులు తరలి వచ్చి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహం తో భారీ మందుగుండు కాల్చుతూ ఆలయం నుంచి పాడేరు పట్టణంలో వందలాది మంది భక్తులతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి సారె ను కూడా మహిళలు ఊరేగించారు.శ్రీ శంఖులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాల్లో గుడివాడ గ్రామ పెద్దలు,ఆలయ నిర్వాహకులు,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానసిక రుగ్మతలకు సహజ యోగ మెడిటేషన్‌తో మంచి పరిష్కారం!



**విశాఖపట్నం: ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** ఆధునిక సమాజంలో తీవ్రమైన గజి బిజి జీవితం గడుపుతూ ఒత్తిడికి గురై పలు మానసిక శారీరక సమస్యల భారిన పడిన వారికి సహజ యోగ మెడిటేషన్ వల్ల మంచి మేలు జరుగు తుందని సహజ యోగ మెడిటేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కె.రామకృష్ణ పేర్కొన్నారు. నగరంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన నిర్మలాంజలి ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ శ్రీరంగరాయ మెడికల్ కాలేజ్ న్యూరో సర్జన్ ప్రొఫెసర్ ఎంవి విజయ్ శేఖర్ మాట్లాడుతూ సహజ యోగ మెడిటేషన్ వల్ల మన శరీరంలో ఉన్న నాడులన్నీ ఉత్తజితమై ఆరోగ్యంగా తయారవుతా యన్నారు. దీని వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా సిద్ధిస్తుందన్నారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ పలు మానసిక సమస్యలను సహజ యోగ మెడిటేషన్ సమర్ధ వంతంగా అదుపు చేస్తున్నట్లు పలు పరిశోధనల్లో తేలిందన్నారు. అందుకే ఆరోగ్యం కావాలనుకునే ప్రతి ఒక్కరూ దీన్ని ప్రతి రోజూ అభ్యాసం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహజ యోగ మెడిటేషన్ విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ డి.వి.శివరమేష్, కేజీహెచ్ ఇఎన్టీ ప్రొఫెసర్ బి.అన్నపూర్ణా రావు, బీజేపీ మహిళా నాయకురాలు సుహాసిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత కళాకారులు హృదయానికి హత్తుకునేలా చేసిన పలు ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. సహజ యోగ మెడిటేషన్ లో మధురమైన అనుభూతిని ప్రేక్షకులకు తెలిసినట్లు ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఫెస్టివల్ కార్యక్రమంలో "స్వారంగ్" సంగీత ప్రదర్శన, "కుండలినీ వృత్తాంతము" కథక్ ఒడిస్సీ నాట్యాల జుగల్బందీ నృత్య రూపకము, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అయిన హిందుస్థానీ గాత్ర సంగీతకారుడు కౌశిక్ ఐతల్ మంచి ఆదరణ పొందాయి.

# గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**విశాఖపట్నం: ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** పెందుర్తి ఏరియా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం విశాఖపట్నం జిల్లా పెద్దలు మరియు పెందుర్తి ఏరియా గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యుల సమక్షంలో నూతన పాలక వర్గం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఈరోజు నూతన కమిటీనినగరంలో ఉన్న ఒక ప్రయివేటు కళ్యాణ మండపంలో ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం లతో పాటుగా నగరంలో ఉన్న గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పెందుర్తి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన లకే చిట్టిబాబు పెందుర్తి ఏరియాలో సుమారుగా ఐదువందల మంది గిరిజన ఉద్యోగులు స్థిరనివాసలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని చాలామంది ఏ సమస్య వచ్చినా ఎలా పరిష్కరించుకోవలో తెలియక చాలా ఇబ్బందులు పడుతున్నారని పెందుర్తి సంఘం ద్వారా కొంతమేరకు సభ్యులు ఎదుర్కొంటున్నా సమస్యలు గతంలో పరిష్కరించమన్నారు ..తమ కులస్తులు కుటుంబం సభ్యులు గిరిజన ప్రాంతం నుండి మైదాన ప్రాంతం కు వచ్చినప్పుడు సరైన భవనం లేక రోడ్డు పైనే వుంటున్నారని అలాంటి వారికి కోసం ఒక భవనం కట్టడాలచుకున్నామని అన్నారు తమకు గిరిజన భవన నిర్మాణ కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలని కోరారుఅనేకమంది వక్తలు నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు.పెందుర్తి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా లకే చిట్టిబాబు , గౌరవాధ్యక్షురాలుగా గుజ్జెల దేవరాజు ముఖ్య సలహాదారులుగా తాంగుల రంగారావు ఐఆర్ఎస్ మాజీ అధికారి, న్యాయసలహాదారుగా అంబిడి రాజయ్య , కార్యనిర్వాహక అధ్యక్షులుగా అడపా తిరుపతి వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శిగా దీసరి భాస్కరరావు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రొబ్బ వెంకటరావు , కోశాధికారిగా శెట్టి జయదాస్ తో పాటు 35 మందిని నూతన కార్యవర్గ సభ్యులుగా వివిధ హెూదలలో ప్రమాణస్వీకార కార్యమాన్ని రాష్ట్ర గిరిజన ఐక్య వేదిక అధ్యక్షులు కొక్కుల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

## సూర్య నమస్కారాలతో రథసప్తమి వేడుకలు ప్రారంభం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి రథసప్తమి వేడుకలు సూర్యనమస్కారాలతో ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పర్యవేక్షణ, సూచనల మేరకు శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులో సుమారు 5000 మందితో ప్రత్యేకంగా సూర్యనమస్కారాల కార్యక్రమం జరిగింది. జిల్లా యోగా గురువు రామారావు అధ్యక్షతన సూర్య నమస్కారాలు జరిగాయి. 12 రకాల ఆసనాలు వివరిస్తూ అందరితో చేయించారు. అనంతరం గురువు మాట్లాడుతూ సూర్య నమస్కారం యొక్క రెగ్యులర్ అభ్యాసం మెరుగైన మానసిక స్పష్టత, మెరుగైన ఏకాగ్రతకు దారి తీస్తుంది. మెరుగైన ఉత్పాదకత, పనితీరును దారి తీస్తుంది. మెరుగైన ఉత్పాదకత, పనితీరును అనుమతిస్తుందన్నారు. సూర్యనమస్కారాలు కేవలం భౌతిక సాధన కాదు మనస్సు-శరీర అవగాహనను కూడా పెపొందించుకోవడానికి దోహద పడతాయన్నారు. పన్నెండు యోగా ఆసనాలను మిళితం చేస్తోంది. ఉదయం ఖాళీ కడుపుతో చేయడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు యోగా శిక్షకులు జిల్లాలో వివిధ యోగా సంఘ సభ్యులు, పతాంజలి యోగ, ఆర్ట్ ఆఫ్ లివింగ్, సూర్య ప్రణవ పతాంజలియోగ, ఓంశాంతి, వాకర్స్ క్లబ్ సభ్యులు, పలు ఎన్జీఓ సభ్యులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన బందోబస్తుతో రథసప్తమి వేడుకలు

### బందోబస్తు ఏర్పాట్లును పరిశీలించిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఆదివారం ఉదయం సూర్య నమస్కారాలతో ప్రారంభమైన మూడు రోజులు రథసప్తమి వేడుకలకు కట్టుదిట్టమైన భద్రత, బందోబస్తు ఏర్పాటు చేశామని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన నిమిత్తం ఆదివారం జిల్లాకు విచ్చేసిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డితో కలిసి అరసవిల్లి రథసప్తమి భద్రత, బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. మిల్లు జంక్షన్‌లో ట్రాఫిక్ నియంత్రణ పరిశీలించి క్రమబద్ధీకరణకు అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేసుకునే విధంగా అందరికీ తెలిసేలా రహదారి మార్గంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రథసప్తమి వేడుకల నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను డీఐజీ సందర్శించి బందోబస్తు ఏర్పాటు, క్యూలైన్లు, ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆలయ సింహా ద్వారం వద్ద భక్తులు రద్దీ లేకుండా అవసరమగు చర్యలు తీసుకోవాలని అన్నారు. దర్శనానికి భక్తులు వెళ్లే క్యూలైన్లు, టికెట్ విక్రయ కేంద్రాలు, ప్రసాదం కేంద్రం, ఉచిత దర్శనం క్యూలైన్ వెళ్లే ఇంద్ర పుష్కరణి పరిసరాలను పరిశీలించి సామాన్య భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రశాంతంగా భక్తులు దర్శనం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరగనున్న సాంస్కృతిక కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా నిర్వహణకు అన్ని విధాలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను రేంజ్ డీఐజీ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ కె.వి.రమణ, పి.శ్రీనివాసరావు, డిఎస్పీ సి.హెచ్.వివేకానంద, ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.

## సరస్వతి, భరతమాత విగ్రహాలు ప్రారంభం

కంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలం బొగాబెణి ఎంపీయుపి పాఠశాలలో సరస్వతిదేవి, భారతమాత విగ్రహాలను ప్రారంభించడం జరిగింది. శ్రీపంచమి సందర్భంగా 14 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, సర్పంచ్ సింహాచలం, ఉపాధ్యాయులు శరత్, సునీల్, బేబోరో మాస్టార్, ఎస్ఎంసి చైర్మన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోరంట్ల నర్సింగ్ హోంలో వైద్యుల నిర్లక్ష్యానికి ప్రాణం ఖరీదు 5లక్షలు

రాజాం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలం బూర్జవలస గ్రామానికి చెందిన యందవ దమయంతి అనే వివాహితను గర్భసంచి శస్త్రచికిత్స నిమిత్తం రాజాం పట్టణంలో శ్రీకాకుళం రోడ్‌లో ఉన్న గోరంట్ల నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో చేరింది. గర్భసంచి శస్త్రచికిత్స జరుగుతున్న క్రమంలో చికిత్స వికటించి వివాహిత మృతి చెందింది. ఈ విషయాన్ని ఆసుపత్రి యాజమాన్యం బంధువులకు తెలియపర్చగా ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఆసుపత్రిలో గతంలో కూడా శస్త్రచికిత్సలు ప్రకటించి చాలా మంది మృతి చెందిన సంఘటన కూడా జరిగాయి. ఈ విధంగా జరగడానికి ముమ్మాటికి వైద్యుల నిర్లక్ష్యం అని మృతుని బంధువులు ఆరోపించారు. మృతి చెందిన దమయంతికి న్యాయం జరగాలని బంధువులు డిమాండ్ చేయడంతో ఆసుపత్రి యాజమాన్యం 5లక్షలు పరిహారం చెల్లిస్తామని అంగీకరించడంతో విషయం సద్దుమణిగింది. ఈ విషయంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## సహజసిద్ధంగా సున్నపు గెడ్డ టూరిజం

సీతంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సీతంపేట మండలం దోనుబాయి సమీపంలో ఉన్న సున్నపుగెడ్డ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న సున్నపుగెడ్డ టూరిజంను అటవీశాఖ ఆధ్వర్యంలో సహజసిద్ధంగా రూపు దిద్దుకుంటుంది సున్నపుగెడ్డ ప్రాంతాన్ని పర్యటకులు గతంలో పెద్ద ఎత్తున సందర్శించేవారు. ఈ ప్రాంతంలో వాటర్ ఫాల్ అందాలను తిలకించడానికి మైదాన ప్రాంతాలకు చెందిన పర్యాటకులు పెద్దఎత్తున తరలి వచ్చేవారు. సరైన రహదారి సౌకర్యం లేక ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. ఈ ప్రాంతంలో సహజ సిద్ధంగా పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి పర్చడానికి అటవీశాఖ దృష్టి సారించారు. అయితే వీటికి అవసరమైన నిధులు లేకపోవడం ఈ ప్రాంతం అభివృద్ధి చెందని పరిస్థితి నెలకొంది. దీంతో పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి మొగ్గు చూపడం లేదు. దీని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చడానికి అటవీశాఖ, ఐటీడీఏ అధికారులు దృష్టి సారించడంతో ప్రస్తుతం ఈ ప్రాంతం అభివృద్ధి అడుగులు వేస్తుంది.

## యోగాతోనే ఆరోగ్యం పదిలం

వీరఘట్టం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



యోగాతోనే అందరి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, దీన్ని ప్రతిఒక్కరు అలవచ్చుకోవాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం పట్ల పలు నినాదాలు చేశారు. అనంతరం పాలకొండకు చెందిన రుషి యోగా విజ్ఞాన కేంద్రం వారిచే యోగా తరగతులను ప్రారంభించారు. యోగా తరగతుల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న శివాలయాన్ని అనుసరించి వున్న కళ్యాణ మండపంలో ఉచితంగా ఈ తరగతులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్యం పట్ల ఆసక్తి ఉన్నవారు ఈ తరగతుల్లో ప్రవేశించవల్సిందిగా వారు కోరారు.

## వైభవంగా భూలోకమాత తల్లి ఆలయ ప్రతిష్ట

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలో నౌపడ గ్రామంలో శ్రీభూలోకమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్టలో భాగంగా మూడవ రోజు శాస్త్రోక్తంగా వేద పండితుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భూలోకమ్మ తల్లి ఆలయ ప్రతిష్టలో భాగంగా ఉదయం యంత్రస్థాపన, అమ్మవారి ప్రాణప్రతిష్ట, కలశ స్థాపన, అమ్మవారికి పూజ, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు పండితులు భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఆలయ ధర్మకర్త దల్లి రాజు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పెద్దవీధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుండా చేశారు

### -ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి

ఆముదాలవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020లో మాతృభాషలకు ప్రాధాన్యం పెంచమని చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం పూర్తిగా తెలుగు మీడియం లేకుండా కేవలం ఇంగ్లీషులోనే బోధన చేస్తూ తెలుగును కనుమరుగు చేయడానికి పాలకవర్గం కంకణం కట్టుకోవడం తమను ఎంతగానో ఆందోళనకు గురి చేస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం క్రాంతిభవన్ నందు ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ మాతృభాషలో బోధన జరిగితేనే పిల్లలు సునాయాసంగా నేర్చుకోగలుగుతారని సృజనాత్మక ఆలోచనలకు దోహదపడుతుందని అందుకే మాతృభాషలోనే బోధన జరగాలని ఈ విధంగా ఇంగ్లీష్ భాషకు దూరంగా మాతృభాషలోనే విద్యను బోధిస్తున్నటువంటి చైనా, జపాన్ వంటి దేశాలు నూతన ఆవిష్కరణలలో అగ్రగామిగా నిలుస్తున్నారని కానీ ఇక్కడ బలవంతంగా పరాయి భాషలో ఒకటో తరగతి నుంచి పీజీ వరకు విద్యను అభ్యసించడం వల్ల ఇటు తెలుగు రాక అటు ఇంగ్లీష్ రాక చదువులు ఒత్తిడితో పిల్లలు సతమతమవుతున్నారని ఆవేదన చెందారు. గతంలో ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ రెండు మీడియంలు ఉండేవని కానీ తర్వాత రోజుల్లో రెండు మీడియంలో బోధనకు ఎక్కువ మంది ఉపాధ్యాయుల అవసరం అవుతున్నారని తెలుగు మీడియంను పూర్తిగా రద్దు చేసి ఒక ఇంగ్లీష్ మీడియంను కొనసాగిస్తున్నారని ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు వరకు మాత్రమే తెలుగులో రాసుకునే అవకాశం ఇచ్చారని తర్వాత రోజుల్లో ఒక ఇంగ్లీష్ మీడియాన్ని కొనసాగించేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులు బోధనకు అనువుగా ఉండేలా రెండు రకాల మీడియంలు అందుబాటులో ఉండాలని మీడియం ఐచ్ఛికంగా ఉండాలని ప్రాథమిక తరగతులలో మాత్రం మాతృభాషలోనే బోధన జరగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించాలని పెండింగ్ బకాయిల విడుదల, ఐఆర్, పిఆర్‌సిలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మన్యం జిల్లా అధ్యక్షులు పి.పురుషోత్తం, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, పి.వసంతకుమారి, సిహెచ్.జగన్, ఎన్.లక్ష్మణరావు, వసంతకుమారి, ఎం.తేజేశ్వరరావు, జె.రాజేంద్రప్రసాద్ పలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల పరిరక్షణ మన భవిష్యత్తుకు రక్షణ

### -నేషనల్ గ్రీన్‌కోర్ కోఆర్డినేటర్ లోకేశ్వరరావు




సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

భూమిపై ప్రాణకోటి మనుగడకు చిత్తడి నేలలే మూలమని నేషనల్ గ్రీన్‌కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ టి.లోకేశ్వరరావు అన్నారు. ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ఎన్జిసి డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్రలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ చిత్తడి నేలలు సహజ నిటి శుద్ధి కేంద్రాలుగా వర్షపు నీటిని భూగర్భానికి చేరుస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే అద్భుత నేలలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ మాట్లాడుతూ చిత్తడి నేలలు భూకంప ఉధృతిని తగ్గించడంలో, వాతావరణ మార్పులను నియంత్రించడంలో, జీవ వైవిద్యాన్ని కాపాడటంలో కీలక భూమిక పోషిస్తాయని అన్నారు. జీవ శాస్త్ర ఉపాధ్యాయులు డి.ఉమాశంకర్ మాట్లాడుతూ కాలుష్య కారకాలు గ్రహించి నీటి నాణ్యతను పెంచడంలో చిత్తడి నేలలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా చిత్తడి నేలల పరిరక్షణ ఆవశ్యకత మీద విద్యార్థులకు వక్తృత్వ పోటీలు మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం చిత్తడి నేలలు పరిరక్షణకు ప్రజలు నడుం బిగించాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాఉలు పి.రామకృష్ణ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, వెంకటరెడ్డి, కె.త్రినాధరావు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, బి.రజిని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, శంకరరావు, గోపాలరెడ్డి, కమలకుమారి, సుశీలదేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేని పాల్గొన్నారు.

## అబాకస్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విజ్ఞాన్ విద్యానికేతన్ విద్యార్థులు

నరసన్నపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు జిల్లాస్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీ పరీక్షల్లో సుమారు 75 పాఠశాలల నుంచి 700 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల నుంచి జిల్లాస్థాయి విజేతగా ప్రథమస్థానంలో ఇప్పిలి జశ్వితశ్రీ ఛాంపియన్‌గాను, రెడ్డి రితిక బెస్ట్ ఫెర్ఫార్మర్‌గాను ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఉపాధ్యాయినులు పొట్నూరు కళ్యాణి, అడపా చిన్నారిలను పాఠశాల యాజమాన్యం కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్, పంగ సత్యం, బాడాన నారాయణరావులు అభినందించారు. ఎంపికైన ఇద్దరు విద్యార్థులు 9వ తేదీన విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీ పరీక్షకు హాజరవ్వనున్నారని పాఠశాల యాజమాన్యం తెలిపారు.

## మీకన్నా పిల్లలే నయం

### వాహనదారులపై బారువ ఎస్సై సీరియస్!

సోంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జాతీయ రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్లు ధరించాలని ప్రతిరోజూ బాధ్యత గుర్తు చేస్తునప్పటికీ మీలో మార్పు కనిపించడం లేదని, ఒకసారి చెబితే పిల్లలు దాన్ని గ్రహించి రెండోసారి ఆ తప్పు చేయడం మానుకుంటారని పిల్లలకున్న విజ్ఞత మీకు లేకపోవడం పద్ధతిగా లేదని బారువ ఎస్సై హరిబాబునాయుడు ప్రయాణీకులపై సీరియస్ అయ్యారు. ఆదివారం పాలవలస రైల్వేగేట్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణం చేస్తున్న వారిని ఆపి క్లాస్ ఇచ్చారు. హెల్మెట్ ఉండి అది పక్కనబెట్టి ప్రయాణించేవారు, ఆటోలుపై పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుని వెళ్తున్న డ్రైవర్‌ను చూసి ఇదేమి పద్ధతి అన్నారు. బాధ్యత చెప్పాల్సిన ఏజ్‌లో ఉన్న మీరే ఇలా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. జరిమానాలు విధించడం పెద్దపని కాదని ప్రజల్లో మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో నిరంతరం పోలీసులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని, అయినా మీలో మార్పు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితి పునరావృతమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# శ్రీకాకుళం వార్త



## వైఎస్సార్ సీపీ ఫీజు పోరు

### 5న కలెక్టరేట్ వద్ద నిరసన



ఆముదాలవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు చెల్లించవల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ అందించకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆదివారం ప్రజాసేవ కార్యాలయంలో ఫీజు పోరు పోస్టర్ విడుదల చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాల వద్ద పడుతున్న ఇబ్బందులను కలెక్టర్లకు వినతిపత్రాన్ని అందించమన్నారు. ఐదో తేదీ ఉదయం ప్రజాసేవ కార్యాలయం వద్దకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు వైఎస్సార్ సీపీ కేడర్ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు నాగేశ్వరరావు, గోవిందరావు, దుంపల శ్యామలరావు, మామిడి రమేష్, సంపదరావు రామారావు, బద్రి రామారావు తదితరులు ఉన్నారు.

## తంపర భూములు పరిరక్షణ బాధ్యత మనందరిదీ

### -థర్మల్ పోరాట కమిటీ సంఘీభావం -నాయకులు ఢిల్లీరావు, లక్ష్మణరావు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో 40 గ్రామాలకు జీవనాడిగా ఉన్న కాకరాపల్లి తంపర భూములు పరిరక్షణ మన అందరి బాధ్యత అని సోంపేట మండలం బీల ప్రాంతాల పరిరక్షణ కమిటీ బాధ్యులు బీన ఢిల్లీరావు అన్నారు. ఆదివారం సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర గ్రామంలో థర్మల్ పోరాట కమిటీ చేస్తున్న దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి జీవనాడిగా ఉన్న కాకరపల్లి తంపర ప్రాంతం రక్షించుకోవల్సిన బాధ్యత మన అందరిదీ అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్టులు సమైక్య అధ్యక్షులు చౌదరి లక్ష్మణరావు, థర్మల్ పవర్‌ప్లాంట్ పోరాట కమిటీ నాయకులు అనంత హన్నురావు, కారుణ్య కేత్రో, నాయకులు, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఈదుపురంలో పెట్రోల్ బంక్ ప్రారంభం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలం ఈదుపురం గ్రామంలో నయార పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. బెల్లుపడ జాతీయ రహదారి ఈదుపురంనకు వెళ్లే మార్గంలో ఈ బంకును ఏర్పాటు చేశారు. ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ ఉప్పాడ సోమేష్‌రెడ్డి తన తండ్రి స్వర్గీయ తమ్మయ్యరెడ్డి పేరున యు.టి.రెడ్డి ఫిల్లింగ్ స్టేషన్ పేరుతో దీన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ బంక్‌తో పాటు పంపింగ్ యూనిట్లును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవరెడ్డి, దక్కత కామేశ్వరరావు, ఆశి లీలారాణి, నరేంద్రరెడ్డి, ప్రసాద్, ఈశ్వరరావు, చక్రవాసి, త్రినాథ్, ఆశి చిరంజీవులురెడ్డి, పరపటి కోటిరెడ్డి, దక్కత రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## జెసిఐ సామాజిక సేవలు ఆదర్శం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) సేవలు ఆదర్శమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక రాజావారి కాంప్లెక్స్‌లో జెసిఐ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఎమ్మెల్యే అశోక్‌ను సన్మానించారు. నూతన అధ్యక్షుడుగా కాళ్ల జయదేవ్ బాధ్యతలు స్వీకరించారు. 8వ ప్రమాణస్వీకార మహోత్సవంలో జాతీయ మాజీ ఉపాధ్యక్షురాలు రజిత పూసర్ల, జోన్ ప్రెసిడెంట్ సంతోష్‌కుమార్, ఎల్.చంద్రశేఖర్, చార్టర్ ప్రెసిడెంట్ అనుదీప్ ప్రత్తి పాల్గొన్నారు. ప్రస్తుత కార్యవర్గం అధ్యక్షులు టి.షన్ముఖ్, సిహెచ్.పవన్, ప్రేమ్‌సాయిలు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాళ్ల వెంకటలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ, నాగరాజుపాత్రో, గాలి పాపారావు, ఎండి గిలాని, జన్నెల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లబజార్‌లో ఎరువులు ఆందోళనలో రైతులు

చీపురుపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రైతులకు అవసరమైన ఎరువులు ప్రభుత్వం సరఫరా చేయడంలో అలసత్వం ప్రదర్శించడంతో అధిక ధరలకు నల్లబజారులో ఎరువులను కొనుగోలు చేసుకోలేక రైతులు అవస్థలు పడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంత మంది పాలకులు మారిన రైతుల తలరాతలు మాత్రం మారడం లేదంటూ పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి రైతులకు పంటల ఎదుగుదలకు అవసరమైన యూరియాకి నిత్యం కొరత ఏర్పడుతుండటంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. గతంలో రైతులకు రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా గ్రామాల వారీగా రైతులకు అవసరమైన ఎరువులు ఆయా గ్రామాల్లోనే అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం రైతుభరోసా కేంద్రాలలో పాటు పిఎసిఎస్‌లలో కూడా యూరియా కొరత ఏర్పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సీజన్ పంటలకు అధిక మొత్తంలో యూరియాలు అవసరం కాగా ప్రభుత్వం సరఫరా సంస్థల్లో యూరియా నిల్వలు లేకపోవడంతో రైతులు ప్రైవేటు పెర్టిలైజర్స్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఇదే ఆసరాగా తీసుకున్న పెర్టిలైజర్స్ వ్యాపారస్తులు యూరియాతోపాటు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు క్రిమిసంహారక మందులను సైతం అధిక ధరలకు అమ్మ చూపుతూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. గత్యంతరం లేక చేతికి అందుకున్న పంటను కళ్లముందే చంపుకోలేక అప్పులు చేసుకుని మరి రైతులు ఎరువులు కొనుగోలు చేసుకుంటున్నారు. రైతే రారాజు రైతే దేశానికి వెన్నుముక అంటూ ఎన్నికల్లో ఊకదప్పుడు ఉపన్యాసాలు చేసిన నాయకులు పాలకులుగా మారి ప్రభుత్వానికి పాలిసుతన్నప్పటికీ రైతుల కష్టాలను కన్నీటిని చూడటం లేదంటూ పలువురు రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది రబీ సీజన్‌కు సంబందించి మొక్కజొన్నతో పాటు బొప్పాయి వేరుశెనగ, మినుములు, మిరప, బీర ఇతర అపరాల పంటలు తదితర వాణిజ్య పంటలను మండలంలో సుమారు ఆరు వేల ఎకరాల వరకు రైతులు సాగు చేసుకుంటున్నారు. పంటల ఎదుగుదలకు అవసరమైన యూరియా అందుబాటులో లేకపోవడంతో ఆయా పంటలను సాగు చేస్తున్న రైతులు అవసర్థలు పడుతున్నారు. పాలకులు అధికారులు రైతుల సమస్యలపై దృష్టి సారించి గతంలో మాదిరిగానే రైతు భరోసా కేంద్రాలు పిఎసిఎస్ ద్వారా ఎరువులను ప్రభుత్వ ధరలకు రైతులకు అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుడుకి బంగారు నంది అవార్డు

సాలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పట్టణంలో గత మూడు దశాబ్దాలుగా విశిష్టమైన విద్యాసేవలు అందిస్తూ మరోవైపు నిత్యం అనేక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ అనేక సంస్థల నుంచి అనేక సన్మా, సత్కారాలు అందుకున్న శ్రీ వెంకటే విద్యాగిరి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావుకు జాతీయ బంగారు నంది అవార్డు వరించింది. ఆ వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంస్థ తెలుగు కళారత్నాలు సేవా సంస్థ వారు జాతీయ బంగారు నంది అవార్డుతో ఈ నెల 9వ తేదీన త్యాగరాజ భవన్‌లో సత్కరించనున్నారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ ఈ జాతీయ బంగారు నంది అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంఆ ఉందని అలాగే ఇంకా ఎంతో బాద్యత తనపై పెరిగిందన్నారు. అలాగే డిప్యూటీ డీఈఒ రాజకుమార్, ప్రాణదాత చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ వాడాడ గణేశ్వరరావు, డాక్టర్ ఆరిశెట్టి మోహనరావు, తెలగ సంఘ అద్యక్షుడు బాలబోలు రవి సాయిమాస్టర్‌కు అభినందనలు తెలియజేశారు.



# ఉచిత వైద్యం

కొత్తవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తుమ్మికాపల్లి గ్రామం వద్ద ఉన్న ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విశ్వనాథ హారికుమార్ ఆధ్వర్యంలో 45 మంది ఒంటి వృద్దులకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంజీవి సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ మధుబాల దంపతులు, ట్రస్టు జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి, వి.గోవిందరావు విచ్చేశారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయాంటే చాలా కష్టమని ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టులో ఉన్న వృద్దులు ఎప్పుడు సంజీవని హాస్పటల్‌కి వచ్చిన ఉచిత వైద్యం అందిస్తామన్నారు. వారి చిన్న వయస్సులో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని మా వంతు ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయనన్నారు. చైర్మన్ హారికుమార్ మాట్లాడుతూ మా కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన వారు సంజీవని హాస్పటల్స్ డాక్టర్ చంద్రశేఖర్ దంపతులు, ట్రస్టు సభ్యురాలు ఉమా, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయి రమణ, ట్రస్టు సభ్యుల సహకారంతో జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో నెలకి ఒక వృద్దురాలిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ట్రెజరర్ విశ్వనాద్ శ్రావణ్‌కుమార్, సభ్యులు నగేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇపిఎఫ్ పింఛను లబ్దిదారుల్లో పెల్లుబికుతున్న వ్యతిరేకత

గరివిడి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో భవిష్యనిధి పింఛను దారులకు మొండి చేయి చూపడంతో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పింఛను లబ్దిదారుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇంత కాలం బడ్జెట్‌లో మేలు జరుగుతుందని తలచిన ఇపిఎఫ్ లబ్దిదారులకు బడ్జెట్లో ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం తీసుకోకపోవడంతో వారులో ఆగ్రహం వెల్లివిరుస్తోంది. బడ్జెట్లో పింఛన్ పెరుగుతుందని గంపెడాశతో ఉన్న సీనియర్ సిటిజన్ లైన పింఛన్ లబ్దిదారులకు మోడీ సర్కార్ మోసం చేసిందని వారు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మీ పింఛన్ అంశంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, పింఛన్ పెంచే విషయంలో కూలంకషంగా చర్చించామని కేంద్ర కార్మిక మంత్రి మన్ సుఖ్ మారిడియా పలు సందర్భాల్లో ఇపిఎఫ్ పింఛన్ సంఘ నాయకులకు స్పష్టమైన హామీ ఇచ్చారని వారు గుర్తు చేసుకుంటూ మంత్రి తీరు కేంద్ర ప్రభుత్వం వైఖరిపై పింఛణ్‌దారులు మండిపడుతున్నారు. చాలీచాలని కేవలం రెండు వేల రూపాయలు పింఛన్ పొందుతున్న లబ్దిదారులకు కనీసం పింఛన్ ఏడు వేలకు పెచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నిత్యం వీధికెక్కి పోరాటం చేసి పింఛన్ జీవులకు కేంద్ర సర్కార్ రిక్త హస్తాలు చూపడంపై వారు విరుచుకుపడుతున్నారు. లోక్ సభ, రాజ్య సభ్యులకు కేంద్రమంత్రులకు అనేక వినతులు అందించి అలసిపోయిన విశ్రాంత ఉద్యోగుల పాలిట మోడి ప్రభుత్వం దయతలచ లేదని వారు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఆకలి పెనవేసుకున్న బతుకులను ఈడ్చుతున్న పింఛన్ వేతన దారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, కేంద్ర సర్కార్‌పై వత్తిడి తేలేని ఎంపిల తీరు గర్హనీయమని పింఛణ్ జీవులు నిప్పులు చెరుగుతున్నారు. దుర్భర జీవితాలు అనుభవిస్తున్న 78 లక్షల పింఛణ్ దారుల విషయంలో ఇంత నిర్లక్ష్యమా అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి హక్కులు సాధనకు పింఛన్ పైకం పెంచుకునేందుకు మరో పోరాటమే శరణ్యమని ఈపిఎస్ పింఛన్‌దారుల నేషనల్ ఏజిటేషన్ కమిటీ కార్యదర్శి ఏ.వి.ఎస్.ఎం అప్పారావు పేర్కొన్నారు. పింఛన్ లబ్దిదారులు ఈ మేరకు పోరాటానికి సిద్దం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రామ సింహాలు స్వైరవిహారం

చీపురుపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



ఒకప్పుడు నలుగురు మనుషులు గుంపులుగా నిలబడితే వారిని చూసి కుక్కలు భయపడి పారిపోయేవి.. ప్రస్తుతానికి ఆ పరిస్థితి భిన్నంగా మారింది. నాలుగు కుక్కలు గుంపుగా చేరితే చాలు వాటిని చూసి ప్రజలు భయాందోళనలతో పరుగులు తీస్తున్నారు. గ్రామ సింహాల స్వైర విహారంతో చీపురుపల్లి మండలంలో పలు పంచాయతీల ప్రజలు భయాంతో పరుగులు తీస్తున్నారు. చీపురుపల్లి పట్టణ ప్రదాన కేంద్రంలో ఏడాది అక్టోబర్ నెలలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేసి సుమారు 70 మందిని గాయపరిచిన సంఘటన పట్టణ ప్రజలు ఇంకా మరువక ముందే చీపురుపల్లిలో మళ్ళీ గ్రామ సింహాల సంఖ్య అధికమైంది. ప్రతి వీధి శివార్లలోను, గ్రామ పొలిమేరల సమీపంలోనూ, గ్రామాల వీధిలో మధ్యలో కూడా కుక్కల బెడద ఎక్కువ కావడంతో స్థానికంగా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం కుక్కలు జరిపిన దాడిలో సుమారుగా మహిళలు పురుషులు కలిపి 70 మంది ఉండగా వారిలో చిన్న పిల్లలు లేకపోవడం ఎక్కువ శాతం మంది ఊపిరిపీల్చుకున్నారు. అయతే ప్రస్తుతం శునకాలు జరుగుతున్న స్వైరవిహారంలో చిన్న పిల్లలు తల్లిదండ్రులు భయపడుతున్నారు. సునకాల స్వైర విహారంలో పిల్లలు ఎక్కడ వాటి బారిన పడతారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొళ్ళ వ్యర్థాలు తినడానికి అలవాటు పడిన శునకాలు మనుషులపై దాడుల చేయడంతో పాటు పలువురు రైతులు పెంచుకుంటున్న నాటు కోళ్ళను కూడా గుంపులుగుంపులుగా దాడులు చేసి గ్రామ సింహాలు ఎత్తుకెళ్ళి పోతున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు గ్రామ సింహాల స్వయంవరం పైన దృష్టి సారించి వాటిని నిషేధించాలని కోరుతున్నారు.

# కేంద్ర బడ్జెట్ వరాలు జల్లు : ఎమ్మెల్యే అదితి గజపతి రాజు

విజయనగరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి



కేంద్ర బడ్జెట్ మధ్య తరగతి ప్రజలపై వరాల జల్లు కురిపించిందని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు అన్నారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మిహాయింపు ఇవ్వడం మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. జల జీవన్ మిషన్ పథకాన్ని 2028 వరకు పొడిగించడం ద్వారా ప్రతి ఇంటికి వంద శాతం మంచి నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవచ్చన్నారు. ఈ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గత వైకాపా ప్రభుత్వం పైపు లైన్ల నుంచి గాలిని మాత్రమే పంపించారని, కానీ ఎన్డీఏ ప్రభుత్వంలో నీటిని ప్రజలకు అందించడం జరుగుతోందన్నారు. నదులను అను సంధానం చేయడం ద్వారా జల్ జీవన్ మిషన్ లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించడం, రాజధాని అమరావతికి నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రానికి మంచి బ్రాండ్ ఏర్పడి పరిశ్రమలు, కంపెనీలు వస్తాయన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రకటించిన ఈ బడ్జెట్ వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు మార్గ సూచిక అని ఆమె అభిప్రాయపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయించడం శుభ సూచకమన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని బడ్జెట్‌లో సూచించారని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడం కోసం పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దీని వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎంతో మెరుగవుతాయన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ ద్వారా 100 గిగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేయడం అనేది అందరికీ విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. ఈ బడ్జెట్ దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుందని, అన్ని రంగాలలో దేశాన్ని అభివృద్ధి చేసి వంద సంవత్సరాల స్వాతంత్ర్యం నాటికి వికసిత్ భారత్‌ను నిర్మిస్తుందన్నారు.

# బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయం

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి :



ఎంఎస్ఎంఈ కోసం బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షణీయమని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల కోసం ప్రోత్సాహకాలు ఇచ్చిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలు మధ్య తరగతి ప్రజల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు.కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పోలవరాన్ని పరుగులు పెట్టిస్తోందన్నారు. ఓర్వకల్లు, కడప శ్రీ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి మంచి సహకారం అందుతుందన్నారు. రాష్ట్రం అడిగిన అన్ని అంశాలు కేంద్రం నుంచి వస్తున్నాయన్నారు. 22 మంది ఎంపిలు ఉన్నా గత వైసిపి ప్రభుత్వం ఏం సాధించిందని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థకు ఎంతో అన్యాయం జరిగిందని, బొత్స హయాంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని ఆరోపించారు. వైసిపి హయాంలో మాటలు చెప్పారు తప్ప పనులు జరగలేదని ఆక్షేపించారు. పార్టీ నాయకుడు కొండపల్లి భాస్కరనాయుడు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# ఈ నెల 4న ఉచిత మెగా వైద్య శిబిరం

రామభద్రపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 4న మండల పరిధిలోని కొండ కెంగువ గ్రామంలో విజయనగరం వెంకటరామా హాస్పటల్ ఎం.డి డాక్టర్ చిట్టి రమణారావు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం, స్వచ ఒచద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, స్థానిక యువజన సంఘం అధ్యక్షుడు ఆర్.ఎం.పి సిరిపురం వాసు, లక్ష్మణరావు విలేకర్లకు తెలిపారు. బీష్మ ఏకాదశి సందర్భంగా జరిగే స్థానిక ప్రజల, పరిసర ప్రాంతాల అరాధ్య దైవం నిత్యానంద స్వామి ఉత్సవాలు ప్రారంభం ఈ నెల 4 మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బేబినాయన హాజరవుతారని తెలిపారు. ఈ శిబిరంలో సుగర్, బిపి, పరీక్షలు ఉచితంగా చేయడం కాకుండా జనరల్, కంటీ, పంటి వ్యాధుల నిపుణులు ఉచితంగా వైద్యం అందిస్తూ మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు.

# రెడ్డి రమణ కుటుంబానికి ఆర్థిక సాయం

చీపురుపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ సహృద పౌండేషన్ వారు ఆదివారం నాడు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెడ్డి రమణ మరణించిన విషయం విదితమే వారి కుటుంబాన్ని ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో మానవీయత సంస్థ ఆద్వర్యంలో అమెరికకు చెందిన సహృదయ పౌండేషన్ యాభై ఏవలు రూపాయలు ఆర్థిక సహకారం ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు తాడివాక బిందు, మానవీయత సంస్థ అధ్యక్షుడు గోవిందరాజులుకి రెడ్డి రమణ కుటుంబ సభ్యుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు డోల నాగరాజు, ఎస్.వి అప్పలనాయుడు, ఆశయ సంస్థ కార్యదర్శి మీసాల లక్ష్మణ, బూరాడ నవీన్ తదతరులు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా బిసి సంక్షేమాధికారి పెంటోజిరావు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో బిసి సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా బిసి సంక్షేమశాఖాధికారి పెంటోజిరావు అన్నారు. మండలంలోని మొయిద విజయరాంపురంలో అసిస్టెంట్ బిసి సంక్షేమాధికారి (విజయనగరం అర్బన్) రాజులమ్మ ఆధ్వర్యంలో సుమారు 13 బిసి బాల,బాలికల వసతి గృహాలకు చెందిన సుమారు వంద మంది పదో తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రేరణ, పునశ్చరణ , అవగాహన శిక్షణా తరగతులు జరిగాయి.ఈ శిక్షణా తరగతులను జిల్లా బిసి సంక్షేమ అధికారి పెంటోజిరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి ఉన్న తక్కువ కాలాన్ని విద్యార్థులు ప్రణాళిక బద్దంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శత శాతం ఉత్తీర్ణత తో పాటు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. పరీక్షల వరకు వసతి గృహ సంక్షేమాధికారులు పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంక్షేమాధికారులు వి.రాజులమ్మ, యశోధనరావు, జిల్లా వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం అద్యక్షురాలు కృష్ణవేణి, జానకిరావు, వసతిగృహ సంక్షేమాధికారులు పతివాడ కన్నంనాయుడుతో పాటు టివి రమణ, జి.సోమశేఖర్, బి.అప్పలకొండ, జగదాంబ, జానకిరావు,బి.శ్రీదేవి, శరణ్మయి, ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. డిటిఎస్ ప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. శిక్షణా కార్యక్రమంలో మోటివేటర్లుగా వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఎస్.నాగరాజు (ఇంగ్లీషు), ఎ.సత్యనారాయణ (గణితం),పి.మధుకుమార్ (భౌతిక శాస్త్రం), ఎం.లక్ష్మి (హిందీ),కాళ్ల అప్పారావు (తెలుగు), వి.సత్యారావు (జీవశాస్త్రం), ఎల్.తిరుపతిరావు (సాంఘిక శాస్త్రం) తదితరులు వ్యవహరించారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ

కురుపాం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ముమ్మరంగా వాహనాలు తనిఖీని కురుపాం ఎస్.ఐ పి.నారాయణరావు చేశారు. ఆదివారం కురుపాం గ్రామ శివారున వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసిరగా వాహనాలకు సంబందించిన దృవపత్రాలు ఉండాలని, హెల్మెట్ ధరించాలని అన్నారు. అలా లేని వారిపై కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# కౌన్సిలర్ పాండ్రంకి సత్యవతికి ఎంఎల్ఏ నాగమాధవి పరామర్శ

నెల్లిమర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



నగర పంచాయితీ పరిధిలోని లక్ష్మీదేవిపేటకు చెందిన 16వ వార్డు కౌన్సిలర్,జనసేన నాయకురాలు పాండ్రంకి సత్యవతిని ఎంఎల్ఏ లోకం నాగమాధవి ఆదివారం పరామర్శ చేశారు. సత్యవతి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎంఎల్ఏ నాగమాధవి ఆదివారం లక్ష్మీదేవిపేటలోని వారి ఇంటికి చేరుకుని సత్యవతిని పరామర్శచేశారు.అనారోగ్యం నుంచి వేగ ంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సత్యవతి భర్త , జనసేన నాయకుడు పాండ్రంకి సత్యనారాయణతో మాట్లాడి అనారోగ్యానికి గల కారణాలుతో పాటు ఆసుపత్రిల్లో తీసుకున్న వైద్య చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ నాగమాధవి వెంట పార్టీ నాయకులు ఎం.ఎం.నాయుడు, జనా ప్రసాద్,కాళ్ల మహేష్ , మద్దిల అప్పన్న, మజ్జి రాంబాబు,తదితరులు ఉన్నారు.

# అరసవిల్లి రథసప్తమి ఉత్సవాలకు రామతీర్థం రథం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ద పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి సూర్య నారాయణ స్వామి దేవస్థానం వద్ద మూడు రోజుల పాటు జరుగునున్న ఉత్సవాలకు రామతీర్ధం శ్రీరామస్వామి వారి దేవస్థానం నుంచి స్వామి వారి నమూనా విగ్రహాలతో కూడిన రథాన్ని ఆదివారం రామతీర్థం నుంచి పంపించారు. ఈ రథానికి దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. మూడు రోజుల పాటు అరసవిల్లి ఉత్సవాల్లో రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం ప్రాశస్త్యం గురించి తెలుపుతు అక్కడి యాత్రలో ఉంచుతారు. రథం ప్రారంభానికి ముందు దేవస్థానం ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గొడవర్తి నరసింహాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్, పాణంగిపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

గజపతినగరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద రాస్తారోకో కార్యక్రమం జరిగింది. ఈ పార్టీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మండల కేంద్రమైన గజపతినగరంలో సిపిఎం ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జి.శ్రీనివాస్, మెంటాడ కన్వీనర్ రాకోటి రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ రంగాలకు అనుకూలంగా కార్మిక, కర్షక, పేద, ప్రజలకు వ్యతిరేకం ఉందన్నారు. అలాగే రాష్ట్రానికి, జిల్లాకి బడ్జెట్లో తీరని అన్యాయం జరిగింది. గ్యాస్ ఎరువులకు, ఆహార సబ్సిడీలకు బడ్జెట్‌లో కుదింపులు తగ్గించారన్నారు. టెలికం, విద్యుత్, టూరిజం, టెక్నాలజీ రంగాలకు సంబందించిన కార్పొరేట్ దిగ్గజాలకు వరాలు కురిపించడం అన్యాయమన్నారు. ఎల్ఐసిలో వందశాతం కార్పొరేట్ల పెట్టుబడులకి అంగీకారం తెలపడం తీవ్ర ద్రోహం అన్నారు. కార్మిక, కర్షక, యువతీ, యువకుల దళిత, గిరిజనుల, పేద సంక్షేమ అలాగే ఉద్యోగ కల్పన అభివృద్ధికి మంగళం పాడారన్నారు. విభజన హామీలను విస్మరించారన్నారు. జిల్లాలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణం ప్రస్తావన లేదన్నారు. ఈ బడ్జెట్ అభివృద్ధి నిరోధక బడ్జెట్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, గోవింద్, సూర్యనారాయణ, శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ హామీతో ఆందోళన విరమణ

వేపాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఆతవ రహదారి పనులను ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు చేస్తున్న దర్నాను విరమించారు. మండలంలో అద్వాన్నంగా ఉన్న ఆతవ రహదారి పనులను ప్రారంభించాలని వారం రోజులుగా ఆతవ మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఆందోళనకారులు పలు రూపాల్లో దర్నా నిరన తెలియజేశామన్నారు. ఎమ్మెల్సీ రఘురాజు ఆదివారం ఆందోళనకారుల శిబిరం వద్దకు వచ్చి, గ్రామస్తులు అధికారులతో కూడా చర్చించడం జిల్లా కలెక్టర ఆదేశాల మేరకు ఎంపిడివో సి.హెచ్. సూర్యనారాయణ, తహాశీల్దార్ జి.రాములమ్మ, డిఈ తదితరులు వచ్చి పూర్తిస్థాయి హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ చొరవతో తమ సమస్య అతి త్వరలో పరిష్కారం అవుతుందన్న ఆనందాన్ని ఆతవ గ్రామస్తులు వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీకి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరాశ జనకంగా కొమ్ము శనగ పంట



పాచిపెంట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

తరతరాలుగా రైతులు పండించిన కొమ్ము శనగ పంట గత నాలుగు దశాబ్దాలుగా ఈ పంట పూర్తిగా కనుమరుగైపోవడం గమనార్హం. మండలంలో ఏజెన్సీ ప్రాంతమైన పూడి పరిసర ప్రాంతాల్లో ఈ కొమ్ముశెనగ పంట పంటపొలాల్లో కనిపించడం పలువురిని ఆశ్చర్య పరిచింది. తాతలు, ముత్తాతలు నుంచి ఈ కొమ్ము శనగ పంట వాణిజ్య పంటల్లో ఒకటైన కొమ్ము శెనగ రైతులకు సిరులు కురిపించేది. ప్రస్తుత రోజుల్లో మొక్కజొన్న పత్తి పంటలపై రైతులు మొగ్గు చూపడంతో పూర్తిగా ఈ పంట కనుమరుగైంది. ఒకప్పటి కాలంలో కొమ్ము శెనగ పంటకు మంచి గిరాకీ ఉన్నప్పటికీ రైతులు పూర్తిగా ఈ పంట నాటి ఎందుకు రైతులు ముందుకు రావడం లేదు.

# నిరుద్యోగ యువతకు రైతాంగానికి పెద్దపీట వేస్తా

గుర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు వ్యవసాయ రైతన్నకి పెద్దపీట వేస్తానని జిల్లా భారీయ జనతాపార్టీ అద్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ అన్నారు. ఆదివారం పల్లి గండ్రేడు గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండగండ్రేడు గ్రామం నుంచి దారి పొడువునా గ్రామంలోకి పూల వర్షం కురిపించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు బాద్యతలు స్వీకరించిన తరువాత తన సొంత గ్రామం రావడంతో గ్రామస్తులు బారీ స్థాయిలో హాజరయ్యారు. తాళమేళాలతో ముందుగుండ సామాగ్రితో ఊరేగింపుగా తీసుకెళ్ళారు. గ్రామస్తుల అందరూ శాలువలతో పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామంలో ఉన్న పల్లి గండ్రేడు గ్రామం నుంచి తనకు జిల్లాస్థాయిలో జాతీయ స్థాయి పార్టీలో తనకు అవకాశం కల్పించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి అవకశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువత కోసం రైతన్న కోసం పూర్తిస్థాయి నిధులు కల్పించే విధంగా వారికి ఉపాధి కల్పించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్మంలో మండలస్థాయి భారతీయ జనతాపార్టీ నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామస్తులు వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు.

# 'డ్యాన్స్ ఐకాన్ 2 -వైల్డ్ ఫైర్' కంప్లీట్ డ్యాన్స్ షో: ఓంకార్



**డ్యాన్స్ లవర్స్‌ను** మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా 'డ్యాన్స్ ఐకాన్2 సీజన్ వైల్డ్ ఫైర్' ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఓహో ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ షోకు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్డ్' ఫైర్ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్‌లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. ఈ నేపథ్యంలో 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' ప్రెస్ మీట్‌ను ఈరోజు హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ,డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో మీకు తెలుసు. ఇప్పుడు 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్'ను మీ ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. ఫరియా అబ్దుల్లా హోస్ట్‌గా చేస్తుండటం హ్యాపీగా ఉంది. శేఖర్ మాస్టర్ సెకండ్ టైమ్ ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్, ఎంటర్ టైన్ మెంట్..ఇలా మీకు కావాల్సిన ప్రతి ఎలిమెంట్ మా షోలో ఉంటుంది. 'డ్యాన్స్ ఐకాన్ 2- వైల్డ్ ఫైర్'లో ఐదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తారు. పంచభూతాల్లాంటి వారి పర్ ఫార్మెన్స్ మిమ్మల్ని మెస్మరైజ్ చేస్తుంది. ముగ్గురు హోస్ట్ లతో పాటు మరో నలుగురు మెంటార్స్ ఉంటారు. సింగర్ జాను లైరి, ప్రకృతి, మానస్, దీపిక ఈ నలుగురు మెంటార్స్ ఉంటారు. 'డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్ లో ఫస్ట్ రౌండ్ విజేతలను మెంటార్స్ నిర్ణయిస్తే, సెకండ్ రౌండ్‌లో ఎవరు విజేతలు అనేది ప్రేక్షకులు తమ ఓటింగ్ ద్వారా డిసైడ్ చేస్తారు. 'డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్' చేసే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్. మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న మీడియాకు థ్యాంక్స్. 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' మిమ్మల్ని డెఫనెట్‌గా ఎంటర్ టైన్ చేస్తుంది. నేను సినిమాకు వర్క్ చేశా టీవీకీ వర్క్ చేశా. ఏ ప్లేస్‌లో వర్క్ చేసినా ప్రొడక్షన్ వ్యాల్యూస్ మాత్రం టాప్ క్వాలిటీలో ఉండేలా చూసుకుంటా. 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' హోల్ సమ్ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చే కంప్లీట్ డ్యాన్స్ షో. అన్నారు. హోస్ట్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ, డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1 టైమ్ లో కూడా నన్ను హోస్ట్‌గా అడిగారు. అప్పుడు కొన్ని ప్రాజెక్ట్స్ వల్ల

## 'లైలా' సాంగ్ విడుదల

మాస్ కా దాస్

విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్స్ యిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విశ్వక్సేన్ సోను మోడల్, లైలాగా రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపించడం చాలా క్యురియాసిటీ పెంచింది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. టీజర్, మొదటి రెండు పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. థర్డ్ సింగిల్ ఓహో రత్తమ్మ విడుదలైంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఓహో రత్తమ్మ అందరినీ అలరించే మాస్ ఫీస్ట్ అందిస్తుంది. ట్రాక్ థ్రింపింగ్ టెంపో ప్రారంభం నుండి ముగింపు వరకు హై ఎనర్జీ ఇచ్చింది. పెంచల్ దాస్, మధుప్రియల జానపద శైలి వోకల్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి, పెంచల్ దాస్ రూరల్, మాస్ సాహిత్యాన్ని అందించారు. సోషల్ మీడియా సెన్సేషనల్ ట్రాక్ కోయారే కోయ్ కోయ్ చేర్చడం పాటకు ఎక్స్ట్రా ఎంటర్‌టైన్మెంట్ ని యాడ్ చేసింది. విశ్వక్‌సేన్ ట్రెడిషనల్ నుంచి అల్ట్రాస్టైలిష్ వరకు వివిధ రకాల లుక్స్‌తో ఆకట్టుకున్నారు. పాటకు డైనమిక్ ఎనర్జీని యాడ్ చేశాడు. అతని డ్యాన్స్ మూమెంట్స్ ఎలిగెంట్‌గా వున్నాయి. ఆకాంక్ష శర్మ తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. సెట్టింగ్‌లు థీమ్‌కు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యాయి. కొరియోగ్రఫీ వైబ్‌ను మరింతగా పెంచింది. ఈ పాట థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు విజల్స్ కొట్టడం ఖాయం. ఇది అభిమానులకు పూర్తి స్థాయి మాస్ విందు. లైలా చిత్రానికి స్క్రీన్‌ప్లే వాసుదేవ మూర్తి రాశారు, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నా రు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. తారాగణం: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది: బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్ నారాయణ్, రచయిత: వాసుదేవ మూర్తి, సంగీత దర్శకుడు: లియోన్ జేమ్స్, సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్:ఫస్ట్‌షో.



## 'సూర్యాపేట్ జంక్షన్' ట్రైలర్ లాంచ్

**కొత్తగా** మా ప్రయాణం చిత్రంలో హీరోగా నటించిన ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్‌కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు, నిర్మించిన ఈ చిత్రానికి రాజేష్ నాదెండ్ల దర్శకత్వం వహించాడు. ఈశ్వర్, నైనా సర్వర్, అభిమన్యు సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది.

ఈ సందర్బంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ,ఈ సినిమాకు కథ నేనే రాశాను. సూర్యాపేట పరిసరాల్లో జరిగే కథ. గవర్నమెంట్ నుంచి ఉచితాలు తీసుకోవడం వల్ల ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు ఎలాంటి సమస్యల్లో ఇరుక్కుంటున్నారో తెలిపే సబ్జెక్టు ఇది. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా సహజంగానే ఉంటాయి. 4 పాటలు ఉన్నాయి. కథను డైరెక్టర్ రాజేశ్ చాలా బాగా తెరకెక్కించారు. మీరందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. హీరోయిన్ నైనా మాట్లాడుతూ,ఈ సినిమాలో నేను జ్యోతి పాత్రలో నటించాను. యూత్‌కు బాగా నచ్చే సబ్జెక్టు ఇది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరు సూర్యాపేట్ జంక్షన్ మూవీని ఆదరించాలని కోరుకుంటున్నాను. అని అన్నారు.



ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ, మా హీరో ఈశ్వర్ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్. మా హీరో కథకి పూర్తి న్యాయం చేశాడు. కన్నడ, మలయాళం చిత్రాలలో హీరోయిన్‌గా నటించిన నైనా సర్వర్‌కి ఇది తెలుగులో మొదటి సినిమా. అయినప్పటికీ చాలా చక్కగా నటించింది. గబ్బర్ సింగ్ ఫేమ్ అభిమన్యు సింగ్ విలన్ రోల్ ఈ సినిమాకు కీలకం. ఇంకా చమ్మక్ చంద్ర, భాషా, లక్ష్మణ్ సంజయ్ (బలగం ఫేమ్) హరీష్ చాలా మంది ఈ సినిమాలో చాలా చక్కగా నటించారు. రోషన్ సాలూరి, గౌర హరి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో ఉన్న మూడు పాటలు, ఒక ఐటమ్ సాంగ్ ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తాయి. నిర్మాతలు ఈ సినిమాను ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను త్వరలో రిలీజ్ చేస్తాము అని అన్నారు.

## 'ది ప్యారడైజ్'కు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్

**నేచురల్ స్టార్** నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ ( ఎస్‌ఎల్‌వి సినిమాస్) నిర్మాత సుధాకర్ చెరుకూరి 'దసరా' బ్లాక్ బస్టర్ విజయం తర్వాత 'ది ప్యారడైజ్' కోసం కొలాబరేట్ అయ్యారు. ఈ కొత్త చిత్రం త్వరలో ప్రారంభం కానుంది. ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. నాని కూడా తన పాత్ర కోసం సిద్ధం కావడానికి ఇంటెన్స్‌గా జిమ్ చేస్తున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించడం ఖాయమైయింది. జెర్సీ, గ్యాంగ్‌లీడర్ హిట్స్ తర్వాత నాని, అనిరుధ్ కలిసి పనిచేస్తున్న మూడవ చిత్రం ఇది. గత రెండు సినిమాలు మ్యూజికల్ హిట్స్‌గా నిలిచాయి, అప్ కమింగ్ ప్రాజెక్ట్ కోసం అంచనాలు భారీగా వున్నాయి. మేము మా హ్యాట్రిక్ పై ఉన్నాము ఇది ఒక అద్భుతం అవుతుంది. సినిమా. స్వాగతం, డియర్ అని నాని పోస్టు చేశారు. 'ఇది చాలా స్పెషల్. మైడియర్' అని అనిరుద్ పోస్టు చేశారు. శ్రీకాంత్ ఓడెలా పవర్ ఫుల్ లార్జర్ దెన్ లైఫ్ కథను ఇంటెన్స్ స్క్రీన్‌ప్లేతో రూపొందించారు, ఇది నానిని పూర్తిగా కొత్త, మాస్‌డ్రైవ్ అవతార్‌లో ప్రజెంట్ చేయనుంది. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని గ్రాండ్ గా స్కేల్‌లో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటివరకు నాని యొక్క మోస్ట్ హై బడ్జెట్ వెంచర్. మిగిలిన నటీనటులు,సాంకేతిక నిపుణుల వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.



## నివేత థామస్ నయా లుక్



## 'ఛావా' మీట్ ది ప్రెస్

**విక్కీ కౌశల్,** రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఛావా'. దినేష్ విజన్ నిర్మాతగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రిలీజ్ కాబోతోన్న ఈ మూవీ ప్రమోషన్స్ ప్రస్తుతం ఊపందుకున్నాయి. ఈ ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా చిత్రయూనిట్ హైదరాబాద్‌కు చేరుకుంది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విక్కీ కౌశల్ మాట్లాడుతూ, 'ఛావా సినిమా కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రిపేర్ అయ్యాను. యుద్దాలు, గుర్రపుస్వారీల్లో శిక్షణ తీసుకున్నాను. వీటన్నంటికంటే కూడా ఛత్రపతి శంభాజీ మహారాజ్ అనే పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, నా మనసుని ఆ పాత్ర కోసం సన్నద్ధం చేసుకోవడం సవాలుగా అనిపించింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ శ్రీరాముని వంటి వారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ సింహం వంటి యోధులు. ఈ పాత్రలను ఇంత కంటే గొప్పగా నేను వర్ణించలేను. లక్ష్మణ్ మొదటి నుంచి కూడా నన్ను పాత్ర పేరుతోనే పిలుస్తుంటారు. నేను ఈ పాత్రను పోషించగలను అనే నమ్మకాన్ని అలా ఆయన నాలో ముందు నుంచీ కలిగిస్తూనే వచ్చారు. నిజమైన యోధుల కథను చెబుతున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన దినేష్ విజన్ గారికి, తెరకెక్కించిన లక్ష్మణ్‌కి ధన్యవాదాలు. రెహమాన్ సంగీతం సినిమా స్థాయిని పెంచేసింది. ఇలాంటి పాత్ర నాకు దొరకడం నా అదృష్టం. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం వస్తుంది. ఈ మూవీ చాలా గొప్పగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. రష్మిక మందన్న మాట్లాడుతూ, 'ఛావా' చిత్రంలో మాటలకు అందని భావం ఉంటుంది. ఇందులో ఓ దైవత్వం ఉంటుంది.. అంతులేని ప్రేమ ఉంటుంది.. అందుకే ఈ చిత్రాన్ని చేయాలని ఫిక్స్ అయ్యా. ఈ మూవీని చూసిన ప్రతీ సారి నేను ఏడ్చేస్తాను. అంత అద్భుతంగా ఉంటుంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్, జానే తూ అనే పాట అందరినీ మెస్మరైజ్ చేస్తుంటుంది. విక్కీ చుట్టూ



## 'ఆకాశంలో ఒక తార' ఘనంగా ప్రారంభం

మల్టీటాలెంటెడ్, దక్షిణాది స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ సినిమా సినిమాకీ అభిమాన గణాన్ని పెంచుకుంటూ పోతున్నారు. దుల్కర్‌కు ప్రస్తుతం తెలుగులో తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో తెలుగు ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ క్రేజీ డైరెక్టర్ పవన్ సాదినేనితో సినిమా నిర్మాణంలో భాగమయ్యాయి.

'ఆకాశంలో ఒక తార' పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్విని దత్ వంటి వారు హాజరయ్యారు. ముహూర్తం షాట్‌కు అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, అశ్విని దత్ కెమెరా స్విచాన్ చేశారు.



చేస్తున్నారు.

లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'ఆకాశంలో ఒక తార 'అనే టైటిల్‌ను పెట్టారు. ఇక ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వినీదత్, గుణ్ణం గంగరాజు కలిసి ముందుకు వచ్చారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి గుణ్ణం గంగరాజు దర్శకత్వం వహించారు.నటీనటులు, ఇతర సిబ్బందికి సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. టాలెంటెడ్ సుజిత్ సారంగ్ సినిమాటో గ్రాఫర్‌గా, శ్వేత సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేయనున్నారు. 'ఆకాశంలో ఒక తార' తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నారు.



## 'సంక్రాంతికి వస్తున్నాం' నా కెరీర్ లో ఓ మిరాకిల్

### డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి

**నిర్మాత దిల్ రాజు,** విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించారు.డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ఆడియన్స్ లేకపోతే ఈ విజయాన్ని మేము ఊహించలేము. ఎర్లీ మార్నింగ్ షోస్‌కి ఫ్యామిలీస్‌తో కలిసి సినిమా చూశారంటే మామూలు విషయం కాదు. ఇలాంటి అద్భుతాలు చూస్తూ ఎంజాయ్ చేయడమే. నా కెరియర్‌లో ఇది ఒక మిరాకిల్. ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నాను. ఈ సినిమా సక్సెస్ లో మేజర్ క్రెడిట్ వెంకటేష్‌కి దక్కుతుంది. ఆయన సపోర్ట్‌ని మర్చిపోలేను. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య కూడా చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేయడంతో పాటు ప్రమోషన్స్‌లో కూడా చాలా హెల్ప్ చేశారు. సినిమా టీమ్ అందరికీ పేరుపేరునా థాంక్యూ నిర్మాత హ్యాపీగా ఉండాలనే టార్గెట్ పెట్టుకుని సినిమాను తీస్తుంటాను. ఇప్పటివరకు ఎనిమిది సినిమాలు చేస్తే ఆరు సినిమాలు రాజుతో చేశాను. ఎస్వీసి బ్యానర్ ఎన్నో గొప్ప సినిమాలు తీసిన బ్యానర్. ఆ బ్యానర్ కొన్ని జనరేషన్స్ ఉండాలి, ఉంటుంది. డిస్ట్రిబ్యూటర్స్ ఈవెంట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్స్‌కి వచ్చిన నెంబర్స్ అన్ని చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సంవత్సరం సంక్రాంతి డిస్ట్రిబ్యూటర్స్‌కి మెమరబుల్ అయింది. ఈ సినిమా ద్వారా నేనెప్పుడూ వినలేను, చూడలేనేమో అనుకునే రెండు జరిగాయి.ఆరు రోజుల్లో 100 కోట్లు షేర్ కొట్టింది. రీజనల్ ఫిలింకి చూడలేనేమో అనుకున్న 300 గ్రాస్ నెంబర్ చూడబోతున్నాను. చాలా హ్యాపీగా ఉంది. నెక్స్ట్ చేయబోయే సినిమాలకు చాలా బాధ్యత పెరిగింది. మిమ్మల్ని ఎంటర్టైన్ చేయడానికి ఎప్పుడూ ముందు వుంటాను. ఈసారి డిస్ట్రిబ్యూటర్స్‌తో వేడుక జరిగింది నెక్స్ట్ ఎగ్జిబిటర్స్‌తో కూడా ఒక ఈవెంట్ చాలా గ్రాండ్‌గా నిర్వహించి సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ షీల్డ్స్‌ని అందరికీ ఇవ్వాలని భావిస్తున్నాం. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ పెడతామని చెప్పగానే చాలా ఆనందంగా అనిపించింది. సాధారణంగా డిస్ట్రిబ్యూటర్స్‌కి బ్రేక్ ఈవెన్ అయితేనే సూపర్ హిట్ అని చెప్పుకునే పరిస్థితి నెలకొంది. వాళ్ల నష్టపోయినప్పుడు కూడా సినిమా సూపర్ హిట్ పోస్టర్స్ పడుతుంటాయి.కల్చర్ మారిపోయింది.20ఏళ్ల పాటు ఒక ప్రొడ్యూసర్‌తో డిస్ట్రిబ్యూటర్స్ కంటిన్యూ అవ్వడం అనేది ఇండస్ట్రీలో చాలా అరుదు. డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ థాంక్యూ. బడ్జెట్ కాదు కథలే ఇంపార్టెంట్. మేము కూడా కథలని నమ్ముకుని సినిమాలో నిర్మించాం. కొత్త దర్శకులతో తీసినప్పుడు ఎన్ని సక్సెస్‌లు క్లాసిక్స్‌లు వచ్చాయో అందరికి తెలిసిందే. మేము కూడా కాంబినేషన్స్ అని గత నాలుగు ఐదు ఏళ్ళుగా తడబడుతున్నాం. అనిల్ మళ్ళీ మాకు రూటు చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం సెన్సేషనల్ హిట్. సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ తో ఒక రహదారి వేసి ఇచ్చాడు. మా సంస్థ నుంచి అద్భుతమైన సినిమాలు రావడానికి ఇది మాకు ఒక బిగ్ ఎనర్జీ. ఈ సక్సెస్ నాకు కూడా చాలా పాఠాలు నేర్పించింది. అనిల్‌తో ఆరు సినిమాలు చేస్తే ఆ 6 విజయవంతం అయ్యాయి. అనిల్‌తో సినిమా తీసినప్పుడు నిర్మాతగా ఒత్తిడికి లోనవ్వలేదు. తనతో నాకు చాలా కంఫర్టబుల్గా ఉంటుంది. ఎక్కడో పడిపోతున్న మమ్మల్ని పైకి తీసుకొచ్చి నిలబెట్టాడు. మళ్ళీ అద్భుతమైన సినిమాలు తీస్తాం. రిజల్ట్స్ 100 వస్తాయి. వెంకటేష్ గారు ప్రొడ్యూసర్ ఫ్రెండ్లీ హీరో. ఆయన నిర్మాతలు ఇచ్చే గౌరవం మాములుగా ఉండదు. అందుకే అద్భుతంగా ఆయనతో నాలుగు సినిమాలు చేయగలిగాం. ఈ సినిమా ఇంత పెద్ద విజయం అవ్వడానికి కారణమైన వెంకటేష్‌కి మనస్పూర్తిగా ధన్యవాదాలు అన్నారు.నిర్మాత శిరీష్ మాట్లాడుతూ, ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన అనిల్ రావిపూడికి థాంక్యూ.మా సంస్థ డిస్ట్రిబ్యూషన్ నుంచే మొదలైంది. ఒక 20 ఏళ్ల క్రితం డిస్ట్రిబ్యూటర్‌కి ఉన్న వాల్యూ ఈరోజు లేదు ఇలాంటి సమయంలో డిస్ట్రిబ్యూటర్ తలెత్తుకునేలా చేసిన సినిమా సంక్రాంతికి వస్తున్నాం. నిజాయితీగా ఈ సినిమా ఇంత చేసింది అని తలెత్తుకుని చెప్పున్న సభ ఇది. మాతోపాటు జర్నీ చేస్తున్న మా డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ థాంక్యూఅన్నారు. డిస్ట్రిబ్యూటర్ సాయి కృష్ణ మాట్లాడుతూ. అనిల్ రావిపూడి వరుసగా హిట్లు తీసుకుంటూ వస్తున్నారు. తన ప్రతి సినిమాకి నేను రైటర్‌గా చేస్తూ వచ్చిన ప్రతి రూపాయిని శిరీష్ రాజుకి ఇచ్చి డిస్ట్రిబ్యూషన్‌లో పెట్టండి నాకు డబ్బులు కావాలని అడుగుతుంటాను. అనిల్ రావిపూడి సినిమా చూడాలంటే మీరు థియేటర్లో చూడండి అన్నారు.

3-2pg10exHNWMJQEB.qxd:3-2pg10exHNWMJQEB.qxd 1/1/02 7:02 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీలో..రన్నింగ్స్ హీరోస్



## అత్యధిక రన్స్‌లో నెంబర్ 1గా క్రిస్ గేల్

## టాప్ 10లో భారత్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** త్వరలోనే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 మొదలు కాబోతోంది. ఈ నెల 19 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుంది. క్రికెట్ టోర్నమెంట్ మొదలవుతుందంటే అభిమానుల కళ్లన్నీ దానిమీదే ఉంటాయి. అది ఐసీసీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ టోర్నీ అయితే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అభిమానులు రికార్డుల గురించి పలు లెక్కలేసుకుంటారు. ఇప్పటివరకూ 9 సార్లు ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించగా, ఈ నెలలో 10వ ఎడిషన్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీ హిస్టరీలో ఇప్పటి వరకూ అత్యధిక రన్స్ సాధించిన టాప్ 10 బ్యాటర్లలో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు ఉన్నారు. వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్, లజెండరీ క్రికెటర్ క్రిస్ గేల్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన నెంబర్ 1 స్థానంలో ఉన్నాడు. గేల్ 17 మ్యాచ్‌లలో 791 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. 2006 లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో గేల్ 474 రన్స్ చేసి, ఆ సీజన్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. అలాగే శ్రీలంక మాజీ క్రికెటర్ మహేల జయవర్ధనే రెండో స్థానంలో ఉన్నాడు. జయవర్ధనే ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో 22 మ్యాచ్‌ల్లో 742 పరుగులు చేశాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. మూడో స్థానంలో భారత్ మాజీ స్టార్ శిఖర్ ధావన్ ఇండియా తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ ట్రోఫీలో 10 మ్యాచ్‌ల్లో 701 పరుగులు సాధించాడు. టీమ్‌ఇండియా 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గడంలో గబ్బర్ పాత్రే కీలకం. అందులో 5 మ్యాచ్‌ల్లో 363 పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గానూ నిలిచాడు. ఇక శ్రీలంక దిగ్గజం, వికెట్ కీపర్ కుమార సంగక్కర నాలుగో స్థానంలో ఉన్నాడు. 22 మ్యాచ్‌ల్లో 683 పరుగులు చేశాడు. టోర్నమెంట్‌లో సంగక్కర 4 హాఫ్ సెంచరీలు కూడా నమోదు చేశాడు. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ లిస్ట్‌లో ఐదో స్థానంలో ఉన్నాడు. తన అసాధారణ బ్యాటింగ్, నాయకత్వ లక్షణాలతో భారత్‌కు 2003లో తొలి ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు. 13 మ్యాచ్‌ల్లో 665 పరుగులు చేశాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన భాటటటరత ఆటగాళ్లలో గంగూలీది రెండో స్థానం. కాగా, ఈ లిస్టులో దక్షిణాఫ్రికా జట్టు నుంచి స్థానం సంపాదించిన ఏకైక ఆటగాడు జాక్వెస్ కలిస్. ఈ మాజీ ఆల్ రౌండర్ ఛాంపియన్స్ ట్రోఫీలో 17 మ్యాచ్‌ల్లో 653 పరుగులు చేశాడు. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన ఆట గాళ్లలో రాహుల్ ద్రావిడ్‌ది ఏడోస్థానం. ఈ టోర్న మెంట్‌లో 19 మ్యాచ్‌ల్లో 627 పరుగులు సాధిం చాడు. ఆస్ట్రేలియా తరఫున ఈ జాబితాలో స్థానం పొందిన ఒకే ఒక్క ఆటగాడు, దిగ్గజ కెప్టెన్ రికీ పాంటింగ్. పాంటింగ్ ఛాంపియన్స్ ట్రోఫీలో 18 మ్యాచ్‌ల్లో 593 పరుగులు చేయగా, అందులో 4 హాఫ్ సెంచరీలు, 1 సెంచరీఉన్నాయి. తొమ్మిదో ఆట గాడిగా వెస్టిండీస్ దిగ్గజం చంద్రపాల్ నిలిచాడు. టోర్నీలో 587 పరుగులు సాధించాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు సైతం ఉన్నాయి. ఇక శ్రీలంక లెజెండ్, అగ్రెసివ్ బ్యాటర్ సనత్ జయసూర్య ఈ జాబితాలో చివరిస్థానంలో నిలిచాడు. ఛాంపి యన్స్‌లో అతడు 20 మ్యాచ్‌ల్లో 536 రన్స్ చేశాడు.




### మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో..

## విశ్వ విజేతగా భారత్ అమ్మాయిలు

### ఫైనల్లో 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఔట్

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా అండర్ 19 అమ్మాయిలు విశ్వ విజేతలుగా నిలిచారు. అండర్-19 టీ 20 వరల్డ్ ఛాంపియన్ టోర్నమెంట్‌లో టైటిల్ నెగ్గారు. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో నెగ్గింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమ్‌ఇండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో ఒకే 1 వికెట్ కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష (33 బంతుల్లో 44 పరుగులు, 8 ఫోర్లు) స్వల్ప ఛేదనలో అదరగొట్టింది. సనికె చక్లె (26 పరుగులు) రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో రెనెకె 1 వికెట్ దక్కించుకుంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్‌గా నిలిచింది. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. టీమ్‌ఇండియా బౌలర్లలో త్రిష 3 వికెట్లు, పరునిక 2 వికెట్లు, ఆయూషి 2 వికెట్లు, వైష్ణవి 2 వికెట్లు, షబ్నమ్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా ఈ టోర్నీలో ఇప్పటికే సెంచరీ బాదిన త్రిష ఫైనల్‌లోనూ మూడు వికెట్లతో రాణించింది. అటు ఛేదనను కూడా దూకుడుగా ఆరంభించింది. ఈ మ్యాచ్‌లో పరుగులు చేసింది. భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది.

### రంజీ ట్రోఫీలో..

## విజయంతో ముగించిన ఆంధ్ర

### 6 వికెట్ల తేడాతో రాజస్థాన్ చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ సీజన్‌ను ఆంధ్ర జట్టు విజయంతో ముగించింది. ఎలైట్ గ్రూప్ బిలో భాగంగా జరిగిన పోరులో ఆంధ్ర జట్టు 6 వికెట్ల తేడాతో రాజస్తాన్ జట్టును చిత్తు చేసింది. తాజా సీజన్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన ఆంధ్ర జట్టుకు ఇదేతొలి విజయం కావడం గమనార్హం. ఓవర్‌నైట్ స్కోరు 7 వికెట్లు నష్టానికి 95 పరుగులతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన రాజస్తాన్ చివరకు 39.4 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. అభిజిత్ తోమర్ (31), అజయ్ సింగ్ (30 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్సు) కాస్త పోరాడారు. ఆంధ్ర జట్టు బౌలర్లలో త్రిపురాణ విజయ్ మరో సారి 5 వికెట్లతో విజృంభించగా, పృథ్వీ రాజ్ 4 వికెట్లు తీశాడు. అనంతరం 153 పరుగుల లక్ష్య సాధనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 31 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసి గెలిచింది. రికీభుయ్ (76 బంతుల్లో 62 పరుగులు, 7 ఫోర్లు , 2 సిక్సులు) అర్ధశతకంతో మెరవగా, శ్రీకర్ భరత్ (4 పరుగులు, 5 ఫోర్లు), కరణ్ షిండే (35 పలుగులతో నాటౌట్, 7 ఫోర్లు) రాణించారు. ఇక రాజస్తాన్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు రాజస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 258 పరుగులు చేయగా, ఆంధ్ర జట్టు 220 పరుగులు చేసింది. రెండు ఇన్నింగ్స్‌తో కలిపి10 వికెట్లు పడగొట్టిన ఆఫ్‌స్పిన్నర్ విజయ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## హాకీ ఇండియా లీగ్ ఛాంపియన్‌గా బెంగాల్ టైగర్స్

### 3 గోల్స్ తేడాతో హైదరాబాద్ తూఫాన్స్ ఓటమి




**న్యూఢిల్లీ:** పది నిమిషాల వ్యవధిలో మూడు గోల్స్, ఆ తర్వాత మ్యాచ్ మరో ఆరు నిమిషాల్లో ముగుస్తుందనగా మరో గోల్ వెరసి పురుషుల హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్)లో బెంగాల్ టైగర్స్ జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. హోరాహోరీగా జరిగిన టైటిల్ పోరులో రూపిందర్ సింగ్ పాల్ కెప్టెన్సీలోని బెంగాల్ టైగర్స్ జట్టు 4-3 గోల్స్ తేడాతో హైదరాబాద్ తూఫాన్స్ జట్టును ఓడించింది. బెంగాల్ టైగర్స్ జట్టు తరఫున జుగ్‌రాజ్ సింగ్ (25వ, 32వ, 35వ నిమిషాల్లో) మూడు గోల్స్ చేసి హ్యాట్రిక్ నమోదు చేయగా, స్యామ్ లేన్ (54వ నిమిషంలో) గెలుపు గోల్ కొట్టాడు. ఇక హైదరాబాద్ తూఫాన్స్ తరఫున గొంజాలో పీలాట్ (9వ, 39వ నిమిషాల్లో) రెండు గోల్స్ సాధించగా, అమన్దీప్ లాక్రా (26వ నిమిషంలో) ఒక గోల్ చేశాడు. కాగా ఏడేళ్ల విరామం తర్వాత హాకీ ఇండియా లీగ్‌ను పునరుద్ధరించారు. గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన హాకీఇండియా లీగ్ మొదలైంది. ఇక విజేతగా నిలిచిన బెంగాల్ టైగర్స్ జట్టుకు రూ.3 కోట్లు. రన్నరప్ హైదరాబాద్ తూఫాన్స్ జట్టుకు రూ. 2 కోట్లు, మూడో స్థానంలో నిలిచిన సూర్మా హాకీ క్లబ్ జట్టుకు రూ.1 కోటి నగదు పురస్కారం లభించింది. ఈ హాకీ ఇండియా లీగ్‌లో మొత్తం ఎనిమిది జట్లు పోటీపడగా, లీగ్ దశ మ్యాచ్ ముగిశాక బెంగాల్ టైగర్స్ జట్టు 19 పాయింట్లతో టాపర్‌గా నిలిచింది. తుదకు బెంగాల్ టైగర్స్ జట్టుకే టైటిల్ లభించడం విశేషం. కాగా హాకీ ఇండియా లీగ్‌లో బెస్ట్ గోల్ కీపర్‌గా బ్రికమ్‌జీత్ సింగ్ (రూ.10లక్షలు, హైదరాబాద్ తూఫాన్స్), అప్‌కమింగ్ ప్లేయర్‌గా అర్ష్ దీప్ (రూ.10 లక్షలు, హైదరాబాద్ తూఫాన్స్), టాప్ స్కోరర్‌గా జుగ్‌రాజ్ సింగ్ (బెంగాల్ టైగర్స్, రూ.10 లక్షలు), బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా సుఖ్‌జిత్ సింగ్ (రూ.20 లక్షలు,బెంగాల్ టైగర్స్) ఎంపికయ్యారు. యూపీ రుద్రాస్ జట్టుకు ఫెయిర్ ప్లే అవార్డు లభించింది.

## తొలి టెస్టులో ఆస్ట్రేలియా గెలుపు

### శ్రీలంక చరిత్రలో 242 తేడాతో అతి పెద్ద ఓటమి

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఆతిథ్య జట్టును ఏకంగా ఇన్నింగ్స్ 242 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. తద్వారా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్‌లో ఆసీస్ ఇప్పటికే ఫైనల్‌కు చేరుకుంది. అయితే, ఈ ఎడిషన్లో ఆఖరిగా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడేందుకు శ్రీలంక పర్యటనకు వచ్చింది. ఈ టూర్లో భాగంగా రెండు వన్డేలు కూడా ఆడనుంది. ఈ క్రమంలో తొలుత గాలె వేదికగా శ్రీలంక-ఆస్ట్రేలియా జట్ల మధ్య మొదటి టెస్టు ఆరంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీ (232)తో చెలరేగగా, ట్రవిస్ హెడ్ మెరుపు అర్ధ శతకం (40 బంతుల్లో 57) బాదాడు. మిగతా వాళ్లలో వన్‌డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ (20) మరోసారి విఫలం కాగా, కెప్టెన్ స్టీవ్ స్మిత్ అద్భుత శతకం (141)తో దుమ్ములేపాడు. ఇక టెస్టు అరంగేట్రం లోనే జోస్ ఇంగ్లిష్ సెంచరీ (102)తో మెరిసి తన విలువను చాటుకోగా, వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ (46 నాటౌట్) కూడా ఫర్వాలేదనిపించాడు. టెయిలెండర్లలో బ్యూ వెబ్‌స్టర్ (23), మిచెల్ స్టార్క్ (19 నాటౌట్) తమ శక్తిమేర పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో 154 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 654 పరుగుల వద్ద ఉన్న వేళ ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. లంక బౌలర్లలో స్పిన్నర్లు ప్రభాత్ జయసూర్య, జెఫ్రీ వాండర్సే మూడేసి వికెట్లు దక్కించుకున్నారు. ఇక తమ తొలి ఇన్నింగ్స్ ఆరంభం నుంచే శ్రీలంక తడబడింది. ఓపెనర్లు ఒషాడా ఫెర్నాండో, దిముత్ కరుణరత్న ఏడేసి పరుగులు చేసి పెవిలియన్‌కు చేరగా, వన్‌డౌన్‌లో వచిచన దినేశ్ చండిమాల్ ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యత తీసుకున్నాడు. మొత్తంగా 139 బంతులు ఎదుర్కొన్ని 9 ఫోర్ల సాయంతో 72 పరుగులు చేశాడు. అయితే ఆస్ట్రేలియా స్పిన్నర్ అద్భుత బంతితో చండిమాల్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో శ్రీలంక బ్యాటింగ్ ఆర్డర్ వేగంగా పతనమైంది.

# వాణిజ్యం

## టాక్స్ ఆదాకు ఈ టిప్స్!


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కొత్త ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను ఆదా చేసుకోవడానికి చాలా మార్గాలు ఉన్నాయి. కొన్ని ట్రిక్స్ పాటిస్తే మీ పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు. ప్రతి సంవత్సరం ఆర్థిక సంవత్సరం చివరలో అంటే జనవరి, ఫిబ్రవరిలో పన్నులను ప్లాన్ చేయడం ఆలస్యం చేయడమే కాకుండా ఒత్తిడిని కూడా సృష్టిస్తుంది. ఈ పనిని ఆర్థిక సంవత్సరం చివరిలో చేస్తే, అది పన్ను ప్రణాళిక కాదు, పన్ను సమ్మతి. పన్ను ప్రణాళిక వాస్తవానికి పన్ను బాధ్యతను తగ్గించడానికి వ్యూహాన్ని సిద్ధం చేయడం, దీనిని ముందుగానే ప్రారంభించాలి. పన్ను ప్రణాళిక, ఆర్థిక ప్రణాళిక కలిసి ఉంటాయి. ఏడాది పొడవునా పన్ను ప్రణాళిక కొనసాగుతుంది. ఆదర్శవంతంగా ఇది




ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే ప్రారంభించాలి. మీరు మీ పన్ను పరిస్థితి, ఖర్చులు, మినహాయింపులు, తగ్గింపులు మొదలైనవాటిని పరిగణించాలి. ఇది మీ పన్ను బాధ్యత గురించి, మీపన్ను బాధ్యతను చట్టబద్ధంగా ఎలా తగ్గించుకోవచ్చో మీకు ఒక ఆలోచనను అందిస్తుంది. జీతం పొందే వ్యక్తులు అటువంటి పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. ఇది వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. సరైన పన్ను ప్రణాళికతో మీరు మీ పన్ను బాధ్యతలను చాలా వరకు తగ్గించుకోవచ్చు. పన్ను ఆదా ఎంపికల గురించి తెలుసుకోండి. చాలా మంది పన్ను చెల్లింపదారులకు ఆదాయపు పన్ను సెక్షన్ 80సి గురించి తెలిసిందే. అయితే ఇది కాకుండా, అనేక పన్ను ఆదా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. వీటిని పాత పన్ను విధానంలో పొందవచ్చు. ఉదాహరణకు మీరు సెక్షన్ 80సి కింద రూ.1.5 లక్షల పరిమితికి మించి పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు సెక్షన్ 80సిసిడి (1బి) రూపంలో ఎన్‌పిఎస్‌కి సహకరించవచ్చు. దీని ద్వారా అదనంగా రూ.50,000 ఆదా చేసుకోవచ్చు. ఇది కాకుండా అనేక ఇతర ఎంపికలు కూడా ఉన్నాయి. సెక్షన్ 80సి: ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్ (ఇఎల్‌ఎస్ఎస్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సి), ఉద్యోగుల ఆదాయపు పన్ను పథకం వంటి పన్ను ఆదా పెట్టుబడులకు అనేక మార్గాలను అందిస్తుంది. ఇందులో మీరు ఏటా రూ.1.5 లక్షలు ఆదా చేసుకోవచ్చు. ఆరోగ్య బీమా ప్రీమియం: స్వీయ, జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రుల కోసం ఆరోగ్య బీమా పాలసీల కోసం చెల్లించిన ప్రీమియం సెక్షన్80డి కింద మినహాయింపుకు అర్హమైనది. మీరు ఈ మినహాయింపును పొందకుంటే పన్ను బాధ్యతపెరగవచ్చు. ఎన్‌పిఎస్‌కి చేసిన విరా ళాలు సెక్షన్ 80సి కింద అందుబాటులో ఉన్న పరిమితిని మించి ఉంటే సెక్షన్ 80సిసిడి (1బి) కింద పన్ను మినహాయింపుకు అర్హులు. ఈ అదనపు మినహాయిం పును పొందక పోతే పన్ను ఆదా అవకాశాలను కోల్పోవచ్చు.

## టూవీలర్లలో కింగ్ 'హీరో జూమ్'

**ముంబై, ఫిబ్రవరి 2:** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హీరో నుంచి జూమ్ 160 పేరుతో కొత్త స్కూటర్ విడుదలైంది. ఇదే విభాగంలో యమహా ఏరోక్స్ 155 స్కూటర్ కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంది. ఈ రెండు స్కూటర్ల మధ్యతేడాలు, ధర, ఇతర వివరాలను తెలుసుకుందాం. సాధారంగా దేశంలో విక్రయిస్తున్న స్కూటర్ల ఇంజిన్ సామర్థం 125సీసీకి మించి ఉండదు. విదేశీ ఓఈఎంల నుంచి మాత్రమే ఖరీదైన మ్యాక్సీ స్కూటర్లు విడుదలయ్యాయి. 2021లో యమహా ఏరోక్స్‌ను 155 సీసీతో మార్కెట్‌లోకి తీసుకువచ్చారు. ఇదిమినహా ఇప్పటి వరకూ అంత ఇంజిన్ సామర్థ్యంతో ఏ స్కూటర్ విడుదల కాలేదు. తాజాగా హీరో జూమ్ 160 సీసీ ఇంజిన్‌తో కస్టమర్ల ముందుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో దీన్ని ప్రదర్శించారు. ఈ స్కూటర్ 110, 125 మోడళ్లలోనూ అందుబాటులో ఉంది. ధర వివరాలు హీరో జూమ్ 160 స్కూటర్ ధర రూ.1.48 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.యమహా ఏరోక్స్ ధర రూ.1.49 లక్షల నుంచి రూ.1.53 లక్షల మధ్య ఉంది. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. హీరో జూమ్ 160 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ తో వస్తోంది. దీని నుంచి 8000 ఆర్పీఎం వద్ద 14.20 బీహెచ్పీ గరిష్ట శక్తి, 6500 ఆర్పీఎం వద్ద 14 ఎన్ ఎం టార్కును విడుదల అవుతుంది. యమహా ఏరోక్స్‌లో 155సీసీ లిక్విడ్ కూల్డ్, సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఈ ఇంజిన్ నుంచి 8000 ఆర్పీఎం వద్ద 14.49బీహెచ్పీ గరిష్ట శక్తి, 6500ఆర్పీఎం వద్ద 13.9ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. హీరో జూమ్ స్కూటర్ సీటు ఎత్తు 787 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 155 ఎంఎం, వీల్ బేస్ 1,348 ఎంఎంగా ఉన్నాయి. ఫ్యూయల్ కెపాసిటీ 7 లీటర్లు, స్కూటర్ బరువు 142 కేజీలు. యమహా ఏరోక్స్ స్కూటర్ సీటు ఎత్తు 790 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 145ఎంఎం, వీల్‌బేస్ 1,350ఎంఎంగా ఉన్నాయి. దీని ఫ్యూయల్ కెపాసిటీ 5.5లీటర్లు. ఈస్కూటర్ బరువు126కేజీలు.



## ఎఐ ఎక్కువ వినియోగం అనర్థమే!

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎఐ విషయానికి సంబంధించిన ఆరు అంశాలలో అప్రమత్తంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. చాట్ జీపీతో పాటు మిగిలిన ఎఐ చాట్ బాట్‌లతో కొన్ని విషయాలను ప్రస్తావించకూడదని తెలిపారు. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం, చాలామంది ప్రజలు ఆరోగ్య సంబంధ విషయాలపై ఎఐని ఎక్కువగాసంప్రదిస్తున్నారు. అది అందించే సూచనలు పాటిస్తున్నారు. ఎఐ చాట్ బాట్‌లు మనతో చాలా స్నేహపూర్వకంగా వ్యవహరిస్తాయి. అన్ని సమస్యలకు పరి ష్కారాన్ని చూపుతాయి. కానీ ఆరోగ్య సంబంధ విషయాల కోసం వాటిపై ఆధారపడకూడదని నిపుణులు చెబుతున్నారు. ప్రతి ఐదుగురు అమెరికన్లలో ఒకరు ఇలా ఆరోగ్య సలహాలు కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కింద తెలిపిన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. పేరు, చిరునామా, ఫోన్ నంబర్, ఇమెయిల్ అడ్రస్ తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఎఐ చాట్ బాట్‌లతో పంచు కోకూడదు. దాని ద్వారా మిమ్మల్ని, మీ పనులను బయటి వారు ట్రాక్ చేసే ప్రమాదం ఉంటుంది. బ్యాంకు ఖాతా, క్రెడిట్ కార్డు తదితర వాటి నంబర్లను ఎప్పుడూ ఎఐ చాట్ బాట్‌లతో ప్రస్తావించకూడదు. ఆ పిన్ నంబర్లను వాటిలో ఎంటర్ చేయకూడదు. దీనివల్ల మీ డబ్బులను దోచుకునే వీలుంటుంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆన్ లైన్ లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతాల పాస్ వర్డుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీటిలో ఏఐ చాట్ బాట్‌లలో షేర్ చేసుకుంటే మీ డేటాను హ్యాక్ చేసే ప్రమాదం ఉంది.



ఎఐ చాట్ బాట్‌లతో మీ రహస్యాలను ఎప్పుడూ పంచుకోవచ్చు. ఎందుకంటే అది వ్యక్తి కాదు, మీ రహస్యాలను తనలో దాచుకోలేదు. ఆరోగ్య సలహాల కోసం ఎప్పుడూ ఎఐపై ఆధారపడవద్దు. ఎందుకంటే అది వైద్యుడు కాదు. అలాగే ఆరోగ్య బీమా నంబర్, ఇతర వివరాలను దానిలో షేర్ చేయకండి. ఎఐలతో పంచుకున్న అన్ని విషయాలను స్టోర్ అవుతాయి. అలాగే దాన్ని ఇతరులకు పంచుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రపంచానికి తెలియకూడదనుకునే ఏ విషయాన్ని షేర్ చేసుకోవద్దు.

## మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్‌కు కేంద్రం ఓకే

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎంఎస్ఎంఇని రంగానికి మేక్‌ఇన్ ఇండియా యూనియన్ బడ్జెట్ 202425 కింద నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా తయారీ రంగాలకు రుణ లభ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పథకం నేషనల్ క్రెడిట్ గ్యారెంటీ ట్రస్టీ కంపెనీ లిమిటెడ్ ద్వారా రూ. 100 కోట్ల వరకు రుణాల కోసం మెంబర్ లెండింగ్ ఇన్‌స్టిట్యూషన్‌లకు 60 శాతం గ్యారెంటీ కవరేజీని అందిస్తుంది. అర్హత కలిగిన ఎంఎస్ఎంఇలకు పరికరాలు, యంత్రాల కొనుగోలుకు ఆర్థిక సహాయం చేస్తుంది. ఈ క్రెడిట్ ఎంఎస్ఎంఇని పరిశ్రమలు ప్లాంట్, మెషినరీ, పరికరాలను కొనుగోలు చేయడానికి, రంగానికి ప్రోత్సాహాన్ని అందించడానికి, మేక్ ఇన్ ఇండియా చొరవను బలోపేతం చేయడానికి అనుమతిస్తుంది. తయారీ రంగం ప్రస్తుతం భారతదేశ జిడిపికి 17 శాతం దోహదం చేస్తుందని, 27.3మిలియన్లకు పైగా కార్మికులకు ఉద్యోగాలు కల్పిస్తోందని వెల్లడించింది. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' అనే ప్రధాని మోదీ దార్శనికత జీడీపీలో ఈ వాటా ను 25 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వం పేర్కొంది.



## సైబర్ మోసాలకు ఇక చెక్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** బ్యాంకు ఖాతా ద్వారా లావాదేవీల నిర్వహణకు ప్రతి ఒక్కరూ పిన్ నంబరు పెట్టుకుంటారు. అయితే ఈ డిజిటల్ యుగంలో ఆన్ లైన్ మోసాలు విపరీతంగా పెరిగి పోయాయి. వాటి నుంచి రక్షణకు యాక్సిస్‌బ్యాంకు కొత్త విధానం తీసుకువచ్చింది. సురక్షితమైన బ్యాంకింగ్ కోసం దేవనాగరి పిన్‌ను ప్రారంభించింది. దేశంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతాలు ఉంటాయి. వీటి ద్వారా ఆన్ లైన్‌లో ఆర్థిక లావాదేవీలు నిర్వహించడానికి పిన్ నంబర్ పెట్టుకుంటారు. చాలామంది తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు, పిల్లల పేర్లు, సులువుగా ఉండే నంబర్లతో దీన్ని సెట్ చేసుకుంటారు. లావాదేవీల సమయంలో గుర్తు పెట్టుకోవడానికి వీలుగా ఉంటుందని ఈ పద్ధతిని ఫాలో అవుతారు. కానీ ఇదే సైబర్ నేరగాళ్లకు వరంగా మారింది. చాలా తెలివిగా మన పిన్ నంబర్‌ను హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాలలో డబ్బులను దోచుకుంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికే దేవనాగరి పిన్ విధానం అమల్లోకి వచ్చింది.

సైబర్ నేరగాళ్ల సమస్యకు యాక్సిస్‌బ్యాంకు ప్రత్యేక పరిష్కారంతో ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా దేవనాగరి పిన్‌ను ఆవిష్కరించింది. సాంకేతికత, సంప్రదాయాన్ని మిళితం చేసి దీన్ని తీసుకు వచ్చింది. ఈ పిన్‌ను గుర్తుంచుకోవడానికి ఖాతాదారులకు వీలుగా ఉంటుంది. అదే సమయంలో సైబర్ నేరగాళ్లు ఛేదించలేరు. దేవనాగరి పిన్‌ను సెట్ చేసుకునేందుకు ముందుగా దేవనాగరిపిన్.కమ్ అనే వెబ్ సైట్‌లోకి వెళ్లాలి. మీ ఖాతాకు సెట్ చేసుకునే పేరును ముందుగానే నిర్ణయించుకోవాలి. అది మీకిష్ట మైన పుస్తకం, రుచికరమైన వంటకం, సినిమా.. ఇలా ఏదైనా కావచ్చు. వెబ్ సైట్ లో ఆ పేరు టైప్ చేయడానే మీ పిన్ సెట్ అవుతుంది. ఈ విధానంలో మీరు టైప్ చేసిన పదాలు అల్ట్రా సురక్షిత పిన్ లుగా మార్చబడతాయి. దీన్ని సైబర్ నేరగాళ్లు ట్రాక్ చేయలేరు. ఊహాజనిత సంఖ్యల పిన్ నంబర్ ను సైబర్ నేరగాళ్లు చాలా సులభంగా హ్యాక్ చేయగలరు. దేవనాగరి లిపి విషయంలో ఆ అవకాశం ఉండదు. మన ఖాతాలు సురక్షితంగా ఉంటాయి. ప్రస్తుతం డిజిటల్ యుగంలో విపరీతంగా జరుగుతున్న సైబర్ మోసాలకు ఇదే చక్కటి పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.